ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

3-11-2022 గురువారం సంపుటి : 28 సంచిక : 273, పేజీలు : 12 వెల : 6.50



రాజస్థాన్ కాంగ్రెస్‌లో మళ్లీ ముసలం! 9లో

జి-20 కూటమినుంచి రష్యాను బహిష్కరించాలి 10లో


# మూడు కొత్త 'ఐటి' సిటీలు

- విశాఖలో ఇంటెగ్రేటెడ్ టెక్నాలజీ పార్కు
- పల్లెనుంచి నగరాలదాకా ఇంటర్నెట్ అభివృద్ధి
- రైతు భరోసా

కేంద్రాలతో ఇంటర్నెట్ వ్యవస్థ అనుసంధానం: సిఎం జగన్



**విజయవాడ, నవంబరు 2, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మూడు ఐటి కాన్సెప్ట్ సిటీలను అందుబాటులోకి తీసుకుని వస్తామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు. ఈఐటీ కాన్సెప్ట్ సిటీల్లో మౌలిక సదుపాయాలు అత్యున్నత ప్రమాణాలతో ఉండాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల పైన, ఐటీ- ఎలక్ట్రానిక్ పాలసీపై సిఎం జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఐటి రంగంలోను, ఎలక్ట్రానిక్స్ రంగంలోను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చెందాలన్నారు. ప్రభుత్వం యువత ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఐటి పాలసీని చేపట్టిందన్నారు. ఈ ఐటీపాలసీ ప్రగతికి దోహదపడాలన్నారు. రాష్ట్రాభివృద్ధికి సహాయపడాలన్నారు.
అన్ని అంశాలపై ఆలోచనలు చేసి మంచి పాలసీని మనం తీసుకుని రావాలన్నారు. అత్యంత ఉపయుక్తంగా గ్రామాల్లో ఇంటర్నెట్ నెట్‌వర్కు ఉండాలన్నారు. హెచ్‌టి లైన్ నుంచి సబ్‌స్టేషన్ వరకు, సబ్‌స్టేషన్ నుంచి పంచాయతీల వరకు అండర్ గ్రౌండ్ కెబుల్ తీసుకుని వెళ్లే విధంగా ఆలోచన చేసి, ముందుకు సాగాలన్నారు. గ్రామ పంచాయతీ వరకు అన్‌లిమిటెడ్ నెట్‌వర్కును తీసుకుని వెళ్లాలన్నారు. వినియోగదారుడు ఏ సామర్ధ్యం కనెక్షన్‌ఇవ్వాలని అడిగినా అందివ్వాలన్నారు. పంచాయతీ నుంచి గ్రామంలోని ప్రతి ఇంటికి ఇంటర్నెట్ కనెక్షన్ ఇవ్వడానికి ఒక సరైన వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు, దీనిపై నిర్దిష్టమైన కార్యచరణను సిద్దం చేయాలన్నారు. గ్రామాల్లో నెట్ వర్కు పాయింట్ వద్ద ఇంటర్నెట్ లైబ్రరీ ఏర్పాటు చేసే ఆలోచనను చేయాలన్నారు. దీని వల్ల సొంత గ్రామాల్లోనే ఉంటూ వర్క్ ఫ్రంహోమ్ చేయాటానికి అవకాశం ఉంటుందన్నారు. మానవ జీవన విధానాల్లో ఇప్పుడు అత్యంత అవశ్యకంశమైనందున ఆ దిశలోనే గ్రామాల్లోను సంబంధింత వ్యవస్థ ఉండాలన్నారు. గ్రామీణ ప్రాంతాలు ఆధునీక సాంకేతికంశాలకు అనుగుణంగా అభివృద్ధి చెందడం వలన వ్యవసాయరంగానికి అత్యంత ప్రయోజనం లభిస్తోందన్నారు. మనం ఇంటర్నెట్ వ్యవస్థను రైతు భరోసా కేంద్రాలతో అనుసం ≫2



## ఎరువులపై రూ. 51,875 కోట్ల సబ్సిడీ

### కేంద్రం ఆమోదం

**న్యూఢిల్లీ, నవంబరు 2:** భాస్వరం ఎరువులు పొటాష్ ఎరువులపై కొత్తపోషక ఆధారిత రేట్లను ప్రభుత్వం బుధవారం ఆమోదించింది. 2022:23 ఆర్థిక సంవత్సరం ద్వితీయార్థంలో లేదా రబీసీజన్‌లో ఫాస్ఫేటిక్‌పొటాష్ పిఅండ్‌కె ఎరువులకోసం రైతులకు రూ.51,875 కోట్ల సబ్సిడీ ఇస్తుంది. అందుకు సంబంధించిన ప్రతిపాదనలకు ప్రభుత్వం బుధవారం ఆమోదం తెలిపింది. రబీసీజన్‌లోని పిఅండ్‌కె ఎరువులకు పోషకాల ఆధారిత సబ్సిడీ రేట్లను ప్రధానమంత్రి నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్‌కమిటీ ఆమోదించింది. ఈ సమావేశంలో మొత్తం ఐదు కీలక నిర్ణయాలుతీసుకున్నారు. సబ్సిడీలో ఎన్‌పికెస్‌గా ఉన్న నాలుగురకాల ఎరువులకు వేరువేరుధరలు నిర్ణయిం ≫2

## సిఎం కార్యాలయం వద్ద మహిళ ఆత్మహత్యాయత్నం

**విజయవాడ,నవంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం జగన్ కార్యాలయం (సిఎంవో) వద్ద కాకినాడ జిల్లాకు చెందిన ఒక మహిళ బుధవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. వెంటనే సిఎంవో దగ్గర ఉన్న భద్రతా సిబ్బంది అప్రమత్తమై ఆమెను ఆస్పత్రికి తరలించారు. కాకినాడ జిల్లాకు రాయుడు పాలెం గ్రామానికి చెందిన ఆరుద్ర అనే పుట్టుకతోనే వెన్నుముక సమస్యతో బాధపడుతున్న తన కుమార్తెకు వైద్య సహాయం కల్పించాలని సీఎంవో కార్యాలయంలోని స్పందనలో ఫిర్యాదు చేసింది. అంతేకాకుండా తన కుమార్తె వైద్యానికి అన్నవరంలో ఉన్న తన ఇంటిని అమ్ముకునేందుకు పక్కనే



ఉండే కానిస్టేబుల్ ఇతరులు అడ్డుపడుతున్నారని ఆరోపించింది. రూ.40లక్షల ఖరీదు చేసే ఇంటిని రూ.10లక్షలకే అమ్మాలని అతను వత్తిడి చేస్తున్నారని స్పందన సమర్పించిన ఫిర్యాదులో ఆరుద్ర ఫిర్యాదు చేసింది. ఈ సందర్భంలో సిఎం జగన్‌ను కలిసేందుకు తనకు అనుమతిని ఇప్పించాలని సిఎంవో అధికారులను ఆమె కోరారు. అయితే అధికారులకు అనుమతిని ఇవ్వలేదు. ఆమె వెను దిరిగి వెళ్తున్నట్లుగా వెళ్తునే ఒక్క సారిగా బ్లేడ్‌తో చేతిని కోసుకుంది. ఇది గమనించిన వెంటనే సిఎంవో కార్యా ≫2

## 8 నెలల్లో ఇళ్ల నిర్మాణం పూర్తి

### ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్



**కర్నూలు,నవంబరు 2,ప్రభాతవార్త బ్యూరో :** పేదలందరికి ఇళ్ల పథకం కిందచేపడుతున్న ఇళ్ల నిర్మాణాలను వచ్చే 8నెలల్లోపు పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్ అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణ పురోగతిపై కలెక్టరేట్‌లోని సునాయన ఆడిటోరియంలో రెవెన్యూ డివిజినల్ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, డిఎల్‌డిఓలు మండల స్థాయి స్పెషల్ అధికారులు, హౌసింగ్ ఇంజనీర్లు పురోగతిలో ≫2

## విద్యుత్ ప్రమాదంలో నలుగురు కూలీలు మృతి

### 'అనంత' జిల్లాలో దుర్ఘటన

**అనంతపురం, నవంబరు 2 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం జిల్లా బొమ్మనహాళ్ మండల పరిధిలోని దర్గా హొన్నూరు గ్రామానికి చెందిన 7 మంది కూలీలు బుధవారం వన్నల్లి గ్రామానికి చెందిన వంద్రప్ప పొలంలో కూలీ కోసం ఆముదాల పంట కోయడానికి వెళ్లగా12 కెవి లైన్ వైర్ తెగి ట్రాక్టర్‌పై పడింది. ట్రాక్టర్ మధ్య భాగంలో పాల్తూరు పార్వతి (38), శంకరమ్మ (40), వన్నమ్మ (50), రత్నమ్మ (35) వీరు విద్యుద్ ఘాతుకానికి బలయ్యారు. ట్రాక్టర్ ట్రాలీ టైర్లు పగిలిన శబ్దానికి స్థానికులు అక్కడికి చేరుకుని చూడగా ట్రాక్టర్ కింది భాగంలో ముగ్గురు కూలీలు పడిఉన్న దృశ్యాన్ని చూసి సుంకమ్మ (35), రాజేష్ (15), లక్ష్మి (45) వీరు ముగ్గురు కొన ఊపిరితో ఉన్నట్లు గుర్తించి స్థానికులు బళ్లారి నిమ్స్‌కు తరలించినట్లు వారు తెలిపారు. విద్యుత్ వైర్లు సుమారు 8 సంవత్సరాల క్రితంబిగించినవని, అవి ≫2

## అమరావతిపై తీర్పు ఇచ్చాం కదా!

### ఇంకా పాదయాత్ర ఎందుకు?

### హైకోర్టు కీలక వ్యాఖ్యలు



**విజయవాడ,నవంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతినే రాజధానిగా కొనసాగించాలని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తీర్పును ఇచ్చిన తరువాత, పాదయాత్ర చేయాల్సి అవసరం ఏముందని హైకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. యాత్రలో ముందు రైతులు వెనుక రాజకీయనాయకులు ఉండాల్సిన అవసరం ఎందుని వ్యాఖ్యానించింది. రైతుల మహాపాదయాత్రలో పాల్గొనేందుకు తమకు అవకాశం కల్పించాలనికోరుతూ రైతాంగ సమాఖ్య హైకోర్టును ఆశ్రయించింది. పాదయాత్రలో రెండు వేలమంది వరకు పాల్గొనేందుకు అవకాశం ఇవ్వాలని కోర్టు కోరింది. ఫిర్యాదుదారుల తరపున సుప్రీం కోర్టు న్యాయవాది ఆదినారాయణరావు వాదిస్తూ సంఘీభావం తెలపడం, తమ నిరసనను తెలియచేయడం అనేవి తమప్రాథమిక హక్కును ఉపయోగించడమేనన్నారు. రాజధాని అమరావతిపై హైకోర్టు తీర్పు ఇచ్చిన తరువాత మూడు రాజధానులకు అనుకూల రీతిలో ప్రభుత్వం ప్రకటనలు చేయిస్తోందని రైతాంగ సమాఖ్య న్యాయవాది హైకోర్టుకు తెలిపారు. కర్నూలులో ర్యాలీలను ప్రోత్సహిస్తోందని. రౌండ్ టెబుల్ సమావేశాలు నిర్వహిస్తోందని వివరించారు. హైకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చిన తరువాత అమరావతి అనుకూల రీతిలో పాదయాత్రలు సరికాదని న్యాయస్థానం ధర్మాసనంవ్యాఖ్యానించింది. మూడు రాజధానులకు అనుకూలరీతిలో ఉద్యమాలు చేయడం మంచిది కాదన్నారు. పాదయాత్ర అంశంపై సింగిల్ జడ్జి వద్దకు వెళ్ళాలని ధర్మాసనం సూచించింది. ఇప్పటికి సింగిల్ జడ్జిలు ఇరువురు తమ ఉత్తర్వులు ఇచ్చారని హైకోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు. అయినా బాధితులు కోర్టుకు రావాలిగాని వేరేవాళ్ళు రావడం ఏమిటని ధర్మాసనం పిటిషరులను ప్రశ్నించింది. కేసు విచారణను సోమవారానికి వాయిదా వేసింది.



బహిరంగ సభ జరిగే స్థలాన్ని పరిశీలిస్తున్న ఎంపి విజయసాయి

## 2 రోజులు విశాఖలో ప్రధాని మోడీ

### 11, 12 తేదీల్లో ఏడు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం, శంకుస్థాపన

### బహిరంగ సభకోసం ఏయూ ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్ పరిశీలించిన ఎంపి విజయసాయి

### రాజకీయాలకు అతీతంగా ప్రధాని సభ విజయవంతం చేయాలని పిలుపు

**ప్రభాతవార్త, నవంబరు 2, విశాఖపట్నం :** ఈనెల 11, 12 తేదీల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విశాఖపట్నంలో పర్యటించి ఏడు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేయనున్నారని, ప్రజలనుద్ధేశించి బహిరంగ సభలో మాట్లాడనున్నారని రాజ్యసభ సభ్యులు, వైఎస్సార్సీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈనెల 12న ప్రధాని బహిరంగ సభ కోసం ఏయు ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్‌ను జిల్లా అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ప్రధాని బహిరంగ సభ, ప్రారంభోత్సవ, శంకుస్థాపన కార్యక్రమాలు పిఎంఓ ఖరారు చేయగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహణ బాధ్యతలు చేపడుతుందని అన్నారు. ఇది రాజకీయ పార్టీలకు సంబంధించిన కార్యక్రమం కాదని, పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోన్న కార్యక్రమమని అన్నారు. ప్రధాని 11న విశాఖకు చేరుకుంటారని, 12వ తేదీ ఉదయం బహిరంగ సభలో ప్రజలనుద్ధేశించి మాట్లాడుతారని అన్నారు. ప్రధానమంత్రి విశాఖ విచ్చేస్తున్న సందర్భంగా అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నేతలు ఘనంగా స్వాగతం పలుకుతారని అన్నారు. ఈ సందర్భంగా రైల్వేజోన్‌పై మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు బదులిస్తూ, రైల్వేజోన్ పై ఇప్పటికే రైల్వే మంత్రి స్పష్టమైన సమాచారం ఇచ్చారని గుర్తు చేశారు. ప్రధాని భద్రతా కారణాల దృష్ట్యా పర్యావరణానికి హానికలిగించకుండా చెట్లు నరకకుండా సమీప ప్రాంతానికి తరలించే ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ప్రధాని పర్యటనకు సంబంధించి పిఎంఓ కార్యాలయం నుంచి మినిట్ టూ మినిట్ ప్రోగ్రాం వివరాలు త్వరలో అందనున్నాయని వివరించారు. ఏయూ ఇంజనీరింగ్ కాలేజ్‌గ్రౌండ్‌తో పాటు యూనివర్సిటీ ప్రాంగణంలో పార్కింగ్ ఏర్పాట్లు కోసం మరికొన్ని క్రీడా స్థలాలు పరిశీలించారు. యూనివర్సిటీలో పలు బహిరంగ ప్రదేశాలను సుమారు 2 గంటల పాటు జిల్లా కలెక్టర్ మల్లికార్జున, పోలీసు కమిషనర్ శ్రీకాంత్, జివిఎంసీ కమిషనర్ రాజాబాబు, ఏయు వైస్‌చాన్సలర్ ప్రసాద్‌రెడ్డి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి పరిశీలించారు. బహిరంగ సభ ఏర్పాట్లపై కలెక్టర్ ఇతర ఉన్నతాధికారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి సుదీర్ఘంగా చర్చించారు.
జిల్లా కలెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ రూ.10472 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు ప్రధాని చేతుల మీదుగా శంకుస్థాపన, ప్రారంభోత్సవం జరగనుందని అన్నారు. విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్ ఆధునీకీకరణ, రాయపూర్-విశాఖపట్నం 6లైన్లరహదారి, కాన్వెంట్ జంక్షన్-షీలానగర్ పోర్టురోడ్డు అభివృద్ధి, విశాఖపట్నం రైల్వే స్టేషన్ పునరుద్ధరణ, గెయిల్‌కు సంబంధించి శ్రీకాకుళం-అంగుళ్ పైప్‌లైన్ ఏర్పాట్లు, సరసన్నపేట-ఇచ్చాపురం రోడ్డు అభివృద్ధి, ఓఎన్ జీసీ యూ ఫీల్డ్ డెవలప్‌మెంట్ ఇన్ ఈస్టర్న్ ఆఫ్ షోర్ కార్యక్రమానికు శంకుస్థాపన, ప్రారంభోత్సవం నిర్వహిస్తారని అన్నారు. కార్యక్రమంలో తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త కెకె రాజు, పలువురు పోలీసు ఉన్నతాధికారులు, ఇతర పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సిఎం అభ్యర్థిగా కాపును ప్రకటించగలరా?

### మంత్రులు నోరు అదుపులో పెట్టుకోవాలి

### వచ్చే ఎన్నికల్లో సత్తా చూపిస్తాం

### జనసేన కాపుల ఆత్మీయ సమావేశం సవాల్



జనసేన కాపుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న బొలిశెట్టి శ్రీనివాస్

**తాడేపల్లిగూడెం,నవంబరు 2,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వచ్చే ఎన్నికల్లో వైకాపా ముఖ్యమంత్రి అభ్యర్థిగా కాపులను ప్రకటించగలదా...అని జనసేన కాపుల ఆత్మీయ సమావేశం అధికార పార్టీకి సవాల్ విసిరింది. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి బొలిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జనసేన కాపుల ఆత్మీయ సమావేశం బుధవారం జరిగింది. దీనికి రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల నుంచి జనసేన కాపు ముఖ్య నాయకులతో పాటు కాపు సంక్షేమ సేననాయకులు, ముఖ్య కాపునాయకులు పలువురు హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కాపులు ఎప్పుడూ పల్లకీ మోసే బోయిలగానే ఉండాలా...పల్లకీలో రాజుగా కూర్చోవడానికి సరిపోరా...అంటూ విరుచుకుపడ్డారు. ప్రస్తుతం అధికారంలోఉన్న వైయస్సార్సీ కాపులతో చెలగాట మాడుతోందని, వచ్చే ఎన్నికల్లో కాపుల సత్తా ఏమిటో చూపిస్తామని ప్రకటించారు. వైఎస్సార్సీ ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు, యంపిలు, మంత్రులుగా ఉన్న కాపులు ముఖ్యమంత్రి జగన్ మెప్పుకోసం కాపు జాతికి ద్రోహం చేస్తున్నా రని, వారంతా చరిత్ర హీనులుగా మిగిలిపోతారని వక్తలు హెచ్చరించారు. పద వులు కోసం జాతికి ద్రోహం చేయడం తగదన్నారు. జనసేన పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థి పవన్ కళ్యాణ్ అని, జనసేన అధికారంలోకి వస్తే పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అవుతారని ప్రకటించారు. వైఎస్సార్సీ నుంచి కాపులను సిఎం అభ్యర్థిగా ప్రకటించగలరా అని సవాల్ విసిరారు. రాష్ట్రంలో అత్యధిక శాతంగా ఉన్న కాపులకు రాజ్యాధికారం దక్కవలసిందేనన్నారు. దీనికోసం రాష్ట్రవ్యాప్తంగా అవసరమైతే ఆత్మీయ సమావేశాలు నిర్వహించి కాపులను చైతన్యపరుస్తామని, వచ్చే ఎన్నికల్లో కాపులంతా పవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రి చేసేందుకు జనసేన కు మద్దతు ఇవ్వవలసిందిగా కోరతామన్నారు.
పవన్ కళ్యాణ్‌ను గాని, కాపు సామాజిక వర్గాన్ని కాని కించపరిచేలా మాట్లాడితే తగిన గుణపాఠంచెబుతామని హెచ్చరించారు. వచ్చే ఎన్నికల్లో జనసేన విజయం తథ్యమని, పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వైకాపా మంత్రులు నోరు అదుపులో పెట్టుకోవాలని లేకపోతే కాపు సామాజిక వర్గం నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కోవలసి ఉంటుందని వక్తలు హెచ్చరించారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ (సత్య), వివిధ జిల్లాల నుంచి వచ్చిన నాయకులు ముక్కా శ్రీనివాస్, కొటికలపూడి గోవిందరావు, చేగొండి సూర్యప్రకాష్, మల్లినీడి తిరుమలరావు, కూసంపూడి శ్రీనివాసరావు, పాటంశెట్టి సూర్యచంద్రరావు, పి.శ్రీనివాసరావు, కీర్తన, గుండా జయప్రకాష్ నాయుడు, కాట్నం విశాలి, ప్రియా సౌజన్య, రెడ్డి అప్పలనాయుడు, కరాటం సాయి, చాగంటి మురళీకృష్ణ తదితరులు మాట్లాడారు. పశ్చిమగోదావరి, ఏలూరు, తూర్పుగోదావరి, కాకినాడ, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ, విజయనగరం, విశాఖ, చిత్తూరు, ప్రకాశం తదితర జిల్లాల నుంచి కాపు ముఖ్య నాయకులు హాజరయ్యారు.


పేద, మధ్యతరగతి సొంతిళ్ల కోసం
రూ. 700 కోట్ల రాయితీలు ప్రకటించిన ప్రధాని 9లో




జాతీయ గ్రంథాలయ వారోత్సవాల పోస్టరును ఆవిష్కరిస్తున్న మంత్రి బొత్స సత్యనారాయణ

## గ్రంథాలయాలు ఇక డిజిటలైజేషన్

### 14 నుంచి వారోత్సవాలు మొదలు

### మహిళలకు ప్రత్యేక లైబ్రరీ: మంత్రి బొత్స

**విజయవాడ,నవంబరు 2,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నవంబరు 14 నుండి 20 వరకు ఘనంగా నిర్వహిస్తున్నామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్సా సత్యన్నా రాయణ అన్నారు. గ్రామీణ స్దాయి నుంచి గ్రంథాలయాన్నింటిని డిజిటలైజేషన్ చేస్తున్నామన్నారు. గ్రంథాలయం నుంచే ప్రపంచ సమాచారాన్ని, ఆధునీక విజ్ఞానాన్ని, సాంకేతిక మార్పులను తెలుసుకునే అవకాశం కల్పించామన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ జాతీయ స్ఫూర్తికి, విద్యా వ్యాప్తికి, స్వాతంత్ర్య సాధనకు, ప్రజల్లో ఐక్యతను పెంపొందించడానికి గ్రంథాలయాలు ప్రముఖ పాత్ర పోషించాయన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి నేటి వరకు గ్రంథాలయాలు పట్టణ ప్రాంతాలోనే కాకుండా గ్రామీణ గ్రంథాలయాలు, మహిళలకు ప్రత్యేక గ్రంథాలయాలను నెలకొల్పి ఉన్న గ్రంథాలయాలను అప్‌గ్రేడ్ చేసి ప్రభుత్వం గ్రంథాలయాల మనుగడను రాష్ట్ర ప్రభుత్వం సుస్థిరం చేసిందన్నారు. గ్రంథాలయాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి, పాఠకులు అనువుగాకూర్చొని దినపత్రికలను, గ్రంథాలను చదువుకోవడానికి గాను ప్రభుత్వం గ్రంథాలయాలను అభివృద్ధి చేయడంతో పాటు ప్రతి సంవత్సరం జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహించి గ్రంథాల ప్రాధాన్యతను, గ్రంథపఠనం యొక్క ఆవశ్యకతను తెలియచేయడంలో ప్రభుత్వం చేస్తున్న కృషికి ప్రజలు తమ వంతు సహకారాన్ని అందించాలన్నారు. బడ్జెట్‌లో నిధులను ≫2



బుధవారం హైదరాబాద్‌లో సాగిన జోడో యాత్రలో పోతురాజులతో రాహుల్

# నిర్మాణం పూర్తి

≫ వెనుకబడి ఉన్న గ్రామాలకు చెందిన సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లతో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సమీక్షించారు. ఈ సందర్భంగా అజయ్‌జైన్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 30లక్షలమందికి ఇంటి పట్టాలు మంజూరుచేసి ఇళ్లు నిర్మించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ఇందులో మొదటివిడతలో 18లక్షల ఇళ్లను నిర్మించడం జరుగుతుందన్నారు. జిల్లాలో 47,529ఇళ్లు మంజూరు కాగా కేవలం 3515ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి మండలంలో 15నుండి 20 సచివాలయాలు ఉన్నాయని,10మంది శాశ్వత ఉద్యోగులతో మంచి సచివాలయ వ్యవస్థ ఉందని తెలిపారు. ఇందులో ఇంజనీరింగ్ అసిస్టెంట్, డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్, విఆర్‌ఓ, పంచాయతీ సెక్రటరీ,సర్వేయర్ ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన ఉద్యోగులతో పాటు ప్రతి 50ఇళ్లకు ఒక వాలంటరీ కూడఉన్నారన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో దాదాపు 100ఇళ్లు ఉంటాయని ఏడాది పూర్తయినా ఇంతమంది సిబ్బంది ఉండికూడ కనీసం 100ఇళ్లు ఎందుకు నిర్మించలేకపోతున్నారని సచివాలయ సిబ్బందిని స్పెషల్ సిఎస్ ప్రశ్నించారు. ఇళ్ల నిర్మాణంలో పురోగతి చూపకపోతే చర్యలు తప్పవని సంబంధిత అధికారులను ఘాటుగా హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంటి స్థలం మంజూరుతో పాటు ఇళ్లుకట్టుకోవడానికి రూ.1.80 లక్షలు అందించడమే కాక స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.35వేలు అదనంగా రుణం మంజూరు చేయిస్తున్నామని తెలిపారు. సబ్సీడీ ధరతో సిమెంటు,ప్రతి ఇంటికి 20టన్నుల ఇసుకను ఉచితంగా ఇవ్వడంతో పాటు స్టీల్ కూడ బయటి మార్కెట్ కంటే తక్కువ ధరకు ఇవ్వడం జరుగుతుందన్నారు. సబ్ కలెక్టర్,ఆర్డీఓలు, డిఎల్‌డిఓలు లేఔట్‌వారిగా సమీక్షించాలని ఆదేశించారు. ఎంపిడిఓలు, సచివాలయ సిబ్బంది,హౌసింగ్ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, హౌసింగ్ సిబ్బంది ఈఅంశంపై పూర్తి స్థాయిలో దృష్టిపెట్టాలన్నారు. ఇళ్లు నిర్మించుకోకపోతే మంజూరు అయిన ఇళ్లు రద్దు అవుతాయని,ఆ విషయాన్ని లబ్దిదారులకుతెలియజేయాలని సూచించారు. లేఔట్లలో విద్యుత్,నీటి సరఫరా,అప్రోచ్ రోడ్లనుకూడ త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత శాఖల ఎస్‌ఈలకు సూచించారు. సంఘాల్లో లబ్దిదారులందరికి రూ.35వేలు రుణం మంజూరు చేయించాలని డిఆర్‌డిఎ,మెప్మా పిడిలను ఆదేశించారు. గత 7నెలల నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఇళ్ల నిర్మాణం కోసం రూ.5వేల కోట్లు ఖర్చు చేశామని ప్రతిరోజు దాదాపు రూ.23కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు.

థర్డ్ ఆప్షన్ కింద నిర్మిస్తున్న లబ్దిదారులందరికి ఐసిఐసిఐ బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయించాలన్నారు. థర్డ్ఆప్షన్‌కింద నిర్మాణం చేపడు తున్న కాంట్రాక్టర్లతో కూడా ఆయన మాట్లాడారు. త్వరితగతిన ఇళ్లను నిర్మించాలని కాంట్రాక్టర్లకు సూచించారు. పురోగతిలో వెనుకబడి ఉన్న గ్రామాలకు సంబంధించిన ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఎంపిడిఓలతో సమీక్షించారు. పియంఏవై గ్రామీణ కింద మంజూరైన 9638ఇళ్లకుకూడ రిజిస్ట్రేషన్, జియో ట్యాగింగ్ పూర్తి చేయాలన్నారు. డిసెంబరులో అందించనున్న జగనన్న తోడు పథకం కింద రుణాల మంజూరు ప్రక్రియ పూర్తి చేయించాలని డిఆర్‌డిఏ పిడిని ఆదేశించారు. సచివాలయాల్లో ప్రతిరోజు 3గంటల నుండి 5గంటల వరకు స్పందన నిర్వహించాలని స్పెషల్ సిఎస్ ఆదేశించారు.

# కొత్త 'ఐటి' సిటీలు

≫ ధానం చేస్తున్నామన్నారు.దీని వలన వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్‌కు సంబంధించి అత్యంత అవగాహన రైతుల్లో కలుగుతుందన్నారు.దీనివలన మార్కెట్ డిమాండ్‌పై రైతులకు మంచి అవగాహన వస్తుందన్నారు.తదనుగుణంగా రైతు ఏ పంట సాగు ఉత్పత్తి మార్కెటింగ్ అవసరాల రీత్యా అవసరమో గుర్తించి,సాగు ప్రాధాన్యతను ఇస్తారన్నారు.అంతేకాకుండా వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్లో ఎంత ధర లభిస్తోందో అవగాహన కలుగుతుందన్నారు.కీలకంగా గ్రామాల్లో ఇంటర్నెట్ సదుపాయాలు పెరగడం వలన చేనేత ఉత్పత్తులకు ఎగుమతులకు విశాఖపట్టణంలో ఇంటిగ్రేటెడ్ టెక్నాలజీ పార్క్‌ను అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.ఇందులో హైఎండ్ స్కిల్స్ యూనివర్శిటీ ఇన్క్యుబేషన్ సెంటర్, ల్యాబ్స్, సీవోఈఎస్,ఐటీ,ఈసీ డిపార్ట్‌మెంట్ ఆఫీసు,స్టేట్ డేటా సెంటర్,ఐటీ టవర్సు ఇవన్నీ కూడా ఇంటిగ్రేటెడ్ టెక్నాలజీ పార్కులోనే ఉంటాయన్నారు.విశాఖలో ఏర్పాటు చేసే ఎమర్జింగ్ టెక్నాలజీస్ యూనివర్శిటీలో రోబోటిక్,ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్,క్లౌడ్ కంప్యూటింగ్, బ్లాక్ చైన్ టెక్నాలజీ, డేటా అనలిటిక్స్ సైన్సెస్. విద్య,ఆరోగ్యం,వ్యవసాయం,నీటి వనరులు తదితర రంగాల్లో ఐటీ అప్లికేషన్లపై బోధన, పరిశోధన ఈ విశ్వవిద్యాలయం లక్ష్యమన్నారు. ప్రతి జిల్లా ఐటి పాలసీకి సంబంధించి ప్రత్యేకమైన మాస్టర్ ప్లాన్ ఉండాలన్నారు. పాలసీలో ప్రతి అంశం పారదర్శకంగా ఉండాలన్నారు.కోవిడ్‌లాంటి మహమ్మారి బారి విస్తరిస్తున్నప్పటికీ వచ్చినందుకున్న తరుణంలో వర్క్ ఫ్రం హోమ్ పెరిగిందన్నారు,దీనిని కూడా పరిగణలోకి తీసుకుని ఏ రకంగా ఐటీ రంగానికి ప్రభుత్వం వైపు నుంచి సహకారం అందించాలో పరిశీలన చేసి,సదరు అంశాలను ఏ విధంగా పాలసీలో ప్రవేశ పెట్టాలో నిర్ణయిస్తామన్నారు.నూతన ఐటి పాలసీని రాష్ట్రంలో కట్టుదిట్టంగా అమలు దిశలో ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది.

పల్లెనుంచి నగరాల వరకు ఐటి రంగాన్ని అభివృద్ది చేసే దిశలో చర్యలు చేపట్టింది.ఇందులో భాగంగా మూడు ఐటి కాన్సెప్ట్ సిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు ఏర్పాటు చేస్తున్నారు. విశాఖపట్టణం,తిరుపతి,బెంగుళూరుకు సమీపంలో ఉండే ప్రాంతంలోను ఈ సిటీలు ఏర్పాటు చేసేందుకు మార్గనిర్దేశం చేస్తున్నారు.అవసరమైన భూసేకరణ,ఇతర ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు చేస్తున్నారు. పూర్వ ప్రాథమిక విద్యాస్థాయి నుండే పిల్లలకు హైఎండ్ స్కిల్స్ నేర్పించాల్సి ఉందన్నారు.హైఎండ్ స్కిల్స్ నేర్పించే కంపెనీలకు,సంస్థలకు పాలసీలో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.దీని వల్ల పిల్లల్లో అంతర్జాతీయ స్థాయిలో పని అనుభవం, నైపుణ్యాలు పెరుగుతాయన్నారు.మనం అమలు చేస్తున్న ఐటీ -ఎలక్ట్రానిక్ పాలసీలో భాగంగా ఏపీలో ఏర్పాటు అయ్యే కంపెనీలకు ప్రతి ఏడాది కూడా ఇన్సెంటివ్ చెల్లిస్తామన్నారు.మొదటి ఏడాది పూర్తవ్వగానే ఆ కంపెనీకి ఇన్సెంటివ్‌లు చెల్లింపులు ప్రారంభమవుతాయన్నారు.మరో మూడేళ్లలో రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు ఇంటర్నెట్ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.రాష్ట్రాన్ని పారిశ్రామికరణ పరంగా అభివృద్ది చేసే దిశలో ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోందన్నారు. దీంతో పాటుగా రాష్ట్రీయ మార్కెటింగ్ పెరగాలన్నారు.తద్వారా రాష్ట్రం ఆర్థికంగా పరిపుష్టి చెందడం జరుగుతుందన్నారు.మన యువతకు అనుభవాలు ఉపాధిరంగంలో గుర్తింపు లభిస్తోందన్నారు.ఐటి రంగ విస్తరణపై సీఎంవో, సమాచారశాఖ, రాష్ట్రసాంకేతికాభివృద్ది శాఖల అధికారులతో సంబంధంలో ఉండి వివరాలను అనుసరించి రాష్ట్రంలో నిర్దిష్ట కాలవ్యవధిలో ఐటి కాన్సెప్ట్ సిటీలు అందుబాటులోకి తీసుకుని రావాలని సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశాలను జారీ చేసారు.ఈ సందర్భంగా ఆయన అధికారులకు మార్గదర్శకాలు జారీ చేస్తూ ఐటి కాన్సెప్ట్‌సిటీల ఏర్పాటు చేస్తున్న చోట్ల స్థలసేకరణ జరగాలన్నారు. విశాఖలో ఎమర్జింగ్ టెక్నాలజీ యూనివర్శిటీని ఏర్పాటు చేస్తామన్నారు.వీటి నిర్మాణం యూనిక్‌గా ఉండాలన్నారు. రాష్ట్రంలోని యువతకు యువకులందరికి మంచి ఉద్యోగాలు కల్పించే దిశలోనే నూతన ఐటి -ఎలక్ట్రానిక్ పాలసీని అమలు చేస్తున్నామన్నారు.

విశాఖ పట్టణాన్ని దేశంలోనే అతి పెద్ద ఐటి కేంద్రాల్లో ఒకటిగా తీర్చిదిద్దే దిశలో చర్యలు చేపట్టామన్నారు.వైజాగ్ నగరంలోనే హైఎండ్ ఐటి స్కిల్స్ యూనివర్శిటీని ఏర్పాటు చేస్తామన్నారు.డిజిటల్ లైబ్రరీలను గ్రామీణ ప్రాంతాలకు అందుబాటులోకి తీసుకుని వస్తూ,వర్క్‌ఫ్రం హోమ్ అలోచనలకు అనుకూలంగా ఐటిపాలసీని రూపొందిస్తున్నామన్నారు.ఈ క్రమంలో రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలకు సైతం ఇంటర్నెట్ విస్తృతి చెందాలన్నారు.అందుకు అనుగుణంగా ప్రతి గ్రామంలో ఇంటర్నెట్ సదుపాయం అందుబాటులోకి రావాలన్నారు.గ్రామాల్లో ఇంటర్నెట్ లైబ్రరీ,కొత్త_గా వస్తున్న ఐటీ,ఇతర టెక్నాలజీ అంశాల్లో నైపుణ్యాన్ని మెరుగుపర్చుకునే విధంగా దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలన్నారు.గ్రామీణ యువత ఐటిరంగంలో నిపుణతను సాధించే దిశలో ఏర్పాట్లు జరగాలన్నారు.ఐటీ పాలసీపైన స్పష్టమైన కార్యచరణలో కూడిన ప్రణాళికను అమలు చేయాలన్నారు. గ్రామంలోని సచివాలయాలు,ఆర్బీకెలు అన్ని కుడా ఇంటర్నెట్‌తో అనుసంధానం కావాలన్నారు.దీంతో పాటు అవసరమైన గృహాలకు ఇంటర్నెట్ కనెక్షన్ ఇవ్వాలన్నారు.



సిఎం జగన్‌ను తమ కుమార్తె వివాహనికి ఆహ్వానిస్తున్న ఆలీ దంపతులు

# సిఎం జగన్‌ను సతీసమేతంగా కలుసుకున్న ఆలీ

**విజయవాడ,నవంబరు2,ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం జగన్‌ను చలనచిత్ర హస్యనటుడు, కథానాయకుడు అలీ బుధవారం సతీసమేతంగా కలుసుకున్నారు. ఎపి ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారునిగా ప్రభుత్వం నియమించింది.ఈ నెలల్లోనే ఆలీ కుమార్తె వివాహం జరుగనున్నది, సీఎం జగన్ కలుసుకున్న సందర్భంలో తనపై అత్యంత ప్రేమతో కీలకమైన పదవిలో నియమించినందుకు ఆలీ కృతజ్ఞతలు తెలిపారు.తన కుమార్తె వివాహనికి తప్పని సరిగా హాజరు కావాలని కోరుతూ సీఎం జగన్‌కు ఆలీ దంపతులు పెండ్లి శుభలేఖను అందించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకుని వెళ్లవలిసిందిగా సిఎం జగన్ ఆలీని కోరారు. ఆయన కుమార్తెకు శుభాకాంక్షలు తెలిపారు. వివాహానికి హాజరవుతానని తెలిపారు.

# కూలీలు మృతి

≫తుప్పు పట్టి తెగిపోయాయా అని తెలియాల్సి ఉంది. చనిపోయిన వారందరూ మహిళలు నిరుపేద కూలీలు, కూలీ పనిచేస్తే కానీ పూట గడవదని, వీరందరికీ ఎలాంటి భూములు, ఆర్థిక వనరులు లేవని స్థానికులు తెలిపారు. సంఘటన స్థలానికి రాయదుర్గం రూరల్ సిఐ యుగంధర్, ఎస్ఐ శివ, హుటాహుటిన చేరుకుని పరిశీలించి మృతి చెందినకూలీలను పోస్టు మార్టం నిమిత్తం ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు వారు తెలిపారు.

**మృతుల కుటుంబాలకు రూ.10లక్షల పరిహారం**

అనంతపురం జిల్లాలో విద్యుత్తు తీగలు పడి వ్యవసాయ కూలీలు దుర్మణం చెందిన ఘటన పట్ల సిఎం తీవ్ర దిగ్భ్రాంతినివ్యక్తం చేసారు.ఈ ఘటనపై సిఎం జగన్ తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. విద్యుత్తు సరఫరా వ్యవస్థ ఎలా ఉంది.కాలం చెల్లిన విద్యుత్తు తీగలు వాడటం ఏమీటి చిన్న పాటి వర్షాలుకు జారీ పడటం ఏమిటని ప్రశ్నించారు. వాన,గాలి ఉన్న సందర్భంలో పరిస్థితులు ఎలా ఉంటుందో అంచనా వేయలేక పోతున్నారా అని మండిపడ్డారు. విద్యుత్తు తీగల సామర్ధ్యం తక్కువగా ఉన్నప్పుడు ముందస్తు సాంకేతిక పరమైన తనిఖీ జరగదా అని ప్రశ్నించారు.ఈ ఘటనకు బాధ్యులైన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని ఆదేశించారు.ఈ ఘటనలో విద్యుద్ఘాతానిక మృతులై మరణించిన కుటుంబాలకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియో ప్రకటించారు. ఇంధన శాఖ బాధిత కుటుంబాలకు పరిహారాన్ని ప్రకటించింది.

దర్గా హోన్నూరు సమీపంలో విద్యుత్తు తీగలు ఎప్పటి నుంచో వేలాడుతున్నారన్నారు. విద్యుత్ అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరించడం వల్లే ప్రమాదం జరిగిందని ఆరోపిస్తున్నారు.ఈ క్రమంలో పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

## వారం - వర్జ్యం

**3-11-2022 గురువారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
కార్తిక మాసం, శుక్ల పక్షం, కార్తి స్వాతి
దశమి రా.08-20; శతభిషం రా.02-21
వర్జ్యం ఉ.10-27 ల 11-57
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్మహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

# సబ్సిడీ

≫ చారు. పోషకాల ఆధారిత సబ్సిడీగా పరిగణిస్తారు. ఈ ఎరువులు తయారీకి అవసరమైన పోషకాలకు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుంది. నత్రజని ఎన్ కిలోకు 98.02 భాస్వరం కిలోకు 66.93, పొటాష్ 23.65,సల్ఫర్ కిలో సిబ్సడీకి 6.12 చొప్పున కేబినెట్‌కమిటీ నిర్ణయించింది. ఇక ఎన్‌బిఎస్ రబీ 2022లో కేబినెట్ ఆమోదించిన సబ్సిడీ 51,875 కోట్లు ఇస్తుంది. దేశవాళీ ఎరువుల సరుకురవాణా సబ్సిడీ కూడా ఉంటుంది. ఏప్రిల్‌లోప్రారంభించే ఆర్థిక సంవత్సరం మొదటి ఆరునెలల్లో పిఅండ్‌కెఎరువులకు 60,939.23కోట్ల సబ్సిడీని ప్రభుత్వం ఆమోదించింది. ఎన్‌బిఎస్ పథకం ఏప్రిల్ 2010నుంచి వర్తిస్తుంది. ఈపథకం కింద ప్రభుత్వం వార్షిక ప్రాతిపదికన నత్రజని, భాస్వరం, పొటాష్ సల్ఫర్ వంటిపోషకాలపై సబ్సిడీరేటును నిర్ధారిస్తుంది. అలాగే సమావేశంలో చక్కెర రంగానికి సంబంధించి ప్రభుత్వం కీలకనిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంలో చైనా కంపెనీలనుంచి ఇథనాల్‌కొనుగోలుచేసే చమురు కంపెనీలధరలను పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. లీటరుకు రూ.2.75 చొప్పున ఈ పెంపుదలచేసారు. హెవీ మెలాసిస్‌ధరలు లీటరుకు రూ.46.66 నుండి 49.41కు పెంచారు. హెవీ మోలాసిస్‌పై లీటరుకు 1.65 చొప్పున పెంచింది.

# ఆత్మహత్యాయత్నం

≫లయ భద్రతా సిబ్బంది ఆస్పత్రికి తరలించారు. అయితే బాధితురాలు తాను నిన్న కుడా సిఎం జగన్‌ను కలుసుకునేందుకు ప్రయత్నించినని, ఆయన విజయవాడ అవార్డుల ప్రధానోత్సవానికి వెళ్లారని సిఎంఒ సిబ్బంది తెలిపారన్నారు.అక్కడికి వెళ్లినా అధికారులు సిఎం జగన్‌ను కలుసుకోవడానికి అవకాశం కల్పించలేదని ఆరోపించారు.ఈ రోజు నిన్నటి పరిస్థితి ఎదురు కావడంతో ఆత్మహత్యాయత్నానికి సిద్ధపడినట్లు తెలిపారు,ఈ ఘటనకు సంబంధించి పోలీసు అధికారులు వివరణ ఇస్తూ ఆరుద్ర ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

# డిజిటలైజేషన్

≫ గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కేటాయించి గ్రంథాలయాలను అభివృద్ధి చేయడంతో పాటుగా చారిత్రతక, సాంస్కృతిక, అక్షరోద్యమాలకు నిలయమైన పురాతన గ్రంథాలను ప్రభుత్వం గుర్తించి వాటిని పరిరక్షించి వాటిని కంప్యూటరైజేషన్ భావితరాలకు అందిస్తున్నామన్నారు. వేదకాలంనాటి గ్రంథాలను గుర్తించి వాటిని కాపాడటానికి గాను,వాటతలిని ప్రజలకు అందుబాటులోకి తేవడానికి గాను ప్రభుత్వం చిత్త శుద్ధితో పనిచేస్తుందన్నారు.

జాతీయ ప్రగంథాలయాల 55వ వారోత్సవాల సందర్భంగా గ్రంథాల ప్రాధాన్యతను ఉన్నతిని తెలిపి వారోత్సవాలలో గ్రంథాలయాల మనుగడకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తీసుకుంటున్న చర్యలను వివరించే కరపత్రాన్ని గ్రంథాలయ వారోత్సవాఇలల్లో పంపిణీ చేసి విశిష్టతను ప్రజలందరికి అవగాహన కల్పిసా_మన్నారు. 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రజలందరిలో నూతన సూర్తిని,ఐక్యతను నిలిపి ప్రజలందరి ఆకాంక్షలను నెవరేర్చగలవనే ఆశాభావాన్ని ఆయనవ్యక్తంచేశారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ముద్రించినపోస్టర్‌ను విడుదల బొత్సా విడుదల చేసారు.

# ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌లపై విద్యార్థులకు అవగాహన

## షార్‌లో పర్యటించిన గోల్కొండ బృందం



**శ్రీహరికోట (తడ), నవంబరు 2 ప్రభాతవార్త:** తెలంగాణలోని గోల్కొండకు చెందిన ఆర్టినరీ సెంటర్ బృందం బుధవారం సతీష్‌థవన్ అంతరిక్ష కేంద్రం షార్‌లో పర్యటించింది. హైదరాబాద్ గోల్కొండకు చెందిన ఈ సంస్థ డైమండ్ జూబ్లీ సందర్భంగా సౌత్ ఇండియా మోటార్ సైకిల్ యాత్ర నిర్వహించారు. ఇందులో భాగంగా హైదరాబాద్ నుంచి ధనుష్‌కోటి వెళ్లి తిరుగు ప్రయాణంలో శ్రీహరికోట అంతరిక్ష కేంద్రాన్ని సందర్శించారు. లెఫ్టినెంట్ కల్నల్ మనోజ్‌కుమార్ నాయర్, పవన్‌కుమార్‌ల ఆధ్వర్యంలోని ఈ 25 మంది బృందం షార్‌లోని బ్రహ్మప్రకాష్ హాల్లో కొందరు శాస్త్రవేత్తలు, స్పేస్ సెంట్రల్ స్కూలు విద్యార్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వీరు విద్యార్థులకు అగ్నిపథ్ గురించి వివరించారు. ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌లపై అవగాహన కల్పిస్తూ ఆయా రంగాల్లో ఉపాధి అవకాశాల గురించి పేర్కొన్నారు. కార్యక్రమంలో షార్ అసోసియేట్ డైరెక్టర్ ఆర్.వెంకటరామన్, డిప్యూటీ డైరెక్టర్ ఆర్.సెంథిల్‌కుమార్, ఎస్‌పీజీఏ శ్రీకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వార్తాఫలం

**మేషం:** ఆలోచనలు అస్థిరంగా ఉంటాయి. సమన్వయంతో వ్యవహరించడం మంచిది.

**వృషభం:** ఉత్సాహంగా గడుస్తుంది. దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి.

**మిథునం:** విలాసవంతమైన జీవితం పట్ల ఆసక్తి ఏర్పడుతుంది. చర్చలు ఫలిస్తాయి.

**కర్కాటకం:** కోరుకున్న జీవితం లభిస్తుంది. వృధా ఖర్చులను నియంత్రిస్తారు.

**సింహం:** సాహస నిర్ణయాలు తీసుకుంటారు. క్రీడాకారులకు ప్రోత్సాహం.

**కన్య:** కళాకారులకు ఆర్థిక ప్రోత్సాహం లభిస్తుంది. సొంతింటి స్వప్నం సాకారం.

**తుల:** శుభ కార్యాలకు హాజరవుతారు. స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి.

**వృశ్చికం:** సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు సామాన్యం.

**ధనుస్సు:** భూ తగాదాలు తీరుతాయి. శత్రువులు మిత్రులవుతారు. వాహన యోగం.

**మకరం:** అనవసరంగా రుణాలు చేస్తారు. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**కుంభం:** దేవాలయాలు సందర్శిస్తారు. అనాథాశ్రమాలకు ఆర్థిక చేయూతనిస్తారు.

**మీనం:** క్రయ-విక్రయాలు లాభదాయకం. ఉద్యోగంలో ఒడుదుడుకులు ఉంటాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 63.61కోట్లు
మరణాలు-65.96 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 1188
మరణాలు - 3

**తెలంగాణలో**
తాజా కేసులు- 70
మృతులు -0

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:02/11/22

DAY - SINGAM SERIES Dr No:159
1st Prize Rs.100000/- 543728
2nd Prize Rs.7000/- 25900
3rd Prize Rs.3500/-
00170 02880 07568 20536 41431
58475 70390 79156 89062 90807
4th Prize Rs.200/-
0707 1342 1391 1606 3992 4666 6894
7009 7683 9115
5th Prize Rs.100/-
0391 4845 5299 5731 6662 7251 7278
8341 8486 9819
6th Prize Rs.50/-
0092 1427 3165 4581 6666 7663 9139
0160 1558 3189 4646 6671 7816 9148
0248 1681 3228 4790 6818 7889 9167
0584 1705 3249 5040 6914 7912 9362
0769 1718 3277 5260 6916 8085 9440
0839 1766 3326 5280 6993 8156 9478
0842 1919 3481 5424 7035 8173 9712
0978 1935 3501 5532 7197 8203 9866
0994 2177 3616 5694 7369 8320 9870
1025 2229 3622 5832 7382 8342 9965
1030 2366 3711 5865 7490 8391
1121 2638 4191 6140 7497 8463
1170 2809 4193 6312 7548 8771
1257 2822 4313 6365 7614 8844
1270 3029 4580 6655 7652 9025

DAY - KUIL SERIES Dr No:159
1st Prize Rs.100000/- 723895
2nd Prize Rs.7000/- 55381
3rd Prize Rs.3500/-
01314 19461 33024 33060 40154
46915 85788 89077 96157 96334
4th Prize Rs.200/-
0169 0814 2096 2135 3520 6908 8461
8518 9831 9888
5th Prize Rs.100/-
0622 3428 4337 6623 6831 6950 7873
9095 9320 9604
6th Prize Rs.50/-
0028 1437 2779 3871 5458 7435 8722
0046 1482 2860 3884 5710 7547 9028
0167 1497 2871 4079 5781 7570 9098
0277 1505 2891 4115 5846 7602 9169
0428 1506 2926 4207 5880 7638 9173
0431 1511 2932 4363 6093 7853 9181
0447 1535 3012 4396 6204 7953 9494
0458 1547 3022 4580 6396 8020 9525
0638 1809 3158 4846 6456 8094 9789
0701 1946 3209 4966 6690 8122 9882
0725 2336 3349 5022 6726 8367
0736 2347 3480 5095 6940 8375
0856 2448 3488 5097 6951 8630
1148 2624 3607 5172 7230 8697
1169 2688 3842 5457 7355 8717

ROSA DEER PEARL WEDNESDAY
DrawDate on:02/11/22

DAY - ROSA SERIES Dr No:159
1st Prize Rs.100000/- 685169
2nd Prize Rs.7000/- 37696
3rd Prize Rs.3500/-
12966 23534 33405 37901 40028
53584 70216 73455 82494 87631
4th Prize Rs.200/-
0024 0548 0706 1592 3719 7447 7760
8036 8536 9514
5th Prize Rs.100/-
2168 3012 3057 4289 7024 7054 7302
7561 8236 9641
6th Prize Rs.50/-
0162 1458 2945 4207 5667 7675 9385
0175 1575 3009 4327 6230 7792 9438
0180 1620 3019 4367 6278 7861 9444
0246 1713 3087 4660 6284 7992 9540
0422 2033 3092 4746 6410 8234 9640
0492 2071 3197 4850 6507 8252 9696
0515 2095 3363 4971 6620 8269 9711
0636 2134 3672 5033 7107 8389 9854
0683 2262 3709 5266 7121 8459 9889
1134 2444 3747 5338 7228 8846 9972
1157 2495 3766 5346 7336 8888
1165 2606 3842 5503 7406 8926
1232 2692 3874 5527 7418 8933
1259 2833 3986 5549 7434 9114
1374 2881 4153 5591 7576 9192

DAY - DEER SERIES Dr No:159
1st Prize Rs.100000/- 338372
2nd Prize Rs.7000/- 57517
3rd Prize Rs.3500/-
07708 11250 22779 33012 40841
66264 75509 75742 75991 97740
4th Prize Rs.200/-
0414 1363 1569 3764 6104 6139 8376
8701 8925 9058
5th Prize Rs.100/-
0237 2760 3128 3171 4337 5330 5445
8247 9170 9262
6th Prize Rs.50/-
0188 1365 3179 4580 5729 7379 9004
0233 1374 3232 4704 6059 7569 9096
0252 1631 3245 4856 6100 7576 9244
0625 1728 3460 4901 6106 7581 9295
0636 1762 3497 4961 6120 7665 9466
0653 1796 3506 5244 6122 7840 9685
0769 1989 3818 5252 6178 7893 9869
0886 2277 3965 5340 6198 7939 9896
0940 2341 4092 5399 6244 7983 9904
0966 2365 4127 5489 6393 8088 9951
0968 2666 4154 5504 6413 8146
0983 2812 4155 5518 6568 8197
1117 2856 4196 5549 6704 8599
1199 2937 4247 5702 6852 8672
1281 2950 4397 5727 6854 8873

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:02/11/22

DAY - THANGAM SERIES Dr No:159
1st Prize Rs.100000/- 234354
2nd Prize Rs.7000/- 30901
3rd Prize Rs.3500/-
03045 10543 18501 29934 31064
36931 51765 66253 72888 85097
4th Prize Rs.200/-
0129 0558 0770 3133 6229 6534 6543
7424 8571 9537
5th Prize Rs.100/-
0832 2430 3631 3832 3954 5740 7783
8736 9485 9907
6th Prize Rs.50/-
0095 0991 2618 4063 5476 7679 8792
0146 1099 2679 4074 5500 7680 8935
0262 1282 2960 4293 5603 7685 9291
0268 1635 3030 4352 5760 7781 9309
0303 1672 3059 4549 6004 7843 9326
0307 1777 3164 4590 6067 7865 9506
0314 1796 3204 4646 6190 7894 9548
0326 1815 3413 4759 6311 8097 9581
0360 1898 3522 4802 6363 8126 9691
0416 2044 3536 4826 6501 8239 9933
0441 2110 3538 4903 6864 8240
0479 2334 3609 4924 6903 8258
0601 2396 3612 4931 7026 8309
0813 2450 3835 5299 7044 8366
0827 2558 3950 5339 7557 8368

DAY - VAIRAM SERIES Dr No:18
1st Prize Rs.50000/- 571936
2nd Prize Rs.7000/- 32742
3rd Prize Rs.3500/-
00089 02360 16914 29142 29502
60812 63470 65116 65999 97707
4th Prize Rs.200/-
0301 1234 1291 2234 4532 5542 6121
6617 7062 7741
5th Prize Rs.100/-
0476 0653 1124 1824 3292 5940 6437
6824 8300 9574
6th Prize Rs.50/-
0069 1621 3101 4980 6386 8069 9190
0110 1834 3242 5088 6486 8099 9287
0254 1840 3606 5232 6554 8139 9297
0607 1877 3703 5273 6712 8254 9360
0770 2038 3748 5284 6747 8265 9489
0805 2079 3777 5402 7056 8287 9532
0863 2431 3852 5518 7074 8359 9542
0864 2543 3893 5626 7119 8488 9562
0878 2596 4239 5633 7202 8538 9945
0880 2607 4263 5716 7544 8568 9991
0894 2691 4330 6024 7577 8588
0902 2800 4352 6098 7593 8849
0946 2845 4631 6177 7643 9023
1027 2895 4669 6267 7728 9115
1190 3059 4765 6333 7776 9119

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:02/11/22

DAY - NALLANERAM SERIES Dr No:159
1st Prize Rs.50000/- 524499
2nd Prize Rs.7000/- 80035
3rd Prize Rs.3500/-
03919 31343 31672 42768 46958
49289 58934 70959 81916 83282
4th Prize Rs.200/-
0113 1641 1986 2022 2204 3928 5348
6462 6745 8272
5th Prize Rs.100/-
0982 1106 1580 3706 6408 6562 6907
7825 9060 9457
6th Prize Rs.50/-
0026 0963 2430 3793 5905 7308 8943
0043 1005 2525 3823 6002 7664 8950
0248 1232 2640 4097 6058 7811 8993
0306 1245 2648 4117 6145 7869 9190
0411 1247 2724 4532 6149 7981 9228
0588 1322 2773 4750 6174 7995 9262
0600 1678 2907 4881 6187 8022 9322
0635 1835 3055 4950 6228 8058 9669
0648 1950 3063 5091 6308 8108 9692
0674 1968 3091 5148 6396 8364 9741
0676 2216 3411 5162 6479 8459
0690 2282 3710 5261 6571 8502
0708 2296 3723 5286 6891 8509
0730 2338 3777 5316 6956 8652
0859 2354 3790 5557 7065 8731

DAY - MANI SERIES Dr No:18
1st Prize Rs.50000/- 968721
2nd Prize Rs.7000/- 56441
3rd Prize Rs.3500/-
13590 19054 20939 48746 50168
52193 78047 84571 84661 90961
4th Prize Rs.200/-
0459 2269 2429 2947 4491 7253 7601
8849 9670 9771
5th Prize Rs.100/-
0241 1696 1853 2179 2372 3447 5478
5685 7512 9527
6th Prize Rs.50/-
0016 1698 2856 4127 5490 7187 8547
0172 1716 2911 4177 5548 7219 9056
0175 1736 2996 4195 5592 7335 9113
0198 1821 3230 4198 5789 7405 9233
0208 1891 3389 4438 5872 7433 9337
0331 1903 3423 4452 5936 7462 9392
0377 1986 3454 4583 5944 7481 9444
0764 2060 3470 4770 5984 7698 9511
0765 2103 3478 4817 6113 8042 9561
0861 2382 3482 5145 6190 8142 9821
0895 2467 3525 5187 6233 8294
1064 2647 3623 5191 6449 8405
1090 2712 3722 5193 6498 8406
1101 2790 3771 5417 6677 8415
1436 2798 3933 5458 7140 8481

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:02/11/22

DAY - KUMARAN SERIES Dr No:159
1st Prize Rs.50000/- 757405
2nd Prize Rs.7000/- 43365
3rd Prize Rs.3500/-
24526 31157 35027 37502 39974
51579 58951 74546 79535 95235
4th Prize Rs.200/-
0138 3384 3401 4301 5003 5783 5805
5841 7266 9341
5th Prize Rs.100/-
1857 1913 2369 2551 2636 2888 4097
4589 5670 7117
6th Prize Rs.50/-
0006 1757 3260 4808 5918 7355 8809
0033 1807 3299 4814 5939 7434 8855
0371 2010 3338 4853 5973 7492 8914
0682 2020 3431 4905 6271 7790 8931
0707 2102 3546 5044 6362 7900 8959
0715 2245 3633 5076 6371 8137 9044
0788 2506 3802 5115 6480 8185 9267
0821 2618 3906 5261 6499 8272 9837
0925 2763 3912 5290 6756 8304 9918
0977 2770 4090 5291 6776 8314 9965
1333 2790 4228 5425 6869 8335
1523 3043 4239 5430 6987 8351
1585 3045 4297 5596 7055 8627
1736 3047 4408 5764 7132 8668
1741 3236 4725 5835 7335 8758

DAY - VISHNU SERIES Dr No:159
1st Prize Rs.50000/- 145611
2nd Prize Rs.7000/- 78827
3rd Prize Rs.3500/-
00208 08643 08747 15353 28701
42828 58211 72100 81772 87466
4th Prize Rs.200/-
0482 1122 1831 3659 3698 5052 7190
7255 7861 8056
5th Prize Rs.100/-
1813 2261 2779 2977 4671 6207 6354
7625 9441 9796
6th Prize Rs.50/-
0161 2120 4105 5179 6130 7308 9005
0434 2179 4154 5406 6240 7378 9325
0487 2639 4171 5431 6533 7636 9332
0505 2692 4273 5457 6554 7685 9345
0653 2728 4347 5467 6630 7865 9679
0665 2795 4419 5471 6696 7972 9689
0686 2932 4595 5579 6741 7997 9745
0917 3056 4611 5755 6770 8031 9792
1144 3065 4630 5799 6822 8361 9793
1386 3334 4690 5809 6910 8381 9899
1448 3696 4749 5885 7088 8498
1580 3705 4755 5914 7215 8556
1584 4045 4867 5938 7229 8592
1607 4075 5022 6040 7240 8713
1642 4087 5079 6057 7269 8745

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:02/11/22

SWARNALAXMI SERIES Dr No:159
1st Prize Rs.50000/- 347706
2nd Prize Rs.7000/- 82136
3rd Prize Rs.3500/-
14330 25604 36701 47230 58404
69606 71390 82648 82905 93521
4th Prize Rs.200/-
1803 3509 3535 3849 4479 4596 5161
6099 7929 9354
5th Prize Rs.100/-
0932 4411 4463 4496 5527 6721 6879
7136 7454 9411
6th Prize Rs.50/-
0290 1567 2453 4332 5286 6901 8627
0291 1598 2468 4357 5432 6984 8707
0293 1622 2486 4362 5519 7196 9387
0344 1675 2510 4379 5554 7337 9566
0383 1758 2693 4604 5815 7470 9729
0465 1832 3167 4637 5836 7546 9766
0698 1861 3292 4647 6002 7763 9837
0949 1900 3378 4679 6064 7797 9912
0950 1911 3435 4941 6211 7801 9935
1038 1965 3542 4955 6253 7840 9979
1080 2068 3544 5064 6343 7856
1132 2116 3977 5073 6603 8056
1292 2251 4026 5074 6673 8213
1450 2318 4063 5081 6679 8345
1557 2369 4324 5158 6826 8379

DAY - LION SERIES Dr No:18
1st Prize Rs.50000/- 135303
2nd Prize Rs.7000/- 57866
3rd Prize Rs.3500/-
13521 24726 35102 46898 57602
68456 79180 81374 92350 92715
4th Prize Rs.200/-
0357 0415 1260 1740 2242 3031 5556
8432 9765 9954
5th Prize Rs.100/-
0063 3190 3429 3730 4578 4738 5135
6804 8768 9435
6th Prize Rs.50/-
0076 1177 3010 4209 5938 7208 9136
0170 1213 3012 4331 6076 7392 9177
0241 1264 3088 4494 6114 7709 9212
0347 1478 3204 4531 6290 7758 9217
0553 1719 3269 4590 6300 7846 9252
0841 1721 3299 4892 6547 7894 9569
0849 1830 3489 4898 6629 7965 9624
0903 1983 3555 4962 6692 8159 9772
0912 2203 3611 5168 6744 8276 9785
0950 2429 3727 5358 6749 8303 9917
0971 2787 3729 5413 6758 8381
1069 2884 3745 5597 6778 8390
1101 2936 3818 5795 6800 8563
1140 2989 3936 5842 7085 8622
1158 3005 4174 5868 7197 8693

# కంచుగడప వద్ద కుంగిన 'వీరభద్రస్వామి విగ్రహం'

## వర్షపు జల్లులే కారణమంటున్న ఆలయాధికారులు

**శ్రీకాళహస్తి,నవంబరు 2 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీ శ్వరాలయం పురాతనమైనది. వేల సంవత్సరాల చరిత్రకల్గినది.బుధవారం సాయంత్రం ఆలయ కంచుగడప వద్ద ఉన్న 'వీరభద్రస్వామి విగ్రహం' ఓ పక్కకు ఒరిగింది. దాంతో ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి జోరువానలో ముచ్చె మటలు పట్టాయి. ఈ సంఘటన బయటకు తెలియకుండా పరుగులు తీసారు. వెంటనే విగ్రహం కింద ఇసుక వేసి సరి చేయటానికి ప్రయత్నించారు. శ్రీకాళహస్తీశ్వరాలయం వేల సంవత్సరాల క్రితం నాటి కట్టడం కాబట్టి ప్రమాదం పొంచి ఉంది, ఆలయ ఉపరితలం కూడా లీకేజీలకు నిలయంగా మారింది. మూడుసార్లు లీకేజీల అరెస్టుకు మరమ్మ త్తులు చేసారు. అయితే ఇటీవల ఐఐటి నిపుణులు,పురావస్తుశాఖ అధికారులు శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అభ్యర్థన మేరకు పరిశీలించారు.వారు క్షుణ్ణంగా పరిశీలించిన మీదట పై కప్పులో వేసిన మూడు లేయర్లవల్ల వర్షం కురిసినపుడు లీకేజీలు ఏర్పడ టానికి కారణమైందని సుమారుమూడు అడుగుల మేరకు పైకప్పు నుంచి తొలగించి నేటి సాంకేతిక పరిజ్ఞానంతో మరమ్మత్తులుచేస్తే తప్ప లీకేజీలు అరెస్టు కాదని స్పష్టం చేసారు.

**వీరభద్రస్వామి విగ్రహం ఒరగటం: విస్మయం:**



శ్రీకాళహస్తీశ్వరాలయంలోని ప్రధాన ఆలయంలో ప్రవేశించటానికి ముందు భక్తులు విభూది ధరిం చుటకు ఏర్పాటుచేసారు. ఇక్కడే పెద్ద గంట ఏర్పాటు చేసారు. కాగా ఇక్కడ ఓ విగ్రహం ఉంటుంది. ఇది బయట ఉండటంతో వర్షం వస్తే తడుస్తుంది. అయితే బుధవారం హఠాత్తుగా విగ్రహం ఒరిగింది.అయితే అధికారులు వర్షం నీటి వల్ల ఇలా జరిగింది సమర్థించుకున్నారు.విగ్రహం సుమారు మూడు అంగుళాలు పక్కకు ఒరిగింది. వెంటనే అధికారులు ఇసుక బస్తాలు వేసి సరి చేయటానికి ప్రయత్నించారు. విషయం తెలిసిన వెంటనే విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులు తండ్లు వేసి నిలబెట్టారు.అయితే వెంటనే విగ్రహం పూర్తిగా వాలిపోయి ఉంటే సమస్యగా మారేది. జరిగిన సంఘటనకు సంబంధించి అధికారులు మీడియా మీదకట్టడి చేయటం కన్నా ఎందుకు ఇలా జరిగిందో పరిశీలన జరుపుకోవాల్సి ఉంది. సంఘటన జరిగిన తరువాత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పరిశీలించుకోవాలి.అలా కాకుండా సమర్థించుకుంటే భవిష్యత్తులు జరిగే విపత్తులకు సమాధానం చెప్పుకోవాల్సి ఉంటుంది.ఎందుకు జరిగిందో పరిశీలన జరుపుకోవాలి. గతంలో దేవస్థానం ఇంజనీ రింగ్ నిర్లక్ష్యంతో శ్రీకృష్ణదేవరాయలచే 1516లో నిర్మించిన రాజగోపురం 2010లోకుప్పకూలి పోయింది. ఇప్పటికైనా అధికారులు నిబంధనల ఉచ్చుతో సరిపెట్టుకోకుండా ఆలయం లీకేజీలను అరెస్టు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రస్తుతం దిగువన ఉన్న విగ్రహం ఒరిగిందంటే అధికారులు పాలకులు 'టేకిట్ఈజీ'గా తీసుకుంటే సరిపోదనే విషయాన్ని గ్రహించాలి. సంఘటన జరిగిన వెంటనే పరిస్థితిని ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాథన్ గురుకుల్, ఆలయ ధర్మకర్తల మండలిచైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పరుగులు తీసారు.

# నందిగామలో యువకుడి దారుణ హత్య

**విజయవాడ,నవంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా నందిగామలో ఒక యువకుడిని అత్యంత దారుణంగా హత్య చేసారు.ఆర్థిక లావాదేవిలతో హతుడిని బీరుబాటిల్ పగలకొట్టి దానితో పొడిచి చంపినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. పరిటాలకు చెందిన యువకుడు కూరాకుల వెంకటేశ్వరరావు,పెండ్యాల గ్రామానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ జీనేపల్లి సాంబశివరావు అలియాస్ సాంబయ్యలు మంచి స్నేహితులు.ఈ క్రమంలో సాంబయ్య వెంకటేశ్వరరావు దగ్గర రూ.అయిదు లక్షలు అప్పుగా తీసుకున్నాడు.బాకీ చెల్లించమని సాంబయ్యను వెంకటేశ్వరరావు అడుగుతున్నా, అతను దాట వేస్తూవచ్చాడు. అయితే ఇటీవల తన డబ్బు తిరిగి ఇవ్వా లని వెంకటేశ్వరరావు సాంబయ్యను గట్టిగా అడిగాడు. అది మనస్సులో పెట్టుకున్న సాంబయ్యపైకి వెంకటేశ్వరరావుతో చనువు నటిస్తున్నాడు. ఈక్రమంలో నిన్న హతు డిని తీసుకుని మోటారుసైకిల్‌పై పల్లగిరి గుట్టకు తీసుకుని వచ్చాడు. అక్కడ ఇద్దరు మద్యం తాగారు. అదును చూసి మత్తులో ఉన్న వెంకటేశ్వరరావును బీరు సీసా పగలుగొట్టి అత్యంత పాశవికంగా పొడిచి చంపాడు.తరువాత ఏమీ తెలియనట్లు వచ్చేసాడు. బుధవారం ఉదయం హతుని శవం పడి ఉండటాన్ని గమనించి స్థానికులు పోలీసులకు ఫిర్యాదుచేసారు. విచారణలో హతున్ని పోలీసులు కురాకుల వెంకటేశ్వర రావుగా శవం దగ్గర లభించిన ఆధారాల ద్వారా గుర్తించారు.వెంటనే అతని బంధువులకు సమాచారం ఇవ్వగా వారు సాంబయ్య అనుమానం వ్యక్తం చేసారు.ఈ కేసులో నిందితుడు పరారీలో ఉన్నట్లు సిఐ సతీష్ తెలిపారు.సంఘటనా స్థలాన్ని ఎసిపి నాగేశ్వరరెడ్డి పరిశీలించారు.

# ధాన్యం, మొక్కజొన్న బకాయిలు చెల్లించాలి

**ఎ కొండూరు, నవంబరు 2, ప్రభాతవార్త :** ఎన్టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం గత ఏడాది ఖరీఫ్ సీజన్లఓ డిసిఎంఎస్‌ల ద్వారా రైతు భరోసా కేంద్రాలకు రైతులు విక్రయించిన ధాన్యం, మొక్కజొన్న పంట తాలూకు రవాణా, హహాలీల చార్జీలు రవాణా చార్జీలు రూ.30లక్షలు హమాలీ చార్జీలు రూ.25 లక్షల వరకు డిసిఎంఎస్ అదికారులు నేటి వరకు చెల్లించకపోవడంతో, ప్రస్తుతం గ్రామాల్లో రైతుల వద్దకు పంట కొనుగోళ్లను ప్రోత్సహించడానికి ఇళ్లకు వెళుతున్న పిపిసిపై బాధిత రైతులు, గతేడాది బకా యిలు చెల్లించాలని తిరగబడుతున్నారు. ఈ ఖరీఫ్ సీజన్ తిరిగి ఈ నెల నవంబర్ నుండి రైతులను ప్రోత్సహించి ధాన్యం, మొక్కజొన్న పంటలు విక్రయించడానికి డిసెంబర్ నుండి కొనుగోళ్ల ప్రారంభించటానికి అధికారులు సన్నాహాలు చేస్తు న్నారు. ఈ నేపథ్యంలో రైతులు ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ధాన్యం, మొక్కజొన్న డిసిఎంఎస్‌ల ద్వారా ఆర్‌బికెలకు విక్రయించటానికి గతేడాది బకాయిలు చెల్లించకపోవడంతో విముఖత చూపుతున్నారు. గతేడాది రైతులు ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యం, మొక్కజొన్న పంటలను దళారులకు విక్రయించి మోసపోవద్దని తహసీల్దార్, వ్యవసాయ శాఖ అధికారులు, డిసిఎంఎస్ బిఎం, ఎంబిఎం, అధికారులు సివిల్ సప్లయి అధికారులు, కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌లు రైతులను డిసిఎంఎస్‌లకు విక్రయించే విధంగా ప్రోత్సహించారని, కానీ తీరా బకాయిలు చెల్లించే విషయంలో అధికారులు మొఖం చాటేశారని బాధిత సన్న, చిన్నకారు రైతులు ఆందోళన చెందుతు న్నారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం, మొక్కజొన్న పంటలు విక్రయానికి ముందే బకాయిలు చెల్లిస్తే తిరిగి ఈ సీజన్ ప్రారంభంలో డిసిఎంఎస్‌ల ద్వారా ఆర్‌బికెలకు విక్రయిస్తామని, బకాయిలు చెల్లించని పోలంలో తమ పంటలను అయిన కాడికి తెగనమ్ము కుంటామని మండలంలోని ఎ కొండూరు, చీమలపాడు, కృష్ణారావు పాలెం, మాధవరం, ఎ కొండూరు తండా, కుమ్మరి కుంట్ల తండా, పోలిశెట్టిపాడు గ్రామాల్లోని ఆర్‌బికె బాధిత రైతులు పిపిసిలను హెచ్చరించారు. ఇకనైనా గతేడాది ఖరీఫ్ సీజన్‌లో బకాయిపడ్డ రవాణా హమాలీ చార్జీలు సుమారు రూ.55 లక్షలు చెల్లించి ఆదుకోవాలని సన్న, చిన్నకారు బాధిత రైతులు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.

# ఎమ్మెల్సీ చల్లా భగీరథరెడ్డి కన్నుమూత



**అవుకు, నవంబర్2, పభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యుడు చల్లా భగీరథరెడ్డి (46) హైదరాబాద్‌లోని ఏఐజీ హాస్పిటల్‌లో నిమోనియాకు చికిత్స పొందుతూ బుధవారం కన్నుముశారు. వివరాల్లోకి వెళితే ఎమ్మెల్సీ చల్లా భగీరథరెడ్డి గత మూడు రోజులనుంచి ఆరోగ్యం సరిగాలేకపోవడంతో వెంటిలేటర్ పైనే చికిత్స పొందుతూ కోలుకోలేక పరిస్థితి విషమించడంతో ఆయన బుధవారం కన్నుముశారు. ఆయన స్వగ్రామమైన కర్నూలు జిల్లా అవుకులో ఆయన అంత్య క్రియలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలియజేశారు.

# విజయవాడలో మసాజ్ సెంటర్లపై పోలీసుల దాడి

**విజయవాడ,నవంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగరంలో స్పా, మసాజ్, ఫిట్నెస్,ఏజింగ్ సెంటర్లు పేరిట అసాంఘిక కార్యకలపాలు విస్తృతంగా జరుగుతున్నాయి.థాయ్‌లాండ్,ఉత్తరాది రాష్ట్రాల నుంచి కొంత మంది యువతులను ఇక్కడకు రప్పించి వారితో మసాజ్ ముసుగులో వ్యభిచారం సాగిస్తున్నారనే ఆరోపణలు విస్తృతంగా వస్తున్నాయి.ఈ క్రమంలో పోలీసు యంత్రాంగం ఈ కేంద్రాలపై దృష్టిని కేంద్రీకరించారు. విజయవాడలో స్పా మసాజ్ ఫిట్నెస్ సెంటర్లపై పోలీసులు మెరుపు దాడుల నిర్వహిస్తున్నారు. పోలీసులు మొత్తం 131 సెంటర్లపై దాడి చేసి,వాటిలో వ్యభిచారం నిర్వహిస్తున్న 7 కేంద్రాలను గుర్తించారు. నిబంధనలు ఉల్లంఘించిన 97 సెంటర్లను మూసివేయించారు. 23 మందిని అరెస్ట్ చేశారు.పోలీసులు దాడులు నిర్వహించిన ఈసెంటర్లో అత్యాధికానికి లైసెన్స్‌లుగాని,జీఎస్టీ చెల్లింపులుగాని లేవు,ముందుగా వినియోగదారులకు మసాజ్ కేంద్రాలకు థాయ్‌లాండ్,కంబోడియా, నేపాల్ దేశాలనుంచి ఉత్తరాది,ఈశన్య రాష్ట్రాల నుంచి యువతులు రాగానే నిర్వహకులు సమాచారం అందిస్తారు.మాములు రోజుల్లో ఈ కేంద్రాల్లో ఎవ్వరు ఉండరు. ఇటీవల అన్ని రోజులుల్లో ఈ కేంద్రాలు రద్దీగా ఉండటంతోను,స్థానికులు అందించిన సమాచారం మేరకు పోలీసులు దాడులు నిర్వహించారు.పలువురుపై కేసులు నమోదు చేసారు.పోలీసు దాడు విస్తృతంకావడంతో ఏజింగ్,స్పా,మసాజ్ సెంటర్లును పలువురు మూసేసారు.పట్టుబడిన వారి కేంద్రాలను పోలీసులు సీజ్ చేసినట్లు సమాచారం.

# తిరుమలలో వాన

## పెరిగిన చలి

**తిరుమల, నవంబరు 2, ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లోని ఏడుకొండలపై గత కొద్ది రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో వాతావర ణంలో భారీగా మార్పు వచ్చింది. మారిన వాతా వరణంలో సాయంత్రం 3గంటలకే చలిగాలులు వీస్తున్నాయి. కొండపై పొంగమంచు అలముకుంది. కొండపై గదుల్లోంచి భక్తులు బయటకు రావడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు గదులకే పరిమితమయ్యారు.

# 2023 టిటిడి క్యాలెండర్లు విడుదల



## అందుబాటులో ఆకర్షణీయ డైరీలు

### ఇంటివద్ద నుండే బుక్‌చేసుకునే సదుపాయం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రపంచంలోని హిందూ భక్తులు తమ ఇళ్లల్లో ఇష్టదైవం ఏడుకొండల వేంకటేశ్వర స్వామి ప్రతిమలతో రూపొందిన నూతన సంవత్సర క్యాలెండర్లు, డైరీలు కలిగిఉంటే దేవుడు ఇంట్లో కొలువైనట్లు విశ్వాసం వ్యక్తంచేస్తుంటారు. అంతటిప్రాధాన్యత, ప్రాచుర్యం పొందిన ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం క్యాలెండర్లు, డైరీలను ప్రతిఏడాదికేడాది నూతన హంగులతో రూపొందించి భక్తులకు అందుబాటులో ఉంచుతారు. 2023 నూతనసంవత్సరానికి సంబంధించిన టిటిడి క్యాలెండర్లు, డైరీలను ఇప్పటికే విడుదల చేసింది. ఈఏడాది వీటిని కొనుగోలుచేయడానికి తిరుమల, తిరుపతితోబాటు దేశ వ్యాప్తంగా ఉన్న టిటిడి సమాచార కేంద్రాల్లో, పుస్తక విక్రయశాలల్లో సిద్దంగా ఉన్నాయి. దేశవిదేశాల్లోని భక్తులు వీటికోసం పుణ్యక్షేత్రం తిరుమల, తిరుపతికేగాక మరి ఎక్కడకు వెళ్లవలసిన అవసరం లేకుండా ఇంటి వద్ద నుంచే బుక్‌చేసుకునే వీలుకల్పించారు. సహజంగానే ప్రతి ఏడాది టిటిడి ముద్రించే వీటికి భారీడిమాండ్ ఉంటుంది. గతంలో కొన్ని ప్రైవేట్ కొరియర్స్ సంస్థలు, తపాలశాఖ వీటిని దేశ విదేశాల్లో ఉన్న భక్తులకు దూరాన్ని బట్టి ఛార్జీ వసూలుచేసేవారు. ఈ ఏడాది టిటిడి తమ సొంత వెబ్‌సైట్‌లోనే క్యాలెండర్లు డైరీలు ఆన్‌లైన్‌లో బుక్‌చేసుకునే వీలుకల్పించింది. ఈనెల నుంచే ఆన్‌లైన్‌లో వీటిని సులభంగా పొందడానికి అవకాశం కల్పించారు.

టిటిడి అధికారిక వెబ్‌సైట్‌లోకి "తిరుపతిబాలాజీ.ఎపి.జివోవి.ఇన్"ద్వారా లాగిన్ అయిన తరువాత భక్తులకు కావలసిన వాటిని బుక్ చేసుకోవాలి. వెబ్‌సైట్‌లో కుడివైపు చివరలో ఉన్న పబ్లికేషన్స్ ఓపన్ చేయాలి. ఓపన్ చేసి ఎక్కడకు ఏవేవి బుక్ చేసుకుంటారనే సమాచారం టైప్‌చేయాలి. భక్తులు తమ చిరునామాను బుక్‌చేసిన తరువాత పేమెంట్ ఆప్షన్‌మ వస్తుంది. అక్కడ కార్డ్, ఆన్‌లైన్, యుపిఐ పేమెంట్ల ద్వారా నచ్చిన వాటిని బుక్‌చేసుకోవచ్చు. 2023 ఏడాది నూతన సంవత్సరం 12 పేజీల రంగుల శ్రీవారి క్యాలెండర్ 130 రూపాయలు, శ్రీవేంకటేశ్వరస్వామివారు ఉన్న నిలువెత్తు సింగిల్ క్యాలెండర్ 20 రూపాయలు, శ్రీవారుపద్మావతి అమ్మవారు ఉన్న క్యాలండర్ 15 రూపాయలు, పెద్దడైరీ 150 రూపాయలు, చిన్నడైరీ 120 రూపాయలు, టేబుల్ క్యాలెండర్ 75రూపాయ లుగా నిర్ణయించారు. వీటిని ఆన్‌లైన్‌లో బుక్‌చేసుకుని ఇంటివద్దకే తెప్పించుకునే భక్తులకు అదనపు ఛార్జీలు వసూలుచేస్తారు. ఈ ఏడాది రానున్న నూతన ఆంగ్ల సంవత్సరానికి సంబంధించి పెద్దమొత్తంలోనే ముద్రించారు. ఇప్పటికే వీటి అమ్మకాలు భక్తుల నుంచి అనూహ్యస్పందన ఉందని టిటిడి పేర్కొంది.

# జెడ్పీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీచేసిన కలెక్టర్



**నరసాపురం (చింతలపూడి), నవంబర్ 2, ప్రభాతవార్త :** ఏలూరు జిల్లాకలెక్టర్ వై. ప్రసన్న వెంకటేష్ చింతలపూడిలోని ప్రభుత్వ పాఠశాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీచేసారు. స్థానిక సుబ్బరాజు జిల్లాపరిషత్ హైస్కూల్లో నాడు-నేడు పనులను ఆయన పరిశీలించారు. మధ్నాహ్న భోజన పథకాన్ని ఏ విధంగా అమలుచేస్తున్నది చూసారు.

ఎన్.సి.డి. ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ మానస పిల్ల లకు పెడుతున్న ఆహారాన్ని రుచిచూసి సలహాలిచ్చారు. నాడు- నేడు కార్యక్రమంల దాదాపు రెండు కోట్ల రూపాయలతో జరుగుతున్న అదనపు తరగతి గదులను కలెక్టర్ పర్యవేక్షించారు.ఈ పనులను సక్రమంగా జరుగుతున్నది లేనిది ప్రధానో పాధ్యాయులు మండల విద్యాశాఖాధికా రులు తరచుగా పరిశీలించాలన్నారు. విద్యార్థులతో పాఠ్యాం శాలపై ఆయన మాట్లాడారు. ఆర్‌వో వాటర్ ప్లాంట్‌ను వెంటనే బాగుచేయించమన్నారు. గ్రామంలోనే సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసారు. వివిధ రిజిస్ట్రరులను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేసారు. నూజివీడు సబ్‌కలెక్టర్ రాజేంద్రన్, తహశీల్దార్ ప్రమద్వల, ఎంపిడివో మణికుమారి, ఎం.ఇ.వో జి. రామారావు, హెచ్‌ఎం మహేష్ తదితరులు పాల్గొన్నారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

తెలుగు గంగ ప్రాజెక్ట్, నెల్లూరు వారి కార్యాలయము, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

ఆర్సీ.డి1/134/2022 ఫారం నెం.7 తేది : 25.10.2022

(2013 సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 25, సబ్ రూల్ (1) ననుసరించి)

రూఢి ప్రకటన

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన రాపూరు గ్రామము, రాపూరు మండలము, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా భూములను మరియు వాటి విస్తీర్ణములను ప్రజా ప్రయోజనములకై అనగా రాపూరు నుండి పెంచలకొన అప్ టు సైదాదులపల్లి రోడ్డు జంక్షన్ నుండి కి.మీ. 0.000 వరకు కి.మీ.5.715 నిర్మాణము కొరకు ఎ.0.49 సెంట్లు భూమి కావలెనని శ్రీ ప్రత్యేక కలెక్టర్, తెలుగు గంగ ప్రాజెక్ట్, నెల్లూరు వారు భావించినందున, 2013 సంవత్సరం 30వ చట్టంలోని 15 వ విభాగంననుసరించి సంబంధిత వ్యక్తుల నుండి వచ్చిన అభ్యంతరములను విచారణ జరిపిన పిమ్మట శ్రీ ప్రత్యేక కలెక్టర్,తెలుగు గంగ ప్రాజెక్ట్,నెల్లూరు వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూములను ప్రజా ప్రయోజనము నిమిత్తము భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. ఈ క్రింది రూఢి ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19 (1) విభాగంననుసరించి చేయబడినది.

రూఢి ప్రకటన

శ్రీయుత ప్రత్యేక కలెక్టర్, తెలుగు గంగ ప్రాజెక్ట్, నెల్లూరు వారు 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19 (1) విభాగంననుసరించిన ఈ దిగువ ఉదహరించిన షెడ్యూలు దాఖలా భూములు మరియు సుమారుగా వాటి విస్తీర్ణంలను ప్రజా ప్రయోజనమునకై అనగా రాపూరు నుండి పెంచలకొన అప్ టు సైదాదులపల్లి రోడ్డు జంక్షన్ నుండి కి.మీ. 0.000 వరకు కి.మీ.5.715 నిర్మాణము కొరకు వరకు అవసరమైనవని ఇందుములముగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూలు

జిల్లా: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు మండలం: రాపూరు గ్రామం: రాపూరు

| క్రమ సంఖ్య | సర్వే నెం./ సబ్ డి.నెం. | మొత్తము విస్తీర్ణం (ఎ.సెం.) | భూ సేకరణ క్రింద విస్తీర్ణం | తరగతి | సంబంధిత అసామి పేరు - చిరునామా | సరిహద్దులు ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | చెట్లు, కట్టడములు, పంట వివరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 978/2 | 2.90 | 0.45 | పట్టా | యానాం సుజాత | 978-1 | 979 | 968 | 979 | |
| 2 | 979/1 | 4.88 | 0.04 | మెట్ట | భర్త తేజోనిధి | 978-2 | 979-2 | 967 | 980 980 | |
| | మొత్తం | | 0.49 | | | | | | | |

ఈ భూముల ప్లాను శ్రీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే.), తెలుగు గంగ ప్రాజెక్ట్, రాపూరు ఎట్ నెల్లూరు వారి కార్యాలయములో ఉంచడమైనది. దానిని ఈ కార్యాలయపు పనివేళలలో ఏ సమయంలోనైనా తనిఖీ చేసుకోవచ్చును. ఈ భూ సేకరణ వలన నిర్వాసితులయిన వారు ఎవ్వరును లేరు.

బొగ్గు గనులు, ఇనుప రాయి, పలక రాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలోగాని లేదా ఒక ప్రత్యేక భాగములో గాని ఉంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణము కొరకు అవసరమైన భుభాగమును మాత్రమే త్రవ్వుట తొలగించుట గాని చేయవలెను.

సం/- యం.వి.సుధాకర్, యం.ఎ., బి.ఇడి.

ప్రత్యేక కలెక్టర్ (భూ.సే.), తెలుగు గంగ ప్రాజెక్ట్, రాపూరు ఎట్ నెల్లూరు,

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.



BAJAJ FINSERV

బంగారు వస్తువులు వేలం కోసం దిన పత్రిక ప్రకటన

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యూవెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యూవెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న క్యూ కోడ్ స్కాన్ చేయాలి;

(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలుషరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;

(c) నియమాలు&షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;

(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు

(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యూవెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్‌కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

అక్కయ్యపాలెం జివిఎల్ (17-11-22): PI90GOL3074431, 3078681, 3091988, 3078496, 30786022, 3146594, 3078749, 3104654, 3142303, 3074344, 3142246, 3131710, 3146680 అమలాపురం (17-11-22): P5T2GOL3051562, 3067408, 3138488, 3051424, 3114526, 3163949, 3163375, 3124022, 3120866, 3073993 అనకపల్లి (17-11-22): P570GOL3169449, 3132860, 3169383 అనంతపూర్ (17-11-22): P567GOL3158705 చీరాల (17-11-22): P6R9GOL3078917, 3054011, 3091157, 3115828, 3091787, 3107815 కడప (18-11-22): P583GOL3154570 దాబా గార్డెన్స్ జివిఎల్ (18-11-22): PI55GOL3157928 ధర్మవరం (18-11-22): P6Z7GOL3168462 ద్వారకానగర్ జివిఎల్ (18-11-22): PI52GOL3079692, 3088628, 3147615, 3066805, 3132517, 3139196, 3079780, 3117171 ఏలూరు (18-11-22): P566GOL3094256, 3048287, 3159353, 3112470, 3112529, 3102817, 3100387, 3066333, 3074451, 3054461, 3116327, 3048455, 3121801, 3110450, 3077682, 3068680, 3112549 గిద్దలూరు (18-11-22): PU35GOL3158818, 3089254, 3089240, 3056597, 3052377, 3126523, 3141187, 3168518, 3114549 గుడివాడ (18-11-22): P563GOL3146184, 3106707, 3048787, 3126751, 3094447 గూడూరు (18-11-22): P5N7GOL3049130 గుంటూరు (18-11-22): P443GOL3064261, 3063191, 3071444, 3122830, 3053831, 3053740, 3071648, 3053420, 3086262, 3064410, 3071505, 3071557, 3064312, 3064065, 3064466, 3169645, 3049308, 3062163, 3053791, 3169777, 3168771, 3062259, 3053927, 3053636, 3071773 హెచ్‌బి కాలనీ జివిఎల్ (19-11-22): PI58GOL3086037, 3168163, 3152420 హిందూపూర్ (19-11-22): P4J6GOL3076088, 3048376, 3049871, 3119834, 3049825 జంగారెడ్డిగూడెం (19-11-22): PU29GOL3100249, 3122885, 3134094, 3142803, 3163966, 3103027, 3066426 కాకినాడ (19-11-22): P469GOL3105630, 3096786, 3105573, 3095375, 3095410, 3127900, 3095297, 3095432 కంచర పాలెం జివిఎల్ (19-11-22): PI54GOL3063527, 3147617, 3100055, 3097038, 3167468, 3147538, 3063367, 3150297, 3167354, 3063465, 3147186, 3049951, 3096912, 3164623, 3167419 కాశీబుగ్గ (21-11-22): P6X9GOL3064033, 3102719, 3102837, 3069271, 3107810, 3163330, 3163233 కావలి (21-11-22): P6L6GOL3083891 కొత్తపేట గుంటూరు (21-11-22): P73FGOL3094841, 3062147, 3125704, 3138346, 3094969, 3157189, 3157249, 3157153, 3157647, 3164114 కూర్మన్నపాలెం జివిఎల్ (21-11-22): PI57GOL3100321, 3114592, 3096041, 3143046, 3163102, 3152641, 3147400, 3136213, 3101153, 3123694, 3091008, 3105211, 3147698, 3062320, 3106497, 3147637 కర్నూల్ (21-11-22): P482GOL3052530, 3090270, 3133348, 3162779, 3090291, 3076094, 3131861, 3064724, 3109645, 3064653, 3162872, 3128800 మచిలీపట్నం (21-11-22): P5L7GOL3072949, 3083702, 3061896 మదనపల్లె (21-11-22): P6Q8GOL3059137, 3058758, 3059236, 3059218, 3059290, 3125554, 3058363, 3059333, 3057306, 3058792, 3059318, 3059250 మధురవాడ జివిఎల్ (21-11-22): PI93GOL3046022, 3046650, 3169976, 3058954, 3058910, 3133127, 3128838, 3058942, 3046592 మార్కాపూర్ (22-11-22): PW03GOL3162728 ముర్రిపాలెం జివిఎల్ (22-11-22): PI94GOL3054585, 3046861, 3064416 నంద్యాల్ (22-11-22): P4J5GOL3053118, 3076454, 3159408, 3159335, 3109531, 3076549, 3053223, 3159483 నరసారావుపేట (22-11-22): P6W7GOL3050503, 3089903, 3114416, 3114502, 3076815, 3050423 నెల్లూర్ (23-11-22): P468GOL3084453, 3058824, 3090596, 3090505, 3058927, 3058803, 3152562, 3090555, 3090541, 3090479, 3146182, 3127058, 3116663, 3138638, 3138657, 3138663, 3164462, 3068577, 3090592, 3068613, 3122792, 3120107, 3101606, 3163052, 3058901, 3068522, 3090616 నెల్లూర్ జివిఎల్ (23-11-22): PI9IGOL3114771, 3123016, 3133987, 3134110, 3134153, 3079012, 3046819, 3045934, 3123838, 3138958, 3138668, 3141283, 3128714, 3123990, 3141342, 3154959, 3124044, 3046845, 3126628, 3052910, 3049083, 3123614, 3049258, 3133913, 3164925, 3138648, 3133867, 3058966 కొత్త గాజువాక జివిఎల్ (23-11-22): PI53GOL3162105 పాత గాజువాక జివిఎల్ (23-11-22): PB47GOL3106495, 3047862, 3066680, 3168109, 3062903, 3066611, 3128808, 3053442, 3153819, 3150250, 3123698, 3170040, 3095370, 3095437, 3053222, 3053310, 3123282, 3062980 ఒంగోలు (23-11-22): P564GOL3088993, 3073572, 3073632 పల్నాడు (23-11-22): PU32GOL3051126 పెద్ద వాల్తేర్ జివిఎల్ (23-11-22): PI56GOL3078757, 3089428, 3112148, 3159687, 3133904, 3062407, 3143982, 3154236 పెందుర్తి జివిఎల్ (24-11-22): PI92GOL3140997, 3072049, 3090284, 3134871, 3062133, 3131210, 3092417, 3162268, 3123643, 3117598, 3138630, 3169650, 3112067, 3134745, 3134651, 3168829, 3072136, 3165281, 3111693, 3086103, 3143674, 3107278, 3138309, 3134701, 3137783, 3107190, 3046843, 3100844, 3053150, 3164422, 3068879, 3143945, 3145852 పేరేరు (24-11-22): P6U9GOL3072928, 3146669, 3078224, 3062243, 3062357 రైల్వే కోడూరు (24-11-22): PW04GOL3153809, 3053874, 3153698, 3131993, 3097323, 3049222, 3153052, 3152954, 3125609, 3157116 రాజమండ్రి (24-11-22): P467GOL3121946, 3132329, 3115270 రాజాం (24-11-22): PU36GOL3049270, 3097116, 3169397, 3096994, 3048945 రాజంపేట (24-11-22): PT66GOL3110742 రాయచోటి (24-11-22): P6Y3GOL3112220, 3057422, 3084731, 3116250, 3068042, 3112316, 3121375, 3138168, 3097597, 3169705, 3127758, 3138111, 3094441, 3097570, 3163684, 3147946, 3068773, 3163585, 3078657, 3063671, 3104711, 3112266, 3163777 శ్రీకాకుళం (25-11-22): P525GOL3114496, 3137373, 3136378 శ్రీకాళహస్తి (25-11-22): PX96GOL3143720, 3125660, 3102118, 3120098, 3120145, 3084728, 3047812, 3138406, 3138503, 3138328, 3138492, 3084809 శృంగవరపు కోట (25-11-22): P25WGOL3076545, 3102126, 3106317, 3091083 సూళ్లూరుపేట (25-11-22): PT47GOL3069156, 3096881, 3055063, 3106283, 3159288, 3079471, 3052595, 3167198 తాడిపత్రి (25-11-22): P6F5GOL3130936, 3053550, 3101567, 3101578, 3115020, 3114867, 3114984, 3105218, 3111461, 3048578, 3104956, 3105192, 3094907, 3061972 తణుకు (25-11-22): P6I4GOL3100903, 3115501, 3157161, 3157594, 3158458, 3085844 తెనాలి (25-11-22): P5L0GOL3142761 తిరుపతి (25-11-22): P442GOL3077418, 3048959, 3146433, 3153672, 3153924, 3049099 తుని (25-11-22): P6I3GOL3159546, 3068670, 3163239, 3072952, 3127518, 3159326, 3114415, 3159082, 3159199, 3159269, 3159383, 3159665, 3068190, 3114603, 3092561, 3079152, 3092625, 3051086 విజయవాడ (26-11-22): P409GOL3101999, 3097446, 3076811, 3097407, 3095640, 3159366, 3071826, 3097288, 3076932, 3086385, 3097189, 3152872, 3141768, 3162753, 3136569, 3128372, 3092492, 3068715, 3107390, 3069913, 3168337, 3089649, 3097346, 3086354, 3168316 విజయవాడ అడిషనల్ (26-11-22): PA76GOL3169461, 3099607, 3099648 వైజాగ్ (26-11-22): P408GOL3122356, 3072380, 3146335, 3122360, 3132008, 3102794, 3102988, 3159061, 3122258, 3147102, 3122271, 3164326, 3134292, 3126163, 3159136, 3159088, 3128094, 3162100, 3169885, 3123898, 3128155, 3162911, 3163005, 3131957, 3065035, 3071447, 3134328, 3127674, 3155101, 3159162, 3049981, 3071418 వైజాగ్ గోపాలపట్నం జివిఎల్ (26-11-22): PB91GOL3074285, 3122840, 3146052, 3147936, 3055359, 3162666 విజయనగరం (26-11-22): P470GOL3107131, 3064746, 3064285, 3063780, 3092580, 3124352, 3116035, 3148249, 3090472, 3159255, 3101858, 3123849, 3148310, 3064203, 3092398

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

నీకు తెలిసిన వాటిని మరచిపోవడమే కొన్నిసార్లు మేలు.

-బాల్జాక్

# కాటేస్తున్న కల్తీ పాలు!

దేశంలో కల్తీ రానురాను అదుపు తప్పిపోతున్నది. ఇదీఅదీ అని తేడాలేకుండా మొత్తం కల్తీమయంగా మారిపోతున్నది.


అన్నింటికంటే ప్రధానంగా పౌష్టికాహారంగా, వయసుతో ప్రమేయం లేకుండా పసిపిల్లల నుండి వృద్ధుల వరకు సేవించే పాలల్లో కల్తీ అత్యంత ప్రమాదకరంగా మారుతున్నది. మనిషి మనుగడనే ప్రశ్నార్థకం చేసే సూచనలు కన్పిస్తున్నాయి. ఇంత ప్రమాదకరంగా మారుతున్నా, పొగమంచులా అంతటా వ్యాపిస్తున్నా, అడిగేవారు, అడ్డగించేవారు కరవైపోయారు. సహజంగా పాలకల్తీ వేసవికాలంలో పెరిగిపోతుంది. పాల దిగుబడి తగ్గడంతో వినియోగానికి తగ్గట్టుగా పాలసేకరణ జరగకపోవడం వల్ల ఆ లోటును భర్తీ చేసేందుకు కల్తీపాలను తయారు చేస్తుంటారు. కానీ ఈసారి వర్షాకాలంలోనే ఈ కల్తీ విపరీతంగా పెరిగినట్లు సమాచారం. గతంలో ఎన్నడూ లేనివిధంగా పశువుల్లో లంపీ చర్మవ్యాధి విస్తరిస్తుండడంతో పాల ఉత్పత్తులు గణనీయంగా పడిపోయాయి. ఇప్పటివరకు ఈ వ్యాధితో దేశవ్యాప్తంగా దాదాపు పది, పదిహేనువేల పశువులు మరణించినట్లు చెప్తున్నారు. మరెన్నో లక్షలాది పశువులకు ఈ వ్యాధిసోకింది. కొన్ని రకాల ఈగలు, దోమల్లాంటి కీటకాల ద్వారా వ్యాపిస్తుందని డాక్టర్లు చెప్తున్నారు. వాస్తవంగాఈ వైరల్ ఇన్ఫెక్షన్ పశ్చిమాసియా, ఐరోపాల్లో వ్యాప్తి చెంది ఆ తర్వాత ప్రపంచమంతా విస్తరిస్తున్నది. మూడేళ్ల క్రితమే బంగ్లాదేశ్‌లో ఈ వ్యాధిని గుర్తించారు. ఆ తర్వాత మన దేశానికి సంబంధించి పశ్చిమబెంగాల్, ఒడిశాలో బయటపడింది. ఈ యేడాది ఉత్తరాది రాష్ట్రాలతోపాటు అండమాన్ నికోబార్ లాంటి దీవుల్లో కేసులు నమోదు అవుతున్నాయి. ఇప్పటివరకు ఈ వ్యాధి దాదాపు మూడు లక్షల పశువులకుపైగా విస్తరించిందని అధికార గణాంకాలు వెల్లడిస్తున్నాయి. లెక్కల్లోకి రాని కేసులు రెండు, మూడు రెట్లుఎక్కువ ఉండవచ్చునని అంచనా. మరణాల సంఖ్య తక్కువగానే ఉన్నా పాలదిగుబడి మాత్రం బాగా తగ్గిపోతున్నది. పదిలీటర్ల పాలు ఇచ్చే పశువులు ఈ వ్యాధి సోకితే నాలుగోవంతు కూడా ఇవ్వలేకపోతున్నాయి. వ్యాధి వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో వ్యాక్సినేషన్ ప్రక్రియ యుద్ధప్రాతిపదికమీద చేపట్టాల్సిన అవసరం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అయితే వ్యాధిసోకిన పశువులు, స్థానికంగా లభ్యమయ్యే మందులతో కొంత మేరకు కోలుకుంటున్నాయి. అయినా కొన్ని నెలలపాటు పూర్తిగా ఆరోగ్యవంతంగా తయారు కాలేకపోతున్నాయి. రైతుల్లో ఈవ్యాధి నివారణకు తీసుకోవాల్సిన చర్యల గూర్చి అవగాహన పెంచాల్సిన అవసరం ఉంది. ఇప్పుడిప్పుడే దక్షిణాది రాష్ట్రాలకు కూడా ఈవ్యాధి వ్యాపిస్తున్నది. తెలుగు రాష్ట్రాల్లోకి ప్రవేశించింది. ఆరోగ్యంగా ఉన్న పశువులకు టీకాలు వేయించాలని, వ్యాధి సోకిన పశువులను వేరుగా ఉంచాలని పశువైద్యులు చెప్తున్నా రైతులు అంతగా పాటించడం లేదు. వ్యవసాయ అనుబంధ పరిశ్రమగా పాడిపరిశ్రమ భారతదేశంలో ఎంతగానో అభివృద్ధిచెందింది. పశుగణన లెక్కల ప్రకారం దాదాపు ఇరవైకోట్ల వరకు పశుసంపద ఉంది. గ్రామీణ భారతంలో మధ్య, చిన్నరైతులకు పశువుల ద్వారానే ఆదాయం లభిస్తున్నది. దేశ ఆర్థికవ్యవస్థలో కూడా పశుసంపద ముఖ్యపాత్ర పోషిస్తున్నది. బీమాసౌకర్యం ఉన్నా అంతగా అవగాహన లేకపోవడంతో అధికశాతం రైతులకు పెద్దగా ఉపయోగపడడం లేదు. ఆ దిశగా రైతులలో అవగాహన పెంచి ప్రోత్సహించాలి. ప్రభుత్వాలే అందుకు అవసరమైన ప్రిమియాన్ని చెల్లించే ఏర్పాటు చేయాలి. గ్రామీణ ఆర్థిక రంగానికి ఊతమిస్తున్న పాడిపరిశ్రమ రంగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. అలాగే ఈ వ్యాధులద్వారా పాల దిగుబడి తగ్గుతున్నదనేది వాస్తవం. ఇదే సమయంలో రోజురోజుకు పాలవినియోగం పెరిగిపోతున్నది. ఈ వ్యత్యాసాన్ని పూడ్చుకునేందుకు కొందరు దళారులు కల్తీకి పాల్పడుతున్నారు. విచ్చలవిడిగా కల్తీపాల అమ్మకాలు జరుగుతున్నాయి. దేశవ్యాప్తంగా విచ్చలవిడిగా సాగుతున్న పాలకల్తీ ప్రజారోగ్యానికి సవాల్‌గా పరిణమిస్తున్నది. ప్రపంచ పాలవ్యాపారాన్ని శాసించే న్యూజిలాండ్ దేశపు ముఖ్యమైన కంపెనీ విక్రయించేపాలపొడిలో గతంలో ఒకసారి డైసిన్‌మైండ్ (డిసిడి) అనే రసాయనం కన్పించడంతో నివ్వెరపోయారు. ఆదేశ ప్రభుత్వం ఆఘమేఘాలపై యుద్ధప్రాతికన నష్టనివారణచర్యలు తీసుకొని కొంతమేరకు నియంత్రించగలిగింది. భారతదేశంతోసహా ప్రపంచవ్యాప్తంగా పాలకల్తీ ప్రమాదకర స్థాయికి చేరుకున్నదనే చెప్పొచ్చు. ఈ విషయంలో ఎన్నోసందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకోవాల్సిన పరిస్థితులు వచ్చాయి. దేశంలో అమ్ముతున్న పాలల్లో అరవైశాతంపైగా సురక్షితం కాదని, ఆహార భద్రత ప్రమాణాలసంస్థ గతంలో వెల్లడించింది. ఈ దురాఘాతలను నిలువరించడంలో విఫలమవుతున్న అధికారులపై ఎలాంటి క్రమశిక్షణా చర్యలు తీసుకుంటున్నారంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ప్రశ్నించిన సందర్భాలు కూడా ఉన్నాయి. పాల వినియోగం అంతకంతకు పెరుగుతుంటే మరొక పక్క ఉత్పత్తులు తగ్గిపోతున్నాయి. దాదాపు ముప్పైశాతం లోటు కన్పిస్తున్నట్లు చెప్తున్నారు. దీనినిఅధిగమించేందుకే కల్తీ జరుగుతున్నది. కృత్రిమ రసాయనికాలతో సింథటిక్ పాలను తయారు చేస్తున్నారు. హోటళ్లలో విక్రయించే పన్నీర్ బటర్ మసాలా వంటి కూరల్లో సింథటిక్ పాలనే అధికంగా వాడుతున్నట్లు బయటపడింది. తెలుగు రాష్ట్రాల్లో కూడా ఎన్నోసార్లు కల్తీ చేస్తున్న పాలవ్యాపారులు పట్టుబడ్డారు. పాల ఉత్పత్తిని పెంచేందుకు పాలకులు ప్రవేశపెడుతున్న పథకాలు ఆశించిన మేరకు ప్రయోజనాలు ఇవ్వలేకపోతున్నాయి. కల్తీపాలను నిరోధించేందుకు పాలకులు పటిష్టమైన చర్యలు చేపట్టాల్సిన తరుణమిది.

పరమతాలను గౌరవించని మనిషి తన మతానికి అపచారం చేసినవాడవుతాడు.




ఇందిరాగాంధీ

బలహీనుడి మనస్సు మైక్రోస్కోప్ వంటిది. అది చిన్న వాటిని పెద్దది చేస్తుంది. కాని పెద్ద వాటిని స్వీకరించలేదు.



చెస్టర్ ఫీల్డ్

# ప్రజావాక్కు



## మరీ ఇంత నిర్లక్ష్యమా?

గుజరాత్ రాష్ట్రంలో మోర్బీ పట్టణంలోని మచ్చూ నదిపై ఉన్న పురాతన వేలాడే రోప్ వంతెన కూలి 141 మంది ప్రాణాలు కోల్పోవడం, అనేక మంది గాయపడడం అత్యంత బాధాకరం. ఈ దుర్ఘటనకు మూలకారణం ఏమైనప్పటికీ మానవ తప్పిదం స్పష్టంగా కనిపిస్తుంది. మరమ్మతులుకోసం ఏడు నెలలపాటు మూసేసిన వంతెనను వారంరోజులకిందటే తిరిగి ప్రారంభించారు. దీపావళిపండుగ సందర్భంగా పెరిగేపర్యాటకుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని ఎందుకు జాగ్రత్తలు తీసుకోలేదు. 100మంది మాత్రమే పరిమితి ఉన్న వంతెనపైకి 500 మంది వరకు ఏవిధంగా అనుమతించారు. బాధ్యతారాహితంగా వ్యవహరించిన అధికారులు వంతెన నిర్వహణ ప్రైవేట్ కంపెనీ ప్రతినిధులపై చర్యలుతీసుకోవాలి. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి.

-భావన నరేష్‌చంద్ర, కోనసీమ జిల్లా

## ధర్మానకు తగదు!

రాష్ట్ర రాజధానిపై రాష్ట్ర హైకోర్టు అమరావతే రాష్ట్ర రాజధాని అని ఇప్పటికే విస్పష్ట తీర్పు ఇవ్వడం జరిగింది. ఇదే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లడం, అక్కడ వివాదం విచారణ దశలోఉంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర సీనియర్ మంత్రి ధర్మాన ప్రసాదరావు విశాఖేరాష్ట్రరాజధాని అని ప్రకటన చేయడం కోర్టు ధిక్కరణ, ప్రజలను పక్కదారి పట్టించే కుయుక్తి తప్పితే మరొకటికాదు. అసలు మంత్రుల ప్రేలాపనలకు ప్రజల నుంచి సానుకూల స్పందన లేదు. మంత్రులు తమ వైఫల్యాల నుంచిప్రజలదృష్టినిమళ్లించడానికి మంత్రి మెప్పుకోసం చేస్తున్న విఫలయత్నం అని సామాన్యుడికి సైతం అవగతమవుతున్నది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## టిడ్కో ఇళ్లు అందని ద్రాక్షేనా?

తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పేదలకు అత్యాధునిక సదుపాయాలు, సాంకేతిక పరిజ్ఞానంతో సుమారు ఎనిమిది లక్షల టిడ్కోఇళ్లు నిర్మించి, పట్టాలు అందించగా సామూహిక గృహప్రవేశాలూ చేశారు. అక్కడక్కడా కొంత మేర విద్యుత్ సౌకర్యం, రహదారులు మురుగు కాలువలు నిర్మిస్తున్నసమయంలో ఎన్నికల కోడ్ మూలంగా, అనంతరం అధికారం చేపట్టిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం గత ప్రభుత్వ పథకాలతోపాటు టిడ్కో ఇళ్లనూ నిర్వీర్యం చేయడం మూలంగా అందని ద్రాక్షగా మిగిలాయి. కోట్లాది రూపాయలు చెల్లించిన లబ్ధిదారులుస్వగృహాలకు ఎప్పుడు మోక్షం లభిస్తుందా అనివేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు.

-యర్రమోతుధర్మరాజు, ధవళేశ్వరం

## ప్రపంచ దేశాలు ఏకం కావాలి

ఉక్రెయిన్ రష్యా యుద్ధాన్ని ప్రారంభించి ఎనిమిది మాసాలు దాటింది. ఉక్రెయిన్‌పై రష్యా ప్రయోగించిన సామదానభేద దండోపాయాలన్నీ విఫలమయ్యాయి. ఈ ఎనిమిది మాసాల్లో రష్యా అరవైవేల మంది సైనికులనుకోల్పోయి. ఉక్రెయిన్ రష్యాకంటే ఎన్నో రెట్లు కోల్పోగా, ఈ దేశం తిరిగి కోలుకునేందుకు కనీసం 50 సంవత్సరాలు పట్టవచ్చునని నిపుణులు అంచనా వేస్తున్నారు. పైగా ఇప్పుడు అణుయుద్ధానికి సన్నాహాలు ప్రారంభిస్తున్నాదన్న వార్తలుచూస్తుంటే ఆ దేశానికి యుద్ధకాంక్ష ఎంత బలీయంగా ఉందో ఇట్టే అర్థమవుతోంది. రష్యా ఈమధ్య ప్రారంభించిన సైనిక జరుపుతున్న విన్యాసాలు ఏక్షణమైనా అణుయుద్ధం తప్పదనే సంకేతాలు పంపుతున్నాయి. దీనిపట్ల అంతర్జాతీయభద్రతామండలితోపాటుఅన్నిదేశాలుఅప్రమత్తం కావాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## కుల నేతలను కట్టడి చేయాలి

ఇటీవలకాలంలో చాలామంది రాజకీయనాయకులు తమ మనుగడ కోసం కులంకార్డ్ వాడటం పరిపాటి అయింది. పదవి ఇస్తే ఆ ఇచ్చిన అధినేతకు భజన చేయడం తప్పితే తన కులంలోని పేదలనుపట్టించుకోరు. పదవిఇవ్వకపోతే తనకులానికిఅన్యాయం జరిగిందని ఇళ్లపై కప్పుల నుంచి గగ్గోలు పెడతారు. గతంలో కొందరు దుర్బుద్ధితో అధికారంలో ఉన్నవారిపై బురదజల్లడమే ఎజెండాగా పనిచేశారు. నాజాతికి అన్యాయం జరిగిందని గుండెలు బాదుకోవడం, శాంతిభద్రతల సమస్య సృష్టించడం కుల ద్వేషాలను పెంచడం వీరి ఎత్తుగడ. ఇప్పుడు తన కులానికి ఒరిగిందేమీ లేకపోయినా చప్పుడు చేయడం లేదు. ఇటువంటి వారిని ఆయా కులాల వారు ఓ కంట కనిపెట్టి ఉండాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## పాండవుల గుట్టను పట్టించుకోండి

జయశంకర్ భూపాలపల్లిజిల్లా రేగొండ మండలం నారాయణపురం రావులపల్లి శివారులోని ప్రకృతి రమణీయంగా ఉన్నపాండవులగుట్టలు చూపరులను కనువిందు చేస్తాయి. హన్మకొండ భూపాలపల్లి ప్రధాన రహదారికి సుమారు కిలోమీటర్ దూరంలో ఉన్నపాండవుల గుట్టలు ఆకర్షణీయంగా ఉండి గుట్టల మీద గుట్టలు పేర్చినట్లు అందరిని కట్టిపడేస్తూ నిత్యం పాండవుల గుట్టకు పర్యాటకులు వచ్చేలా అందరినీ మైమరింప చేస్తున్నాయి. పురాతనకాలంలో ఏర్పడినటువంటి ఈగుట్టలు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల పర్యవేక్షణ లేక నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్నాయి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

# ప్రజాస్వామ్యాన్నే ప్రశ్నార్థకం చేస్తున్న ఉపఎన్నికలు!

**మేడారం జాతర తర్వాత వనదేవతలు జనాన్ని వదలి వన ప్రవేశం చేసినట్లు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా మునుగోడులోనే నెలరోజుల పాటు తిష్టవేసి ఇంటింటికీ తిరిగి కాకమ్మ కబుర్లతోపాటు వరాలజల్లు కురిపించిన ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులంతా పోలింగ్ తేదీకి 48 గంటల ముందే వారివారి ప్రాంతాలకు తరలివెళ్లక తప్పదు. నవంబర్ మూడు పోలింగ్ తేదీన మునుగోడు శాసనసభకు జరగబోతున్న ఓటింగ్‌లో పాలుపంచుకోబోయే ఓటర్ల చైతన్యానికి, విజ్ఞతకు, కఠిన పరీక్ష ఎదురుకాబోతుంది. ఈ పరీక్షలో వారి చైతన్యం, విజ్ఞతే గెలవాలి. చివరకు గెలిచిన అభ్యర్థి ఆ గట్టున ఉంటాడో, ఈ గట్టున ఉంటాడో లేదా ఓ గట్టు నుండి గెలిచి ప్రజల కోసం మరో గట్టుకు చేరుతాడో కాని ప్రజలు మాత్రం మళ్లీ ఎన్నికలొచ్చే వరకు కష్టాల గట్టునే కాలం వెల్లబుచ్చాల్సి వస్తుందనే సత్యాన్ని గత అనుభవం తేల్చిచెప్తోంది.**



నీలం సంపత్

ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో జరిగిన దుబ్బాక, హుజూరాబాద్‌లతోపాటు మరో రెండు ఉప ఎన్నికలకు కొనసాగింపుగా గత నెల రోజుల నుండి మునుగోడు శాసనసభా నియోజకవర్గంలో కొనసాగిన ఉప ఎన్నికల ప్రచార ప్రక్రియను గమనించినప్పుడు ఎన్నికల నియమావళి అమలులో ఉండగానే ఈ రాష్ట్రంలోనే కాదు దేశ ఉప ఎన్నికల చరిత్రలో కనీవినీ ఎరుగని నియమాల ఉల్లంఘనల పర్వం ప్రజాస్వామ్యాన్ని పరిహసించిందని బుద్ధిజీవులనుకుంటున్నారు. నిజానికి ఈ ఉపఎన్నిక మునుగోడు ఓటర్లు కలలో కూడా కోరుకోని ఉప ఎన్నికయే. ఎన్నికల చరిత్రలోనే అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్వహిస్తున్న అత్యంత ఖరీదైన ఉపఎన్నిక. ఓ సంవత్సర కాల వ్యవధి మాత్రమే వున్న ఈ ఉపఎన్నిక కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమతమ బలాలను మోహరించి, సర్వశక్తులనూ ఒడ్డి ఈ ఉప ఎన్నిక పోరాటాన్ని గెలవాలనే ఏకైక సంకల్పంతో ఆత్మస్తుతి పరనిందల పర్వంతో ప్రజలను నమ్మించి ఎన్నికలలో తమకు అనుకూలంగా ఓటర్ల మాండేట్‌ని పొందటం కోసం ఇరువర్గాల పరస్పర ఆరోపణలతో వారి నిజస్వరూపాలు ప్రజల ముందు ఆవిష్కరింపబడ్డ విచిత్ర పరిస్థితి. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సాక్షిగా కోట్ల రూపాయల నోట్ల కట్టలు బయటపడుతుంటే మా ఎన్నికల వ్యయం 40 లక్షల లోపేనని అన్ని రాజకీయ పార్టీల నేతలు ఎన్నికల యంత్రాంగాన్ని అపహాస్యం చేసే వ్యాఖ్యలతో బుద్ధిజీవులే కాదు మొత్తం సమాజమే సిగ్గుపడే పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో తినడానికి తిండికి కరవైనా కూలినాలి డబ్బులతో పొట్ట గడుపుకుంటున్న మాకు, మా కుటుంబపెద్దలకూ, పిల్లలకూ మద్యాన్నీ, మటన్ చికన్‌లనూ పంపిణీ చేస్తూ మా కుటుంబ సభ్యులు వ్యసనపరులుగా మారి అనారోగ్యం పాలవడానికి కారకులవుతూ మా జీవనాన్ని విధ్వంసం చేస్తున్నారంటూ దిగువ మధ్య తరగతుల మహిళలు ఆవేదనకులోనైన దుస్థితి. నెల రోజుల వ్యవధిలోనే మునుగోడు నియోజకవర్గం పరిధిలో 30 కోట్లపై చిలుకు మద్యం అమ్మకాలు, ప్రతిరోజు 20వేల కిలోల చికెన్ అమ్మకాలే అందుకు సాక్షిగా అభివర్ణించక తప్పదు. పదేళ్ల పిల్లల నుండి పండు ముదుసలి వరకూ రోజూ తాగినోళ్లకూ తాగినంత మందు, తిన్నోళ్లకుతిన్నంత మటన్, చికన్‌తో ఆత్మీయ సమ్మేళనాలు అలాయ్, బలాయ్‌లు ఒక ఎత్తైతే 1500ల కోట్ల రూపాయల కేంద్ర నిధులతో మునుగోడుని అభివృద్ధి చేస్తామని కేంద్ర పాలకులు, గెలిపిస్తే గెలిపించిన 15 రోజుల్లోనే నియోజకవర్గ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని రాష్ట్ర పాలకులు గొంతెత్తి గోల చేస్తుంటే ఈ పని గత నాలుగేళ్ల నుండి రెండు ప్రభుత్వాలు ఎందుకు చేయలేకపోయాయో అర్థంకాక ప్రజలు తలలు పట్టుకుంటున్నారు. ఇది ట్రెయిలర్ మాత్రమే. అసలు సినిమా ప్రదర్శన ఇంకా మొదలే కాలేదు. ఓటుకు ముప్పైవేల రూపాయల పై చిలుకు ధర పలకవచ్చనే రూమార్లతోపాటు తులం బంగారం కూడా కానుకగా అందించబడవచ్చనే ప్రచారం కూడా సోషల్ మీడియాలో



వైరలౌవుతున్న వైనం దిగ్భ్రాంతిని గొలుపుతోంది. వెనుకటిలాగా ప్రజలు తమ అభిమాన రాజకీయ పార్టీల సమావేశాలకు, ఊరేగింపులకూ సొంత ఖర్చులతో సద్దికట్టుకునిపోయే రోజులు కావివి. అన్నిపార్టీల టోపీలు, కండువాలు, జెండాలతో వందల, వేలసంఖ్యలో జనాలు అద్దె వాహనాలలో ప్రచారానికి రావడానికి సిద్ధంగా ఉంటారు. అడిగినంత కూలీ తినడానికి బిర్యానీ పొట్లం, డిమాండ్‌ని బట్టి మందుబాటిల్. అన్ని రాజకీయ పార్టీల ఎన్నికల మీటింగ్‌లనూ, ర్యాలీలను విజయవంతం చేసేది వాళ్లే. ఇలాంటి కార్యక్రమాలను విజయవంతం చేయడానికి ఆయా రాజకీయపార్టీలు తమ కార్యకర్తలకు మోటార్ సైకిళ్లు, కార్ల లాంటి వాహనాల సదుపాయాలను కానుకలుగా సమకూర్చడం కొసమెరుపు. ఒక్కమాటలో చెప్పాలంటే గత నెలరోజులనుండి మునుగోడు ఓ భూతలస్వర్గమే. ఏరులై పారుతున్న ధన, మద్యం ప్రవాహం. కుల సంఘాల నాయకులకు మతపెద్దలకూ యువజన సంఘాల నాయకులకూ వారి వారి స్థాయిని బట్టి తాయిలాలు ముదుతూనే ఉన్నాయి. ఇక పార్టీలు మారే జంపింగ్ జపాంగ్‌లకు వారి గ్రామ, మండల, జిల్లా స్థాయినిబట్టి లక్షలలోనే ఊహించలేని ప్రత్యేక ప్యాకేజీలు, నియోజకవర్గ అభివృద్ధికే నిధుల సమస్య తప్ప ఈ ఉప ఎన్నికలలో ఓటర్లను ప్రలోభపెట్టడానికి మాత్రం రాజకీయ పార్టీలకు పుష్కలంగా నిధులు అందుబాటులో ఉండడం గమనార్హం. గ్రామానికో ఎమ్మెల్యే, యంపి, మండలానికో మంత్రి చొప్పున మొత్తం రాష్ట్ర అధికార పార్టీ నాయకులు, ప్రతినిధులంతా గత నెల రోజులుగా మునుగోడులోనే మోహరించి ఓటర్లపై ముప్పేట దాడి చేయడం తెలిసిందే. మరోవైపు కేంద్ర ప్రభుత్వంలో మంత్రులుగా కొనసాగుతున్న వారేకాక ఆ పార్టీ రాష్ట్ర, జాతీయ స్థాయి నేతలంతా గత నెల రోజులుగా మునుగోడులో మకాంవేసి ఎత్తులు, పై ఎత్తులతో ఎన్నికల ప్రచారక్రమంలో తలమునకలయ్యారు. మరోవైపు కోల్పోయిన తమ సీటును నిలబెట్టుకోవడం కోసం మేంచేస్తున్న పోరాటానికి మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులు మునుగోడుకు తరలి రావాలని రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు ఇచ్చిన పిలుపుకు స్పందనగా ప్రతిపక్ష పార్టీ నాయకులు సైతం మునుగోడులోనే తిష్ట వేయడాన్ని బట్టి ఈ ఉపఎన్నిక పోటీలో స్థానికుల కన్నా పరాయి ప్రాంతాల వారే ఎక్కువ పోటీ పడిన వైనం బాధాకరం. ఎన్నికల వ్యవస్థను కళ్లున్న కబోదిగా మార్చి వివిధ రూపాలలో ఎన్నికల తాయిలాలు, వందల కోట్ల రూపాయల ప్రలోభాలతో ఓటర్లను మభ్యపెట్టి, కులం పేరుతోనో, మతం పేరుతోనో వారి భావోద్వేగాలను రెచ్చగొట్టి ఎన్నికలలో గెలిచిన వారు ఆ తర్వాత ఓట్లేసి గెలిపించిన ప్రజలకు ఏం చేస్తారనే ప్రశ్నకు నాలుగేళ్లకాలంలో గతంలో గెలిచిన వారు ఏం చేసినారో వెనక్కి తిరిగి చూస్తే ఇట్టే తెలిసిపోతుంది. మేడారం జాతర తర్వాత వనదేవతలు జనాన్ని వదలి వన ప్రవేశం చేసినట్లు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా మునుగోడులోనే నెల రోజుల పాటు తిష్టవేసి ఇంటింటికీ తిరిగి కాకమ్మ కబుర్లతోపాటు వరాల జల్లు కురిపించిన ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులంతా పోలింగ్ తేదీకి 48 గంటల ముందే వారివారి ప్రాంతాలకు తరలి వెళ్లక తప్పదు. నవంబర్ మూడు పోలింగ్ తేదీన మునుగోడు శాసనసభకు జరగబోతున్న ఓటింగ్‌లో పాలుపంచుకోబోయే ఓటర్ల చైతన్యానికి, విజ్ఞతకు, కఠిన పరీక్ష ఎదురుకాబోతుంది. ఈ పరీక్షలో వారి చైతన్యం, విజ్ఞతే గెలవాలి. చివరకు గెలిచిన అభ్యర్థి ఆ గట్టున ఉంటాడో, ఈ గట్టున ఉంటాడో లేదా ఓ గట్టు నుండి గెలిచి ప్రజల కోసం మరో గట్టుకు చేరుతాడో కాని ప్రజలు మాత్రం మళ్లీ ఎన్నికలొచ్చే వరకు కష్టాల గట్టునే కాలం వెల్లబుచ్చాల్సి వస్తుందనే సత్యాన్ని గత అనుభవం తేల్చిచెప్తోంది. ●

# రష్యాతో మైత్రికి చైనా తహతహ

కనుమ ఎల్లారెడ్డి

ప్రారంభంలో రష్యా, చైనాలు మిత్రదేశాలుగా ఉండేవి. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో ఇవి రెండు శాశ్వత సభ్య దేశాలు. విశ్వంలో అమెరికా సూపర్‌పవర్‌గా ఉందని, అమెరికా ప్రాభవం చాలా వరకు తగ్గించాలని, చైనా అప్పట్లో రష్యాతో జతకట్టింది. క్రమేణా ఆ బంధం బలపడింది. ఆ మైత్రి బంధానికే అరవై ఐదుఏళ్లు నిండాయి. ఇదేమంతా పెద్ద విషయం కాదు కాని ప్రస్తుత పరిస్థితుల్లో చైనా రష్యాను దగ్గరకు తీసుకోవాలనే తలంపుతో ఉంది. రష్యా, భారత్‌తో సన్నిహిత సంబంధాలు నెరపుతున్న దృష్ట్యా భారత్‌కంటే మాతోనే రష్యాకు ఎక్కువ దృఢమైన సంబంధాలు ఉన్నాయని చైనా చెప్పడం చూస్తుంటే రష్యాకు దగ్గర కావాలని తెలుస్తోంది. మన మైత్రికి 65ఏళ్లు పూర్తి అయ్యాయి అని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, పుతిన్‌కు శుభాకాంక్షలు చెప్పడం రెండు దేశాల మధ్య స్నేహబంధం మరచిపోలేనిదని జిన్‌పింగ్ వ్యాఖ్యానించడం, రష్యా ఆసియా ఖండంలో విస్తరించి ఉన్నందున చైనా కేవలం భారత్‌ను రష్యాకు దూరం చేయాలనే జిన్‌పింగ్ ఎత్తుగడగా ఉంది. కాని భారత్, రష్యాల మైత్రిబంధం ఎప్పటికీ చెరిగిపోనిది. విశ్వంలో ఏ దేశానికి ఇవ్వని విలువ భారత్‌కు రష్యా ఇస్తోంది. రెండు దేశాలమధ్య మంచి సత్సంబంధాలున్నాయి. అలాగే రష్యా కూడా భారత్ మాకు మంచి మిత్రత్వంగల దేశమని ఎన్నోమార్లు చెప్పింది. అదే చైనాకు నచ్చడం లేదు. పైగా భారత్, రష్యా స్నేహాన్ని కూడా జీర్ణించుకోలేకపోతోంది. అందుకే కొత్తగా రష్యాతో మా మైత్రిపటిష్టం అని ఇటీవల పేర్కొంది. ఇంతవరకు స్తబ్దుగా ఉండి రష్యాతో మా మైత్రికి 65 సంవత్సరాలు నిండాయి అని జిన్‌పింగ్ చెప్పడం ఆశ్చర్యం. అసలు భద్రతా మండలిలో చోటు కోసం భారత్ ప్రయత్నాలు చేస్తున్న దశలో రష్యా అంగీకరించడం, అదే తరుణంలో చైనా వ్యతిరేకంగా ఓటు వేయడం తెలిసిందే. ఇంతవరకు భద్రతా మండలిలో భారత్‌కు చోటు దక్కకపోవడం అనేది చైనా ఆడే నాటకమే. రష్యాతో మైత్రి ఉన్నప్పుడు, రష్యాతోపాటు చైనా కూడా భారత్‌కు అనుకూలంగా ప్రవర్తించాలి. అలాంటప్పుడు స్నేహం



ఎలా సాధ్యమవుతుంది. మామూలుగా ద్వైపాక్షిక సంబంధాలలో రెండు దేశాలు ఒక అవగాహన కుదుర్చుకుని ఉండవచ్చు. అంతే కాని చెప్పుకోదగ్గ సంబంధాలు రష్యాతో చైనాకు లేవు. జిన్‌పింగ్ ఇప్పుడు రష్యాతో మా స్నేహం 65 ఏళ్లు నిండాయి అని చెప్పడం కొత్తగా అనిపిస్తోంది. అదే సమయంలో రష్యా ఏమాత్రం చెప్పకపోవడం విడ్డూరమే. ముందు చైనా అధ్యక్షుడు శుభాకాంక్షలు చెప్పిన తరువాతనే పుతిన్ స్పందించి గౌరవంగా శుభాకాంక్షలు అందించారు. ప్రస్తుతం రష్యా ఊపిరిసలపనంత పనిలో ఉంది. ఉక్రెయిన్‌తో యుద్ధం ముగింపు ఎంతకూ అంతుబట్టడం లేదు. ఎనిమిది నెలలకుపైగా సాగుతున్న యుద్ధం ఇంతవరకు ముగింపు దశకు రాకపోవడం, ఏమి చేయాలోనని రష్యా దీర్ఘాలోచనతో ఉంది. ఇటువంటి తరుణంలో హఠాత్తుగా చైనా రష్యాతో మా మైత్రి దృఢతరం అని కొత్త పల్లవి ఎత్తుకుంది. నవశకం కోసం నవీన పద్ధతులతో ఇరు దేశాలు పరస్పరం సహకరించుకుంటూ వ్యూహాత్మక భాగస్వామ్యంతో మా బంధాలను మరింత బలోపేతం చేసుకుంటామని చైనా వ్యాఖ్యానించింది. ఇది భారత్ నిశితంగా గమనిస్తోంది. 65 ఏళ్లమైత్రి అని చైనా చెప్పుకోవడం ఒకింత ఆశ్చర్యంగా ఉందని భారత్ అభిప్రాయపడుతోంది. ఈ మైత్రి ఒక అవకాశవాదంలా ఉందని కొన్ని దేశాలు వ్యాఖ్యానించడం గమనార్హం. విశ్వంలో రష్యా, ఉత్తర కొరియాతో ఏ దేశానికి సరైన సంబంధాలులేవు. ఏవో పాకిస్థాన్ వంటి దేశాలు చైనాతో స్నేహాన్ని కోరుకుంటున్నాయి. పాక్ కూడా భారత్‌ను నిలువరించాలనే వైఖరితోనే ఉంది. అమెరికాను దెబ్బతీయాలి అంటే రష్యా దగ్గరకు చేరువకావాలని చైనా యోచనగా ఉంది. ఫ్రాన్స్, చైనాను ఎట్టిపరిస్థితుల్లో నమ్మదు. ఇక అమెరికా, బ్రిటన్ దేశాలు చాలా వరకూ చైనాతో అంటిముట్టనట్లుగా ఉన్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో చైనాకు రష్యా ఓ ఆశాకిరణంలా కనిపించడం, అప్పుడెప్పుడో చేసుకున్న సంబంధాల దృష్ట్యా మామైత్రికి అరవైఐదు ఏళ్లు నిండాయి అని చెప్పుకోవడం చూస్తే చైనాకు రష్యాతో మైత్రికి తహతహ లాడుతున్నట్లు అగుపిస్తోంది. అది పాత సంబంధాలనే తెరపైకి తెచ్చింది. ప్రస్తుతం రష్యాతో చైనా సంబంధాలు అంత దృఢమైనవి కావు. ఈ దిశలో చైనా ప్రకటన ప్రకంపనలు సృష్టిస్తోంది. వాస్తవానికి భారత్‌తోనే రష్యామైత్రి దృఢతరం పటిష్టం. ●

# భారత్‌కు కొత్త రెక్కలొస్తున్నాయి!



పుష్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

స్వావలంబన దిశగా ఆత్మనిర్భర్ భారత్ నూతన తీరాలకు ఎగిరేందుకు కొత్తగా రెక్కలొస్తున్నాయి. ఇదో అద్భుతం. అమోఘం. అనిర్వచనీయం. విమానాల తయారీలో యూరప్‌కు చెందిన ప్రతిష్టాత్మక ఎయిర్‌బస్ సంస్థతో భారత్‌కు చెందిన టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ రవాణా విమానాలను తయారు చేసే కేంద్రానికి గుజరాత్‌లోని వడోదరలో ప్రధాని నరేంద్రమోడీ ఇటీవల శంకుస్థాపన చేశారు. అత్యంత కీలకమైన సి-295 రకం రవాణా విమానాలను ఐరోపా వెలుపల భారత్‌లోనే తొలిసారి తయారు చేయడం గర్వకారణం. ఇది ఓ అరుదైన అపురూప సందర్భం. స్పెయిన్‌లో 16 విమానాలు పూర్తిస్థాయిలో తయారవుతే మిగతా 40 విమానాలు భారత్‌లోనే తయారవనున్నాయి. ఈ 40లో తొలివిమానం 2026సంవత్సరం నాటికిభారత రక్షణశాఖకు అందనున్నది. ఇదో ఆనందకర సన్నివేశం. భారత్ తయారీ ఇప్పుడొక బలమైన బ్రాండ్‌గా ఉబికివచ్చింది. భారతదేశం దిగుమతిదారు నుంచి స్వావలంబనతోపాటు ఎగుమతి చేసేదేశంగా ఎదుగుతున్న 'దృశ్యం' స్పష్టంగా కనిపిస్తోంది. భారతదేశంలో తయారవనున్న ప్రతిష్టాత్మక సి-295 రవాణా విమానాలను ఇతర దేశాలకూ పెద్దఎత్తున విక్రయించే అవకాశాలున్నాయి. ప్రైవేట్ రంగంలో భారీ పెట్టుబడులతో విమాన తయారీ రంగంలో దూసుకెళుతున్న టాటా గ్రూపులోని మరో సంస్థ టాటాఎయిర్‌స్పే బోయింగ్ లిమిటెడ్ (టిబిఎఎల్) అమెరికాకు చెందిన లాక్‌హీడ్ మార్టిన్ అనే ప్రముఖసంస్థతో కలిసి రక్షణ రంగం కోసం ప్రతిష్టాత్మకమైన ఎస్ఆర్-76సి కోర్స్కీ హెలికాప్టర్ల (చాప్టర్) తయారీ యూనిట్‌ను ప్రారంభించబోతోంది. అమెరికాకు చెందిన ఈ సంస్థ ప్రపంచంలో రక్షణరంగ ఉత్పత్తుల తయారీలో అగ్రగామిగా నిలుస్తోంది. అదో అలాంటి సంస్థతో టాటాకంపెనీ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఇదో గొప్ప మైలురాయిగా నిపుణులు భావిస్తున్నారు. భారతదేశంలో నిర్మితం కానున్న ప్రతిష్టాత్మక ఈ లోహ విహంగాల తయారీతో దేశ ఉన్నతస్థాయి నైపుణ్యం, సాంకేతిక సామర్థ్యంతోపాటు ఆధునిక ప్రపంచానికి పరిచయం కాబోతోంది. ఇప్పటికే ఎన్నో స్టార్టప్ సంస్థలు తమ నూతన శక్తియుక్తుల్ని ప్రోది చేసి ఆ పరిశ్రమకు అందిస్తున్నాయి. ఎకోసిస్టమ్ బలపడుతోంది. యుద్ధరంగపు ఎహెచ్ 64 అపాచీ హెలికాప్టర్ ఇప్పటికే భారత్‌లో నిర్మితమై భారత సైన్యంలో సేవలందిస్తోంది. ఓ రకంగా విమానాల తయారీహబ్‌గా భారత్ ఎదుగుతోందంటే ఏమాత్రం అతిశయోక్తికాదు. ఈ హబ్‌లో హైదరాబాద్ ఓ భాగం కావడం తెలుగు వారు గర్వించే అంశం. హైదరాబాద్ సమీపంలోని ఆదిభట్ల, కంచరావిర్యాలలో టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్, టాటా



బోయింగ్ ఏరోస్పేస్ లిమిటెడ్, టాటా సికోర్‌స్కీ ఎయిరో స్పేస్ లిమిటెడ్ యూనిట్ల క్రియాశీలకంగా పనిచేస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు ఉపయోగించే హెలికాప్టర్ విడిభాగాలు, రెక్కలు హైదరాబాద్‌లో తయారవడం విశేషం. పౌర విమానయాన రంగంలోనే గాక రక్షణ రంగ విమానాలు, హెలికాప్టర్ల తయారీ రంగంలో టాటా కంపెనీలు తమ దేశభక్తిని, నిబద్ధతను, విలువల్ని, చాటుకుంటున్నాయి. తమ ఉత్పత్తిని ప్రపంచానికి చేరవేస్తున్నాయి. ఓవిధంగా చెప్పాలంటే భారతదేశ భవిష్యత్ దిక్సూచి పాత్రను పోషిస్తున్నాయి. ఇది స్వావలంబనకు, ఆత్మనిర్భర్ భారత్‌కు మరింత బలాన్ని చేకూరుస్తోంది. భారతదేశంలో తొలిసారి విమాన సర్వీసులను ప్రారంభించిన ఘనత ఆ సంస్థకే దక్కుతుంది. ఆ ఘనచరిత్రకు కొనసాగింపుగా అనేక విభాగాలకు విస్తరించి భారత్ ఎదుగుదలకు, ఎగిరేందుకు రెక్కలు తొడుగుతోందంటే పొరపాటవదు. పైలెట్‌రహిత విమానం తయారీకి సైతం టాటాసంస్థలు ప్రణాళికలు రూపొందించాయి. ఇది అద్భుతంగాక ఏమవుతుంది? ఇక అదాని డిఫెన్స్ సిస్టమ్స్ అండ్ టెక్ సంస్థ విమాన మరమ్మతులను చేపడుతోంది. భారత ప్రభుత్వ యాజమాన్యంలోని హెచ్‌ఎఎల్ ఈ రంగంలో అనూహ్య అభివృద్ధివైపు అడుగులువేస్తోంది. తేలిక రకం యుద్ధ విమానం 'తేజస్' ఇప్పుడు అనేక దేశాల్లో ప్రకంపనలుసృష్టిస్తోంది. దీన్ని సూపర్ సోనిక్ యుద్ధవిమానంగా పిలుస్తున్నారు. భారత వాయుసేన వీటిని వినియోగిస్తోంది. వాటి ఫలితాలను తెలుసుకుని అనేక ఆగ్నేయాసియా దేశాలు వీటి కొనుగోలుకై ముందుకొచ్చాయి. గతంలో ఇలాంటిది ఎవరూ ఊహించలేదు. కాని ఇప్పుడది వాస్తవ రూపంలో కన్పిస్తోంది. భారత్‌కు రెక్కలొస్తున్నాయనడానికిదో నిదర్శనం. ఈ సంవత్సరం ప్రపంచ ర్యాంకింగ్‌లో తేజస్ టాప్ 10లో స్థానం దక్కించుకోవడం గమనార్హం. బెంగళూరు కేంద్రంగా ఏడు దశాబ్దాలకుపైగా పనిచేస్తోన్న హెచ్‌ఎఎల్ యుద్ధ విమానాలతోపాటు రవాణా విమానాలను తయారుచేస్తోంది. అంతేగాక ప్రతిష్టాత్మక రీతిలో హెలికాప్టర్లను తయారుచేసి చరిత్రను సృష్టించింది. ధ్రువ్, రుద్ర లాంటి హెలికాప్టర్లు తయారు చేసి సత్తా చాటింది. తాజాగా ప్రచండ అనే హెలికాప్టర్‌తో చండప్రచండగా దూసుకుపోతోంది. ప్రభుత్వరంగ సంస్థలైన డిఆర్‌డిఓ, భారత్ ఎలక్ట్రానిక్ (బిఇ) సహకారంతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుకుని ఆధునిక ఉత్పత్తులను తీసుకొస్తోంది. భారత ఫ్లాగ్‌షిప్ సంస్థగా గుర్తింపు పొందిన హెచ్‌ఎఎల్ స్వయం చోదక (పైలట్ రహిత) విమానాల తయారీపై దృష్టి సారించింది. ప్రపంచంలో ఇతర సంస్థలకు, కంపెనీలకు ఏ మాత్రం తీసిపోమని ఈ సంస్థ చాటిచెబుతోంది. భారత్‌కు రెక్కలు తొడుగుతున్న వాటిలో మహీంద్రా ఏరోస్పేస్, ఇండియన్ రాటోక్రాఫ్ట్, రాజ్‌హంస అల్ట్రా హైట్స్ లాంటి ప్రైవేట్‌రంగ సంస్థలున్నాయి. వీటితోపాటు నార్త్ టాప్ గ్రుమ్మన్, జి.ఈ., సఫ్రన్, యునైటెడ్ ఎయిర్‌క్రాఫ్ట్ కార్పొరేషన్ కూడా తమవంతు పాత్రను పోషిస్తున్నాయి. కొసమెరుపు ఏమిటంటే ఆకాశంలోనే కాదు అంతరిక్షంలోకి ఎగిరేందుకు అవసరమైన రాకెట్లు, శక్తిమంతమైన క్రయోజెనిక్ ఇంజిన్లు, భారత్‌లో తయారీ కావడం, అభివృద్ధిచెందిన దేశాల ఉపగ్రహాలను సైతం 'ఇస్రో' అంతరిక్షంలోకి పంపడం అంత ఆషామాషి వ్యవహారం కాదు. దాన్నిసాధించి భారత్ ప్రపంచపు మన్ననలు అందుకుంటోంది. గర్వించేందుకు ఇంకేం కావాలి? ●

# టెండర్లపై సమీక్షా సమావేశ నిర్మాణాలు వేగవంతం చేయండి

**: జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు,మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

**విజయవాడ కార్పొరేషన్,నవంబరు 2,ప్రభాతవార్త**
డివిజన్లలో టెండర్లు ఆమోదించిన పనులను వెంటతనే ప్రారంభించవల్సిందిగా,నిర్మాణంలో ఉన్న పనులు వేగవంతం చేసి పూర్తి చేసేటట్లు చూడాలని జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు,మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌లు పేర్కొన్నారు. నగరపాలక సంస్థ కౌన్సిల్ హాలులో



**సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం**

బుధవారం జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు,నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి,నగరపాలక కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్,సబ్ కలెక్టర్ అదితి సింగ్‌లతో కలిసి ఇంజనీరింగ్ అధికారులతో,కాంట్రాక్టర్లతో టెండర్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్తి అయిన టెండర్ల బిల్లులను ప్రభుత్వం నుండి విడుదల చేస్తామని పేర్కొన్నారు. అనంతరం కాంట్రాక్టర్లందరూ కలిసి అధికారులకు విజయవాడ నగరపాలక సంస్థ వారి క్లాత్ సంచిలను అందచేశారు.

# నగరాభివృద్ధికి పాటుపడుతూ ఎన్నో అవార్డులను మేయర్ తెచ్చిపెట్టారు

**: మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

**విజయవాడ కార్పొరేషన్,నవంబరు 2,ప్రభాతవార్త** నగర మేయర్‌గా పదవీ భాధ్యతలు చేపట్టిన నాటి నుండి నగరాభివృద్ధికి పాటుపడుతూ,నగరాన్ని సుందరంగా తీర్చిదిద్ది ఎన్నో అవార్డులను మేయర్ భాగ్యలక్ష్మి తెచ్చిపెట్టారని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మి జన్మదినం సందర్భంగా ఆయన బుధవారం మేయర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.మేయర్ ఛాంబర్‌లో జోనల్ కమీషనర్ డాక్టర్ రవిచంద్ అధ్వర్యంలో మేయర్ భాగ్యలక్ష్మి పుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేయర్ భాగ్యలక్ష్మి ఇలాంటి మరెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని, మరెన్నో ఉన్నతమైన పదవులు చేపట్టాలని ఆ భగవంతుణ్ణి కోరుకుంటు న్నానన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అవుతూ శైలజా రెడ్డి,అదనపు కమీషనర్ యం.శ్యామల,మున్సిపల్ అధికారులు,పలువురు కార్పొరేటర్లతో కలిసి ఈ సందర్భంగా భారీ కేక్‌ను కట్ చేసి మేయర్ భాగ్యలక్ష్మికి శుభాకాంక్షలు తెలిపారు.



**మేయర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

# 'గడప-గడపకు మన ప్రభుత్వం' అంతా మాయే:


**- మాజీ ఎమ్మెల్యే జీవీ విమర్శ**

**వినుకొండ,నవంబర్2,ప్రభాతవార్త:** ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అధికారం అడ్డుపెట్టుకొని వినుకొండకు చుట్టూ కారు చౌకగా భూములు కాజేసి కోట్లు కూడబెట్టారని మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. బుధవారం టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జీ.వీ ఎమ్మెల్యే బొల్లాపై పలు విమర్శలు గుప్పించారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాల్సిన ఎమ్మెల్యే తనకు కోట్లు వచ్చే పనులు చేసి దాన్నే అభివృద్ధి అని ప్రచారం చేయడం సిగ్గు చేటుగా ఉందన్నారు. 100 రోజులు చేసిన గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం వల్ల ప్రజలు ఒనగూరిందేమీ లేదన్నారు. మార్నింగ్, ఈవ్‌నింగ్ వాక్ మాదిరిగా చేసిన కార్యక్రమాన్ని ఎంతో గొప్పగా చేసినట్లు, సమస్యలు ఏమీ ప్రజలు వ్యక్తం చేయనట్లు, ప్రభుత్వంకు నీరాజనం పలుకుతున్నట్లు భలేగా పబ్లిసిటీ చేస్తూ మాటలు పలుకుతున్నారని ఎద్దేవా చేశారు. టీడీపీ పాలనలో గ్రామ గ్రామాన సీసీ రోడ్లు వేశాం, సైడు కాల్వలు నిర్మించాం, అర్హులైన పేదలకు ఇళ్ళు ఇచ్చాం, సబ్సిడీ రుణాలు ఇచ్చి బీసీలను ఆదుకున్నాం, సబ్‌ప్లాన్ నిధులతో ఎస్సీ, ఎస్టీలను అభివృద్ధి చేశాం, నిత్యవసర ధరలను ప్రజలకు అందుబాటులో ఉంచాం అన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తరువాత ఏ గ్రామంలోనైనా ఒకే ఒక్క రోడ్డయినా వేశారా.. పేదలకు ఇళ్ళు ఇచ్చారా... అర్హులందరికీ సక్రమంగా పథకాలు వస్తున్నాయా...రేషన్ బియ్యం పంపిణీ క్రమంగా చేస్తున్నారా అని ప్రశ్నించారు. అబద్ధాలు చెప్పడం మానుకొని వాస్తవాలు మాట్లాడాలని బొల్లాను హెచ్చరించారు. సమావేశంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# సచివాలయాల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

# సిబ్బంది తీరుపట్ల అసహనం

**గుంటూరు, నవంబర్ 2, ప్రభాతవార్త ప్రతినిధి:** స్థానిక అమరావతి రోడ్డు ముత్యాలరెడ్డి నగర్‌లోని 137,138 వార్డు సచివాలయాలను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ,అసిస్టెంట్ కలెక్టర్ శివ నారాయణశర్మతో కలిసి బుధవారం మధ్యాహ్నం ఆకస్మిక తనిఖీచేశారు. వార్డు సచివాలయంలోనిసిబ్బంది హాజరుపట్టీని పరిశీలించి సచివాలయం ద్వారా అందిస్తున్న సర్వీసులవివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.. సిబ్బంది



**అమరావతి రోడ్డు ముత్యాలరెడ్డినగర్‌లోని 137, 138 వార్డు సచివాలయాలను తనిఖీచేసిన జిల్లా కలెక్టర్‌ఎం.వేణుగోపాల్‌రెడ్డి**

నిర్వహిస్తున్నరిజిస్టర్లను పరిశీలించి సచివాలయం ద్వారా అందిస్తున్న సర్వీసులు చాలా తక్కువగా ఉన్నాయని జిల్లా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తంచేశారు.. రిజిస్టర్ల నిర్వహణ సక్రమంగా లేదని ఆక్షేపించారు. ఈ రెండు వార్డు సచివాలయాల ద్వారా 624 మందికి ఇంటి స్థలాలు అందించటం జరిగిందని, అయితే క్లస్టర్ల వారీగా ఇంటి నిర్మాణాలను చేపట్టేందుకు సంబంధించి లబ్దిదారులను



వార్డు సిబ్బంది చైతన్యపరచ వలసి ఉందన్నారు.. గతవారం క్రితం ప్రత్యేకంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతోపాటు వార్డు సచివాలయ సిబ్బందికివిధ నిర్వహణపై సూచనలు తెలియజేయటం జరిగిందని, అయితే ఆ మేరకు వార్డు సిబ్బంది విధులునిర్వహించటం లేదని జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తాను సూచించిన సూచనల అంశాలను చెప్పమనికోరగా, సిబ్బంది అందుకు సరిగా స్పందించకపోవటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వార్డు సచివాలయం ద్వారా సిబ్బంది సర్వీసులను పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్‌కు సూచించటం జరుగుతుందని, అప్పటికీ సిబ్బంది వారిపని విధానంలో మెరుగుదల లేనిపక్షంలోచర్యలు తీసుకోవటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలోనోడల్ అధికారి రవికిరణ్‌రెడ్డి, వార్డు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

**విజయవాడ వార్త**



తెనాలి హ్యాండ్‌బాల్ కోర్టును ప్రారంభించి గోల్ చేస్తున్న మంత్రి రోజా. చిత్రంలో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివ

# క్రీడాకారులకు ప్రభుత్వం చేయూత : రోజా

**తెనాలి, నవంబర్ 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మట్టిలోమాణిక్యాలుగా ఉన్న క్రీడాకారులను గుర్తించి జాతీయ, అంతర్జాతీయస్థాయిలో రాణించేలా శిక్షణ ఇవ్వటానికి శాప్ హ్యాండ్‌బాల్ అకాడమీని ఏర్పాటుచేయటం జరిగిందని రాష్ట్రపర్యాటక, యువజన సర్వీసులు, క్రీడలు, సాంస్కృతిక శాఖ మంత్రి ఆర్‌కె రోజా అన్నారు.. బుధవారం తెనాలిలోని ఎఎస్‌ఎన్ స్టేడియంలోశాప్ హ్యాండ్ బాల్ అకాడమీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి రోజా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలోతెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, యువజన సర్వీసులు, క్రీడలుముఖ్యకార్యదర్శి జి.వాణిమోహన్, శాప్ వైస్‌చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎన్.ప్రభాకరరెడ్డి, తెనాలి సబ్‌కలెక్టర్ గీతాంజలి శర్మ పాల్గొన్నారు.. ఎఎస్‌ఎన్ స్టేడియం ఆవరణలోమంత్రి రోజా ఆర్వో వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించి, శాప్ హ్యాండ్‌బాల్ అకాడమీ క్రీడాకారులకు కేటాయించిన వసతి గదులను పరిశీలించారు. శాప్ హ్యాండ్‌బాల్ లోగోను ఆవిష్కరించారు. హ్యాండ్ బాల్‌కోర్టును రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. అనంతరం కాసేపు హ్యాండ్ బాల్ ఆడి గోల్ చేశారు. ఈసందర్భంగా జరిగిన సభలోమంత్రి రోజా మాట్లాడారు.. చదువు జ్ఞానాన్నిఅందిస్తే,, ఆటలు ఆరోగ్యాన్ని అందిస్తాయని అన్నారు. శారీరక ధృడత్వంతోపాటు మానసికంగా స్థిరంగా ఉండి మెదడుచురుకుగా పనిచేసి మంచి నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. దివంగత సిఎం వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాల సాధనకు, రాష్ట్ర అభివృద్ధికి పేదలు చిరునవ్వులు చూడాలని లక్ష్యంతోసిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడిడ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని రాష్ట్రంలో151 సీట్లు గెలిచారని అన్నారు. అదేవిధంగా సిఎంను ఆదర్శంగా తీసుకుని క్రీడాకారులు ఎన్ని ఇబ్బందులు ఎదురైన లక్ష్యసాధనకు నిరంతరం కష్టపడి విజయంసాధించాలన్నారు.. తెనాలిలో ఎఎస్‌ఎన్ స్టేడియంల పబ్లిక్, ప్రైవేటు





భాగస్వామ్యంతో శాప్ హ్యాండ్‌బాల్ అకాడమీ తెనాలి డబుల్ హార్స్ సంస్థ సహకారంతో ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఇదే విధంగా నియోజకవర్గాల్లోనూ, జిల్లాలోని శాప్ స్టేడియంల్లో అకాడమీ ఏర్పాటుకు ప్రైవేటుసంస్థలు సహకారం అందించాలన్నారు. తెనాలి శాప్ హ్యాండ్‌బాల్ అకాడమీలో రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన 53 మంది క్రీడాకారుల్లో అత్యంత ప్రతిభ చూపిన 20 మందినిఎంపిక చేసి హ్యాండ్‌బాల్ టీమ్‌నుఏర్పాటు చేయటం జరిగిందన్నారు.. వీరికి క్రీడల్లో పూర్తిస్థాయితర్ఫీదు ఇవ్వటంతోపాటు పౌష్టికాహారం, ఫిట్నెస్‌కు సంబందించిన ఆరోగ్యపరంగా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. జాతీయస్థాయిలో విజయమే లక్ష్యంగా టీం సభ్యులందరూ కృషిచేయాలన్నారు.. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు గ్రామస్థాయిలోస్పోర్ట్స్ క్లబ్స్ ఏర్పాటు చేక్రీడలోల ప్రావీణ్యం ఉన్నవారి వివరాలను సేకరించటం జరుగుతుందన్నారు.. సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకుని శాప్ ఆధ్వర్యంలో గతంలోఎపుడూ లేని విధంగతా రూ.50లక్షల విలువైన బహుమతులతో జగనన్న క్రీడా సంబరాలు నిర్వహిస్తున్నామ న్నారు.నియోజకవర్గ స్థాయి టీంలకు జిల్లాస్థాయిలో, జోనల్‌స్థాయిలో రాష్ట్రస్థాయిలోపోటీలు నిర్వహించటం జరుగుతుందన్నారు.సిఎం పుట్టినరోజు డిసెంబర్ 21న ఫైనల్స్ నిర్వహిస్తామని, క్రీడల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో గుర్తింపు తెచ్చుకోవటం వలన మంచి భవిష్యత్ ఉంటుందన్నారు.. ప్రభుత్వ ఉద్యోగాలు సాధించవచ్చని అన్నారు.. ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, యువజన సర్వీసులు, క్రీడలు ముఖ్యకార్యదర్శి జి.వాణిమోహన్, శాప్ వైస్ చైర్మన్, ఎండి డాక్టర్ ఎన్. ప్రభాకరరెడ్డి, శాప్ డైరెక్టర్ పి.శైలజ,తెనాలి మునిసిపల్ చైర్‌పర్సన్ ఖలేదా నసీమ్, డిఎస్పీ స్రవంతిరాయ్, తెనాలి డబుల్ హార్స్ ఎండి మునగాల శ్యామ్‌ప్రసాద్, మునిసిపల్ వైస్‌చైర్మన్లు హరిప్రసాద్, కోటేశ్వరరావు, కౌన్సిలర్ ఎం.సంధ్యారాణి, స్టెఫ్ సిఇఒ పి.వెంకటనారాయణ, శాప్‌హ్యాండ్‌బాల్ అకాడమీ కోచ్ నాగరాజు, డిఎస్‌ఏ చీఫ్ కోచ్ మహేష్‌బాబు, ఎన్.వెంకటేశ్వరరావు, పి.సత్యనారాయణరాజు, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.



**ఐడిహెచ్ ఆసుపత్రిని తనిఖీచేసిన జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి**

# పాఠశాలలను తనిఖీచేసిన ఉపవిద్యాశాఖాధికారి

**గుంటూరు, నవంబర్ 2, ప్రభాతవార్త :** స్థానిక నేతాజీనగర్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలను జిల్లా ఉపవిద్యాశాఖాధికారి కొండా సుధాకర్‌రెడ్డి తనిఖీ చేశారు.తనిఖీలో భాగంగా రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న విద్యార్థుల తరగతి ఆధారిత సామర్థ్యాలను అంచనా వేయడానికి సిబిఏ పరీక్ష ఎలా రాయాలో,ఓఎమ్మార్ షిట్స్‌లో సమాధానాలు ఎలా నింపాలో విద్యార్థులకు వివరించారు.పాఠశాలల్లో జరుగుతున్న నాడు నేడు పనుల ప్రగతిని పరిశీలించి తగిన సూచనలు చేశారు.ముఖ్యమంత్రి మానస పుత్రిక,నాడు నేడు నిర్మాణాల నాణ్యతలో ఎక్కడా రాజీపడకుండా పనులు చేయాలని చెప్పారు.మొత్తం రెండు పాఠశాలల్లో 9అదనపు తరగతి గదులు 1కోటి 8లక్షలు, అంగన్‌వాడీ మరమ్మత్తులు కొరకు 5లక్షలు మంజూరైనట్లు తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీస జయరత్నకుమార్,మురికిపూడి దేవపాల్ పాల్గొన్నారు.



# యార్డుకు 40వేలకు పైగా మిర్చిబస్తాల రాక

**గుంటూరు,నవంబర్ 2,ప్రభాతవార్త :** గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 40,972 బస్తాల మిర్చి బుధవారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి.వీటిలో 40,364 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి.ఇంకా 12,422 బస్తాల మిర్చి నిల్వఉంది.కామన్ వెరైటీ 334 రకం రూ.7,500నుంచి 27,000వరకు,ఐదవ నంబర్ రకం రూ.19,000నుంచి 25,000 వరకు, 273 నంబర్ రకం రూ.21,800 నుంచి రూ.26,200 వరకు, 341 నంబర్ రకం రూ.15,000 నుంచి 27,600 వరకు, తేజ రకం రూ.10,300నుంచి రూ.26,000వరకు, బాడిగి రూ.17,000 నుంచి 27,400వరకు,తాలురకం రూ.5,000 నుంచి రూ.13,500 వరకు ధరపలికింది.

# ఆంధ్రరాష్ట్రం పొట్టి శ్రీరాములు త్యాగఫలమే

**గుంటూరు కల్చరల్, నవంబర్ 2, ప్రభాతవార్త :** ఆంధ్రరాష్ట్ర సాధనకొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణాలర్పించి అమరజీవియైన పొట్టి శ్రీరాములు ని తెలుగువారందరూ ఎప్పుడు గుర్తుంచుకుంటారని అవగాహన సంస్థ సభ్యులు నివాళులర్పించారు.ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సంస్థ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు



వేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో విద్యావేత్త చంద్రయ్య మాట్లాడుతూ మహాత్మాగాంధీ బోధించిన సత్యం,అహింస అనే ఆశయాల కొరకు జీవితాంతం కృషిచేసిన పొట్టిశ్రీరాములు త్యాగఫలితమే భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటన్నారు.ఆంధ్రుల చిరకాల స్వప్నమైన ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించేందుకు ప్రాణత్యాగానికి పూనుకొని అమరజీవి అయ్యాడన్నారు.అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రావతరణ దినమైన నవంబర్ 1 గతచరిత్ర లోకి చేజారిపోకుండా మళ్ళీ స్వాధీనం చేసుకొని సకాలంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గొప్పపరిణితిని ప్రదర్శించిందన్నారు.ఐదేళ్ళు ఆలస్యం అయినప్పటికి ప్రభుత్వం దూరదృష్టితో ఆలోచించి ఒక చారిత్రక తప్పిదాన్ని సరిచేసి నవంబర్ 1వ తేదిని ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవంగా ప్రకటించడం మంచి విషయమన్నారు.కార్యక్రమంలో న్యాయవాది హరి,సుజాత,గుప్త,నారపరెడ్డి తదితరులు ప్రసంగించారు.

# బ్యాంకు అకౌంట్‌లో నగదు మాయం

**గుంటూరు క్రైం, నవంబరు 2, ప్రభాతవార్త:** బ్యాంకు ఖాతాలో భద్రపరచుకున్న నగదు మటుమాయం అయిన సంఘటనపై బుధవారం నగరంపాలెం పోలీసులు కేసు నమోదుచేశారు. బాధితుని, పోలీసుల కథనం ప్రకారం... గుంటూరు కొరిటెపాడు వినాయకనగర్‌కు చెందిన కొమ్మారెడ్డి రామకృష్ణారెడ్డి న్యాయవాదిగా కొనసాగుతున్నారు. ఇతనికి జిల్లాకోర్టు పరిధిలోని కెనరా బ్యాంకులో అకౌంట్ ఉంది. ఈనెల ఒకటో తేదీన తన అకౌంట్ నుంచి రూ.1900లు తీసినట్లుగా సెల్ ఫోన్‌కు సమాచారం వచ్చింది. తనకు తెలియకుండా డబ్బులు ఎవరు తీశారని అతని ఆందోళనతో బ్యాంకులో సిబ్బందిని సంప్రదించారు. మొత్తం ఐదు విడతలుగా రూ.41,900 ఇతరులు విత్ డ్రా చేసినట్లుగా తేలింది. నాలుగు సార్లు డబ్బులు తీసినా సెల్ ఫోన్‌కు మెసేజ్ రాలేదు. మొదట్లో అతనికి విషయం తెలియక మిన్నకుండి పోయారు. చివరగా సెల్‌ఫోన్‌కు వచ్చిన మెసేజ్‌తో అప్రమత్తం మైనారు. బ్యాంకు అధికారుల సూచనతో బాధితుడు నగరంపాలెం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సంఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు సీఐ హైమారావు తెలిపారు. ఈ విషయంపై బ్యాంకు అధికారులను సంప్రదిస్తే ఎలా జరిగిందో తమకు అర్థం కావడంలేదని చెప్పినట్లు రామకృష్ణారెడ్డి విలేకరులకు తెలిపారు. గతంలో ఇలాగే ఒక అకౌంట్ నుంచి డబ్బులు మటుమాయం అయితే కేసు అనంతరం తిరిగి జమైనట్లు తెలిసిందని ఆయన ప్రభాతవార్తకు వివరించారు. బ్యాంకులో దాచుకున్న సొమ్ముకు భద్రత లేక పోవడం బాధాకరమని ఆయన విచారం వ్యక్తం చేశారు. తన డబ్బులు కూడా తిరిగి వస్తాయనే నమ్మకంతో ఉన్నట్లు ఆయన వివరించారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**: ఎమ్మెల్యే గిరిధర్**

**గుంటూరు, నవంబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అర్హులైన అందరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తోందని గుంటూరు పశ్చిమ నియోజక వర్గం ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ అన్నారు. బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయన 24వ డివిజన్ ఏటి అగ్రహారంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు అర్హులైన పేదలకు చేరేవిధంగా సీఎం జగన్ ఈ కార్యక్రమాన్ని రూపొందించారని వెల్లడించారు. ఈ సందర్భంగా స్థానికులతో ఆయనమాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మిర్చియార్డు ఛైర్మన్ ఏసురత్నం, స్థానిక కార్పొరేటర్ అడకా పద్మావతి, డిప్యూటీ మేయర్ షజీలా డివిజన్ పార్టీఅధ్యక్షులు పఠాన్ అబ్దుల్లా, బాజీ నబీసా, ఆనంద్ పాల్గొన్నారు.



# రాష్ట్రంలో వైకాపా బలోపేతం

**- ఎమ్మెల్యే నంబూరు శంకరరావు**

**గుంటూరు, నవంబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైఎస్‌ఆర్ పార్టీ రోజురోజుకు బలోపేతం అవుతోందని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. క్రోసూరు మండల మాజీ ఎంపీపీ వల్లాల సుభాషిణి దంపతులు బుధవారం తెలుగుదేశం పార్టీని వీడి వైకాపాలో చేరారు. వారికి గుంటూరు జేకేసీ కళాశాల రోడ్డులోని తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం శంకరరావు మాట్లాడుతూ సీఎం జగన్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు పార్టీని బలోపేతం చేస్తున్నాయని సూచించారు. వచ్చే ఎన్నికల్లో మరళా జగన్‌ను సీఎంగా చూడాలని, దాని కోసం అందరం కష్టించి పనిచేయాల్సి ఉందని వివరించారు. ఈ సందర్భంగా సుభాషిణి, వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే శంకరావు పెదకూరపాడు నియోజక వర్గాన్ని అని న్నింటా అభివృద్ధి పథంవైపు నడిపిస్తున్నారని చెప్పారు. ఆయన బీసీ, ఎస్సీ, ఎస్టీలతో పాటుగా అన్ని వర్గాలను కలుపుకొని సమన్యాయంతో ముందుకు వెళుతున్నారని అందువల్లనే తాము వైకాపాలో చేరినట్లు వివరించారు. కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


బ్యాంక్ ఆఫ్ బరోడా
Bank of Baroda
నూజివీడు బ్రాంచ్, నూజివీడు

అడ్వాన్స్ చెల్లించవలసిందిగా కోరుతూ ఋణగ్రహీతకు రీకాల్ నోటీసు

శ్రీ దుర్గం సుజాత, భర్త: దుర్గం ఆదాము, 1-354, జనార్ధనవరం
డియర్ సర్ / మేడమ్,
సూచిక: మీ యొక్క గోల్డ్ లోన్ అకౌంట్ నెం.45160500007708

పైన తెలిపిన మీ ఋణ ఖాతా మీరు గడువు నాటికి బకాయి చెల్లించనందున తేది:06-09-2022న నిరర్థక ఆస్తి/ఎన్‌పిఏ ద్వారా పరిగణించబడినదని మేము తెలియజేస్తున్నాము.

కావున తేది:06-09-2022న ఎన్‌పిఏగా మారిన మొత్తం రూ.20,000/- (అక్షరాల ఇరవై వేల రూపాయలు మాత్రమే) + ఇంకా విధించని వడ్డీతో సహా చెల్లించవలసినదిగా మేము కోరుచున్నాము. ఈ ప్రచురణ తేదీ నుండి 07 దినములలోగా, సదరు తేదీ నుండి మీరు చెల్లింపు చేయు తేదీ వరకు 8.5% వార్షిక వడ్డీ చొప్పున తదుపరి వడ్డీతో చెల్లించవలెను.

మీరు మా వద్ద తాకట్టు పెట్టిన బంగారం బహిరంగవేలం లేదా ప్రైవేట్ ఒప్పందం ద్వారా విక్రయించబడుతుంది. వివరముల కొరకు బ్రాంచ్ మేనేజర్, నూజివీడు వారిని సంప్రదించగలరు.

తేది: 02-11-2022 మీ విశ్వసనీయులు,
ప్రదేశం: నూజివీడు బ్రాంచి మేనేజర్

# మండలస్థాయి అధికారులు సచివాలయాల సందర్శన చేయాలి

## - జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

**పొన్నూరు, నవంబర్ 2,ప్రభాతవార్త:** క్షేత్రస్థాయిలో విషయాలను తెలుసుకొనేందుకు మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా వారంలో మూడు రోజులు సచివాలయాలను సందర్శించాలని జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి బుధవారం జరిగిన



వీడియో కాన్ఫరెన్సులో అధికారులకు పలు సూచనలు చేశారు. నాడు నేడు పనులు, గడప గడపకు కార్యక్రమంలో గుర్తించిన పనులను ప్రధాన్యతా క్రమంలో పూర్తి చేయాలన్నారు. సచివాలయ సిబ్బందిని ఉపయోగించుకొని సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా మండలస్థాయి అధికారులు చూడాలన్నారు. విధుల్ల అలసత్వం వహించే సిబ్బందిని ఉపేక్షించబోమని హెచ్చరించారు. జగనన్న కాలనీల్లో గృహనిర్మాణాల గురించి వాకబు చేశారు. మండలంలోని అన్ని శాఖల అధికారులను ఆయా శాఖల పరిధిలో అమలు అవుతున్న పనుల పురోగతిని అడిగి తెలుసుకొన్నారు. ఓటర్ల జాబితాకు సంబంధించి ఎటువంటి చర్యలు తీసుకొన్నారన్న విషయాన్ని అడిగి తెలుసుకొన్నారు. ఓటుకు ఆధార్ లింక్ విషయాన్ని గురించి ప్రస్తావించారు. బియల్వోలు తప్పని సరిగా ఓటర్ల జాబితా పక్కాగా ఉండేవిధంగా చూసేవిధంగా అధికారులు శ్రద్ధ పెట్టాలన్నారు. సమావేశంలో ఎంపిడిఓ బిఎం శేషమాంబ, వ్యవసాయాధికారి దేగల వెంకట్రామయ్య, గృహనిర్మాణశాఖాధికారి రాజశేఖరరెడ్డి, మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్, సిడిపిఓ ఎస్.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# సమయాన్ని పట్టించుకోవద్దు

## - సీడీఎఫ్‌డీ డైరెక్టర్ డాక్టర్ కె.తంగరాజ్

**పొన్నూరు, నవంబర్ 2,ప్రభాతవార్త:** పరిశోధన రంగంలో రాణించాలనుకునే విద్యార్థులు సమయాన్ని పట్టించుకోకూడదని సీడీఎఫ్‌డీ డైరెక్టర్ డాక్టర్ కె.తంగరాజ్ బుధవారం అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని బయోటెక్నాలజీ ఆధ్వర్యంలో జరిగిన ఫ్రాంటర్స్ ఇన్ న్యూట్రిషన్, మెడికల్ జీనోమిక్స్ అండ్ డ్రగ్ డిస్కవరీ అనే అంశంపై మూడు రోజుల పాటు నిర్వహించిన అంతర్జా తీయ కాన్ఫరెన్స్ ఘనంగా ముగిసింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీడీఎఫ్‌డీ డైరెక్టర్ డాక్టర్ కె.తంగరాజ్ మాట్లాడుతూ పరిశోధన చేసే



విద్యార్థులకు ఓపిక, సహనంతో పాటు కష్టపడేతత్వం ఉండాలన్నారు. అనంతరం పాపులేషన్ జీనోమిక్స్ అండ్ పబ్లిక్ హెల్త్ అనే అంశంపై విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. దేశంలో దాదాపు 4695శాఖలు, తెగలు, జాతులకు సంబంధించిన వ్యక్తులు ఉన్నారని తెలియజేశారు.

**ఉపాధి కల్పించాలి: డాక్టర్ రత్నగిరి పోలవరపు**

కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన యూఎస్‌ఏలోని జీనోమిక్స్ ప్రెసిడెంట్ అండ్ సీఈవో డాక్టర్ రత్నగిరి పోలవరపు మాట్లాడుతూ గ్రాడ్యుయేషన్ తర్వాత విద్యార్థులు తప్పనిసరిగా పారిశ్రామికవేత్తలుగా మారి కనీసం 10మందికి ఉపాధి కల్పించాలన్నారు. విద్యార్థులందరూ ట్రాన్స్‌లేషనల్ రీసెర్చ్ వైపు మొగ్గుచూపాలని పిలుపునిచ్చారు. మరో గౌరవ అతిథి సీఎస్ఐఆర్ ఎన్ఈఐఎస్‌టీ డైరెక్టర్ డాక్టర్ జి.నరహరి శాస్త్రి మాట్లాడుతూ బయోఇన్ఫర్మాటిక్స్ చదువుతున్న విద్యార్థులు వారి సబ్జెక్టులతో పాటు గణితం, స్టాటిస్టిక్స్‌లలో కూడా పట్టు సాధించాలన్నారు. జైపూర్‌లోని యూనివర్సిటీ ఆఫ్ రాజస్థాన్ ప్రొఫెసర్ నిర్మల్ కుమార్ లోహియా మాట్లాడుతూ సంతానోత్పత్తి, గర్భనిరోధకాలపై అతను 60సంవత్సరాలపాటు కొనసాగించిన పరిశోధనలను విద్యార్థులతో పంచుకున్నారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులందరినీ ఘనంగా సన్మానించారు. మూడు రోజుల అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌లో భాగంగా నిర్వహించిన వివిధ రకాల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వీసీ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మృతిచెందిన ఇరువురికి సంతాపం వ్యక్తం చేసిన నాయకులు

**పొన్నూరు, నవంబర్ 2,ప్రభాతవార్త:** పట్టణంలోని 8వ వార్డుకు చెందిన విలేకరి పెరుగు రాంప్రసాద్ తండ్రి నరసింహారావు అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకొన్న వైకాపా నాయకులు నరసింహారావు మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదే విధంగా పట్టణంలోని 28వ వార్డుకు చెందిన లారీ ఓనర్ షేక్ జానీ(సద్దాం తండ్రి) అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకొన్న వైకాపా నాయకులు మృతుల



కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్రాణం ప్రసాదరావు, నన్నపనేని అంకినీడుచౌదరి, షేక్ నాజర్, దక్కుమళ్ళ రవి, షేక్ షల్మాని తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాల పరిరక్షణకు శ్రీకారం

## - రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ మందపాటి శేషగిరిరావు

**పొన్నూరు, నవంబర్ 2,ప్రభాతవార్త:** తరతరాల విజ్ఞానాన్ని అందించేవి గ్రంథాలయాలని వాటిని పరిరక్షించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నేతృత్వంలో శ్రీకారం చుట్టామని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ మందపాటి శేషగిరిరావు చెప్పారు. గత ప్రభుత్వాలు గ్రంథాలయాలను, అందులోని గ్రంథాలయ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. దీంతో చాలా గ్రంథాలయాలు, గ్రంథాలకు మనుగడ లేకుండా పోయిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి గ్రంథాలయాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని గ్రంథాలయాలను, గ్రంథాలను పరిరక్షిస్తున్నారని చెప్పారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పెరిగాక



పాఠకుల సంఖ్య కూడా తక్కువ అవడంతో వీటి పట్ల పాఠకులు ఆకర్షించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి గ్రామంలో డిజిటల్ గ్రంథాలయాల ఏర్పాటు చేసేందుకు కూడా ప్రణాళికలను రూపొందించి ముందుకు సాగుతున్నామన్నారు. గ్రంథాలయ మనుగడ కోసం మనం మన గ్రంథాలయ కార్యక్రమాన్ని రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. ఈ నెల ఐదవ తేదీన రాజమండ్రిలోని స్టేట్ రీజనల్ లైబ్రరీలో మనం మన గ్రంథాలయం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర హోంశాఖామంత్రి తానేటి వనతి పాల్గొంటారని చెప్పారు. కార్యక్రమానికి హాజరుకావాలని స్వయంగా ఆహ్వానించినట్లు మందపాటి తెలిపారు.

# శాశ్విత ప్రాతిపదికన నియామకాలు చేపట్టాలి

**పొన్నూరు, నవంబర్ 2,ప్రభాతవార్త:** ఐసిడియస్ ఆధ్వర్యంలో చేపట్టే అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పోస్టులను శాశ్విత ప్రాతిపదికన చేపట్టాలని కోరుతూ అంగన్‌వాడీ యూనియన్ నాయకులు బుధవారం సిడిపిఓ ఎస్.వెంకట రమణకు వినతిపత్రం అందజేశారు. సూపర్ వైజర్



పోస్టుల్లో తాత్కాలిక నియామకాలను చేపట్టవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షుడ నిమ్మకూరి రమేష్‌బాబు, సుకన్య, విజయలక్ష్మి, విజయ్‌కుమార్, పద్మజ, కృష్ణకుమారి, సుజాత, రమాదేవి,ప్రేమలత, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# పోలీసు వ్యవస్థలో ప్రతి సిబ్బంది కంప్యూటర్ పరిజ్ఞానం పెంపొందించుకోవాలి

**బాపట్లరూరల్,నవంబర్2,ప్రభాతవార్త:**

పోలీసు వ్యవస్థలో ప్రతి సిబ్బ ంది కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు సిబ్బ ందికి కంప్యూటర్‌పై ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ బాపట జిల్లా ఎర్పడిన తరువాత పోలీసు స్టేషన్‌లో అతి ముఖ్యమైన కంప్యూటర్ విభాగంలో ఎక్కువ మంది సిబ్బ ందిని నిష్ణాతులుగా తీర్చిదిద్దాలనే ఉద్ధేశ్యంతో జిల్లాలో అశక్తి కల్గిన సిబ్బ ందిని గుర్తించి వారికి ప్రత్యేక శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నామన్నారు. ప్రస్తుతం సాంకేతికత దినదిన అభివృద్ధి జరుగుతున్న సమాజంలో పోలీసు



స్టేషన్‌లో కంప్యూటర్ వ్యవస్థ అత్యంత కీలకమైనదన్నారు. దీని ద్వారానే ఒక కేసు నమోదు చేసినప్పటి నుంచి కోర్టు లో చార్జ్ చేసే వరకు దర్యాప్తు కు సంబందించిన సమాచారాన్ని నిక్షిప్తం చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా మొబైల్ చోరి కేసులను చేదించటం,పోలీసు స్టేషన్‌లో కంప్యూటర్‌కి సంబందించిన రోజువారి విధులు గురించి అనేక విషయాలు పై శిక్షణా తరగతుల్లో సిబ్బ ందికి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.ప్రస్తుతం కంప్యూటర్ పరిజ్ఞానం తెలిసిన సిబ్బ ంది కొరతగా ఉందని అందువలననే శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం 14 మందికి శిక్షణ ఇస్తున్నామన్నారు. తర్వాత నిర్వహించే బ్యాచ్‌లో మరి కొంత మందికి శిక్షణ ఇస్తామని ఆయన తెలిపారు.అదే విధంగా అశక్తి కల్గిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మరింత పరిజా ్ఞనాన్ని పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్,ఐటి కోర్‌టీం ఎస్ఐ సిజే భరత్,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# నియోజవకర్గ యాంటి ర్యాంగింగ్ కమిటి సభ్యునిగా ఎంపికైన బి.సాంబయ్య

**కర్లపాలెం,,నవంబర్2,ప్రభాతవార్త:** అచార్య ఎన్జీ రంగా అగ్రికల్చర్ యూనివర్శిటి పరిదిలో ఉన్న అగ్రికల్చరల్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన యాంటీర్యాగింగ్ కమిటి లో కర్లపాలెంకు చెందిన బి.సాంబయ్య ఎంపికయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అదర్శ ఎడ్యుకేషనల్‌సోసైటి, పేరలి నరసయ్యట్రస్టు,నెహ్రూయువకేంద్రం, అంధ్రా బ్యాంకు తరుపున స్వయం ఉపాది కార్యక్రమాలునిర్వహించిన నేపద్యంలో 2022=23 ఏడాదికి తనను యాంటి ర్యాగింగ్‌కమిటి సభ్యునిగా ఎంపిక చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా మండల పరిదిలో ఉన్న



అధికారులు ,ఇండియన్‌రెడ్‌క్రాస్‌సోసైటీ ఛైర్మన్ పోలీసురావు,రామకృష్ణాసేవాసమితి అధ్యక్షులు పి.సుబ్బారావు,జివితా భీమా ఏజెంటుసంగమేశ్వరశాస్త్రీ,పరమానందకుమార్,దనుంజయ, బాలకృష్ణ,తదితరులు ఆయనకు అభినందనలు తెలియజేసారు.

# రైతు భరోసా కేంద్రాల్లో పంట నమోదు జాబితా

**కర్లపాలెం,,నవంబర్2,ప్రభాతవార్త:** పంట నమోదు చేయంచుకున్న రైతుల జాబితాను రైతు భరోసా కేంద్రల లో అందుబాటులో ఉంచటం జరుగుతుందని జిల్లా వ్యవసాయాధికారి అబ్దుల్‌సత్తార్ తెలిపారు.మండల పరిదిలోని యాజలి గ్రామంలో బుధవారం గ్రామ సభను నిర్వహించారు.ఈ సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా వ్యవసాయాధికారి అబ్దుల్‌సత్తార్ మాట్లాడుతూ ఖరీఫ్ 2022 పంట నమోదు చేయించుకున్నరై



తుల ముసాయిదా జాబితా అన్ని రైతు భరోసా కేంద్రాల్లో సామాజిక తనీఖీ కోరకు నవంబర 4 వ తేది వరకు అందుబాటులో ఉంచుతమన్నారు.పంట నమోదు జాబితాలో ఏమైనా మార్పులు చేర్పులు ఉంటే రాతపూర్వకంగా గ్రామ వ్యవసాయ సహాయకులకు తెలియజేయాలన్నారు.సామాజిక తనీఖీ తరువాత తుది పంట నమోదు జాబితాను ఈ నెల 9వ తేదిన రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉంచుతామన్నారు.కార్యక్రమంలో రైతులు,గ్రామస్థులు,వ్యవసాయాధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ పథకాల ఫలితాలు అందరికి చేరాలి

**బాపట్ల,నవంబర్2,ప్రభాతవార్త:**

ప్రభుత్వం అందిస్తున్న విద్యాశాఖ పథకాలు అర్హులైన విద్యార్ధులందరికి అందేలా చర్యలు తీసుకోవాలని పబ్లిక్ లైబ్రేరియన్ డైరెక్టర్ ఆర్‌ప్రసన్నకుమార్ తెలిపారు.స్థానిక విస్తరణా శిక్షణా కేంద్రంలో బుధవారం శిక్షణ,ఎన్టీఆర్, పల్నాడు, గుంటూరు,బాపట్ల ప్రకాశం జిల్లాల కుసంబందించిన అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ నాల్గు రోజుల శిక్షణలో బాగంగా రెండవ విడత శిక్షణా కార య్రకమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా పాల్గొన్న ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న విద్యాకానుక,అమ్మవడి,జగనన్న గోరుముద్ద,తదితర పథకాలన్ని



నూరుశాతం లబ్దిదారులకు అందేలా ఎపిఎంలు కృషి చేయాలన్నారు.అనంతరం పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు వి.సుబ్బారావు మాట్లాడుతూ సమాజానికి అతి దగ్గరగా ఉండే ఎపిఎంలు విద్యాశాఖలోని పలు పథకాలను ప్రజల చెంతకు నూను శాతం చేర్చి పదకాల లబ్దిని అందరికి వర్తింపచేయాలన్నారు.ప్రభుత్వ అశయాన్ని నేరవేర్చే బృహత్తర బాధ్యత ఎపిఎంలకే ఉందన్నారు.పల్నాడు,ఎన్టీఆర్,బాపట్ల గుంటూరు,ప్రకాశం జిల్లాలకు సంబందించిన 69 మంది ఎపిఎంలు ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు.ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా విద్యాశాఖాదికారి పివిజే రామారావు,పల్నాడు విద్యాశాఖాధికారి ఎన్.వెంకటప్పయ్య,ఎన్టీఆర జిల్లా విద్యాశాఖాధికారి టి.సుల్తానా,విస్తర్ణశిక్షణా కేంద్రం వైస్‌ప్రిన్సిపల్ కె.శ్రీనివాసరెడ్డి,డిఆర్‌డిఏ పిడి శ్రీరామ్‌ప్రసాద్,ఒబుల్‌నాయుడు,రిసోర్స్ పర్సన్‌లు ఎల్ అనందరావు,కె.వేణుగోపాల్,ఆర్ కొండారెడ్డి,ఎన్ కిషోర్‌బాబు,తదితరులు పాల్గోన్నారు.

# తెగుళ్ళ నివారణపై రైతులు ప్రత్యేక దృష్టి పెట్టాలి

**పొన్నూరు, నవంబర్ 2,ప్రభాతవార్త:** పొలంబడిలో ఎంపికైన రైతులు వ్యవసాయ సాంకేతిక సలహాలు, సమాచారాన్ని ఎక్కువగా పొందే అవకాశము ఉందని ఎడిఎ సిహెచ్ తిరుమలాదేవి సూచించారు. మండల పరిధిలోని దండమూడి గ్రామంలో బుధవారం జరిగిన డాక్టర్ వైఎస్సార్ పొలంబడి కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. గ్రామంలోని రైతులందరూ కూడా వారి అవసరాన్ని బట్టి వ్యవసా సాంకేతిక సలహాలను వాడుకోవాల న్నారు. ప్రస్తుత పరిస్థితులను అనుసరించి వరిపైరులో ఆకుముడత, అగ్గితెగులు, పాము పొడ తెగులు ప్రారంభ దశలో ఉన్నట్లు చెప్పారు. ఆకుముడతను



నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50శాతం మందును రెండు గ్రాములు ఒక లీటరు చొప్పున పైరుపై పిచికారి చేయాలన్నారు. అగ్గితెగులు, పాముపొడ తెగులు నివారణకు ఊడోమొనాస్ అనే జీవశిలీంద్రనాశిని ఒక కిలో మందును ఒక ఎకరానికి ఎటువంటి వేరే మందులు కలప కుండా పిచికారి చేయాలని సూచించారు. హాజరైన రైతులందరికీ పొటాష్ వాడకం వల్ల వరిపైరుకి కలిగి ప్రయోజనాలను మండల వ్యవసాయాధికారి దేగల వెంకట్రామయ్య తెలిపారు. కార్యక్రమానికి వ్యవసాయ సిబ్బంది, కె.ప్రవల్లిక, గ్రామ వాలంటీర్లు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# సర్వీస్‌కమీషన్ నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగాల పోటీపరిక్షలు సజావుగా నిర్వహించాలి

**బాపట్ల,నవంబర్2,ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వ సర్వీస్‌కమీషన్ నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షలను సజావుగా నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా రెవిన్యూ అధికారి కె.లక్ష్మిశివజ్యోతి అధికారులను అదేశించారు.స్థానిక జిల్లా కలెక్టరేట్‌లోని తన కార్యాలయంలో ఏపిపిఎస్‌సి ఉద్యోగ అర్హత పరీక్షలు నిర్వహించడానికి తీసుకోవల్సిన చర్యల పై జిల్లా రెవిన్యూ అధికారులతో బుధవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ఏపిపిఎస్‌సి ఉద్యోగ అర్హత పరిక్షలు వేటపాలెం మండలంలోని సెంట్‌ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 3,4,6,7తేదిల్లో జరుగుతాయన్నారు. ఏపిపిఎస్‌సి



అర్హత పరిక్షలకు సుమారు 500 మంది అభ్యర్ధులు హాజరుకానున్నారన్నారు. ఏపిపిఎస్‌సి పరీక్షలకు హాజరుఅయ్యే అభ్యర్ధులు ఉదయం 8,45 గంటల లోపు పరీక్షా కేంద్రాల కు హాజరు కావాలన్నారు. ఉదయం పూట జరిగే పరిక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మద్యాహ్నం12 గంటల వరకు,మద్యాహ్నం జరిగే పరిక్షలు మద్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతున్నాయన్నారు.పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని తహశీల్దార్‌కు సూచించారు.పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను అదేశించారు.పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్ధులకు అనారోగ్య సమస్యలు తలెత్తకుండా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను అదేశించారు.పరీక్షా కేద్రాల వద్ద నిరంత విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులకుసూచించారు.ఈ సమావేశంలో ఎఏ పబ్లిక్ సర్వీస్ అసిస్టెంట్ సెక్రటరీ వెంకటరావు,సెక్షన్ అధికారి ప్రశాంత్‌కుమార్,చీరాల డిఎస్‌పి శ్రీకాంత్,డిఐఓ టి.వెంకటేశ ్వర్లు,సెంట్‌ఆన్స్ కాలెజి చీఫ్ సూపర్నిడెంట్ బాను ప్రకాష్,వేటపాలెం తహశీల్దార్ సంద్య,కలెక్టరేట్ పరిపాలన అధికారి పి.పార్వతి,తదితరులు పాల్గొన్నారు.

# బిసిల వృత్తికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**రేపల్లె, నవంబరు 2, ప్రభాతవార్త ః** ప్రభుత్వం అమలుచేస్తున్న నవరత్నాలు పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ పార్టీలకు అతీతంగా అందజేయటం జరిగిందని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. బుధవారంపట్టణంలోని 17,18 వార్డుల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికులకు నేతన్న నేస్తం పథకం అమలు చేస్తున్నారన్నారు. బిసిల



అబివృద్ధికి ప్రభుత్వం కృషిచేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర ్సన్ కట్టా మంగ సుబ్బారావు, వైస్‌ఛైర్మన్లు టికెవి గుప్త, జిప్రశాంత్, కౌన్సిలర్లు ఆకురాతి గంగమ్మ, అద్దేపల్లి వెంకటస్వామి, కె శోభన్‌బాబు, జాన్‌హనోక్, గడ్డం రాధాకృష్ణమూర్తి, మోపిదేవిరాజీవ్, మీసాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం క్యాంప్ కార్యాలయం వద్ద మహిళ ఆత్మహత్యాయత్నం

**తాడేపల్లి, నవంబరు 2, ప్రభాతవార్త ః** ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద బుధవారం ఓ మహిళ తన చేయి కోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. సిఎంను కలవటానికి పంపలేదని ఆవేదనతో ఆ మహిళ చేయి కోసుకుంది. మంత్రి దాడిశెట్టి రాజా గన్‌మెన్ వేధింపులపై మంగళవారం స్పందనలో ఫిర్యాదు చేసేందుకు మహిళ వచ్చినట్లు తెలుస్తుంది. కాగా చికిత్స నిమిత్తం మహిళను ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాలి ్స ఉంది.

# చెరువుకట్టలమీద నివాసం ఉంటున్న పేదల ఇళ్ళు తొలగించరాదు

**అమృతలూరు, నవంబరు 2, ప్రభాతవార్త ః** చెరువు కట్టలపై నివాసం ఉంటున్న పేదల ఇళ్ల తొలగించరాదని సిపిఎం నాయకులు అగస్టీన్ అన్నారు. బుధవారం ఈ విషయమై తహశీల్ధార్ మోహన్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాతల కాలంనుంచి 100 సంవత్సరాలకుపైగా పేదలు ఇళ్ళు నిర్మించుకుని నివాసం ఉంటున్నారన్నారు. ఉన్నఫళంగా ఖాళీ చేయాలని నోటీసులు ఇవటం దారుణమన్నారు. మండలంలోని 13 గ్రామాల్లో 330 మందికి నోటీసులు ఇచ్చారని, ఇచ్చిన నోటీసులను



ఉపసంహరించుకోవాలని, ఉన్నచోటుకు నివేశన స్థలపట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు చావలి రమేష్,పి రాజు, బాధితులు లంకా మరియదాసు, మన్నెం రాఘవులు, రాయుడు వెంకటేశ్వరరావు, మిద్దేపార్వతి, శొంఠివెంకటరత్తమ్మ, దేవరకొండ శినామణి, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సహకారంతో మహిళా మార్ట్

**నిజాంపట్నం, నవంబరు 2, ప్రభాతవార్త ః** మహిళల సహకారంతో మార్ట్ ఏర్పాటు చేస్తున్నామని డిఆర్‌డిఎ పిడి డాక్టర్ బి అర్జునరావు తెలిపారు. స్థానిక స్త్రీ శక్తి భవనంలో జరిగిన సమావేశంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళలకు తక్కువ ధరలకు నిత్యావసర వస్తువులు లభిస్తాయన్నారు. అనంతరం సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నాగలక్ష్మీ, డిపిఎం బ్యాంక్ లింకేజి లక్షణాచారి,



డిపిఎం చేయూత ప్రమీలరాణి, ఏరియా కో ఆర్డినేటర్ రమాదేవి, ఈఓపిఆర్‌డి ఊహారాణి, ఎపిఎం కృపాసాగర్, సిసిల, విఓఎలు గ్రామ సంఘాలసభ్యులు పాల్గొన్నారు.

# బైక్‌ను ఢీ కొన్న ఆర్టీసీ బస్సు

## -ఒకరు మృతి

**చెరుకుపల్లి, నవంబరు 2, ప్రభాతవార్త ః** బైక్‌ను ఆర్‌టిసి బస్సు ఢీకొన్న సంఘటనలో బైక్‌పై వెళుతున్న ఒకరు అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన చోటు చేసుకుంది. ఎస్ఐ వెంకటకొండారెడ్డి కథనం ప్రకారం మండలంలోని ఆరుంబాక పంచాయితీ శివారు యేమినేనివారిపాలెంకు చెందిన బండారు బాల మోహనరావు తన గ్రామం నుంచి చెరుకుపల్లికి బైక్‌పై వస్తున్నాడు. రేపల్లె నుంచి గుంటూరు వెళుతున్న ఆర్‌టిసి బస్సు భవానీపురంప్లాట్ల వద్ద ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీ కొన్నది. బైక్‌పై ఉన్న బాలమోహనరావు అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ విషయమై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

# పాలవెల్లువ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

## - మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వరరావు

**పొన్నూరు, నవంబర్ 2,ప్రభాతవార్త:**

మహిళలు ఆర్థికంగా స్వావలంభన సాధించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగనన్న పాల వెల్లువ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వరరావు కోరారు. మండల పరిధిలోని ములుకుదురు గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళలకు లబ్ది చేకూర్చేందుకు పాల వెల్లువ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. అమూల్ సంస్థతో ఒప్పందం చేసుకొని ఎక్కువ ధర చెల్లించే విధంగా ముఖ్యమంత్రి ప్రతే ్యకశ్రద్ధ పెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భవనం మారుతీ శేషమాంబ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాడు-నేడు పనులను వేగవంతం చేయండి

**ఇన్‌చార్జి కలెక్టర్ శ్యాంప్రసాద్**

**కారంపూడి, నవంబరు 2 ప్రభాతవార్త :** మండలంలో జరుగుతున్న నాడు-నేడు పనులను వేగవంతం చేయాలని ఇన్‌చార్జి కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. మండలానికి అదనపు తరగతి గదుల నిర్మాణానికి నాడు-నేడు ఫేజ్-2 కింద రూ. 1.40 కోట్లు విడుదల చేశారన్నారు. ఇప్పటికి రూ. 1.05 కోట్లకు పనులు జరిగాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులను నిర్లక్ష్యం చేస్తున్న ప్రధానోపాధ్యాయులు సక్రమంగా పనులు చేసి అదనపు తరగతి గదుల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పూర్తిస్థాయిలో పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేష్, హెచ్‌ఎంలు శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లుపాల్గొన్నారు.



# వాసవీ క్లబ్ మాచర్ల చెన్నకేశవ సమావేశం

**మాచర్ల, నవంబరు 2 ప్రభాతవార్త :** మాచర్ల పట్టణంలో బుధవారం వాసవీక్లబ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యాన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన రాష్ట్ర నేతలు పలు సేవా కార్యక్రమాలపై స్థానిక సభ్యులతో చర్చించారు. క్లబ్ సేవలను మరింత విస్తృత పరచాలని సూచించారు. ఈ సమావేశంలో మాచర్ల మున్సిపల్ వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు, వెంకట నాగేశ్వరరావు, మేడం నాగేశ్వరరావు, వెంకటలక్ష్మి, ఒరుగంటి చెన్నకేశవరావు తదితరులు పాల్గొన్నారు.



# ఎంవిరెడ్డి ఐ హాస్పటల్‌లో అరుదైన శస్త్ర చికిత్స

**నరసరావుపేట, నవంబర్ 2 ప్రభాతవార్త :** స్థానిక కోట సెంటర్‌లోని డాక్టర్ ఎం.వి.రెడ్డి హాస్పటల్ నందు 12 సంవత్సరాల బాలునికి అరుదైన కంటి శస్త్ర చికిత్సను నిర్వహించారు. వివరాలను బుధవారం జరిగిన విలేకర్ల సమావేశంలో డాక్టర్ సృజన, డాక్టర్ వివేకానం దరెడ్డిలు తెలియజేశారు. పట్టణానికి చెందిన యశ్వంత్ అనే బాలుడు కంటి సమస్యతో బాధ పడుతున్నట్లు తెలిపారు. కంటి వెనుక ఉన్న కణితిని తొలగించేందుకు ఆర్బీటాటాని అనే శస్త్ర చికిత్సను నిర్వహించినట్లు తెలిపారు. బాలుని తల్లిదండ్రులు కంటి చికిత్స కొరకు అనేక వైద్యశాలల్లో సంప్రదించడం జరిగిందన్నారు. ఫలితం లేకపోవడంతో ఎం.వి.రెడ్డి ఐ హాస్పటల్‌లో డాక్టర్ సృజనాను యశ్వంత్ తల్లిదండ్రులు సంప్రదించారు. అరుదైన వ్యాధిగా సిటి స్కాన్ ద్వారా వారు గుర్తించారు. వెయ్యి మందిలో ఒకరికి మాత్రమే ఈ జబ్బు వస్తుందన్నారు. విజయవాడ, హైదరాబాద్ వంటి పెద్ద నగరాలలో మాత్రమే కంటి వెనుక ఉన్న కణితిని తొలగించే శస్త్ర చికిత్సలు నిర్వహిస్తారని తెలిపారు. తొలిసారిగా జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో మత్తు డాక్టర్ నరేంద్రనాథ్ సహకారంతో విజయవంతంగా యశ్వంత్‌కు శస్త్ర చికిత్సను నిర్వహించామన్నారు. 24 గంటల పాటు డాక్టర్ ఎం.వి.హాస్పటల్‌లో డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా సేవలందిస్తున్నామని హాస్పటల్ డైరెక్టర్ డాక్టర్ ఎం.వివేకానందరెడ్డి ఈ సందర్భంగా వివరించారు.




# ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బ్లడ్ బ్యాంక్

**నరసరావుపేట, నవంబర్ 2 ప్రభాతవార్త :** పట్టణంలోని వైఎస్సార్ జిల్లా 200 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేసేందుకు ఒప్పంద పత్రాన్ని జిల్లా ఛైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి, సూపరింటెండెంట్ డాక్టర్ బి.వి.రంగారావుకు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ మొట్టమొదటి సారిగా రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్‌తో పాటు రక్త విడిభాగాల సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పల్నాడు బస్టాండ్ గవర్నమెంట్ హాస్పటల్‌లో ఈ మేరకు సూపరింటెండెంట్‌తో ఒప్పందం జరిగిందన్నారు. సుమారు రూ.2 కోట్ల విలువ చేసే రక్తం విభాగాల సెంటర్‌ను రాబోయే మూడు నెలల్లో పల్నాడు ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సంస్థ వైస్ ఛైర్మన్ శరత్‌బాబు, బత్తుల మురళి, శ్రీనివాసగుప్తా, రాము తదితరులు పాల్గొన్నారు.



# ఎంఏఎం ఫార్మసీ కళాశాలలో అల్లూరి జయహే

**నరసరావుపేట, నవంబర్ 2 ప్రభాతవార్త :** ఎంఏఎం ఫార్మసీ కళాశాలలో చిలకలూరిపేట రోటరాక్ట్ క్లబ్, ఎంఏఎం నేషనల్ సర్వీస్ స్కీం యూనిట్ల ఆధ్వర్యంలో బుధవారం అల్లూరి జయహే కార్యక్రమం నిర్వహించారు. రోటరీ అధ్యక్షులు తాళ్ళ అంజిరెడ్డి, జి.సాంబశివరావు, వెంకటనారాయణ, వెంకటేశ్వరరావు, డి.గిరికుమార్ పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా కళాశాల ఛైర్మన్ ఎంఆర్ శేషగిరిరావు హాజరయ్యారు. కార్యక్రమానికి ప్రిన్సిపాల్ ఎం.ప్రసాదరావు అధ్యక్షత వహించారు. ఎన్‌ఎస్‌ఎస్ ఆఫీసర్ లక్ష్మణ్, చేగు కార్తీక్, నాగరాజా, అధ్యాపకులు, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించారని తెలిపారు. ఆయన గొప్ప దేశభక్తుడని తెలియజేశారు. అమాయకులు, కొండజాతి ప్రజలను విప్లవవీరునిగా తీర్చిదిద్దారన్నారు. దేశ చరిత్రలో అల్లూరి సీతారామరాజు పాత్ర ఎప్పటికీ మరువలేనిదని వక్తలు తెలియజేశారు.



# విజేతలకు బహుమతుల ప్రధానం

**నకరికల్లు, నవంబర్ 2 ప్రభాతవార్త :** అవినీతి రహిత భారతదేశం అభివృద్ధి చెందే భారతదేశం అనే అంశంపై అవగాహన సదస్సును నిర్వహించగా సదస్సులో డిబెట్ పోటీలను నిర్వహించారు. డిబెట్ పోటీలలో విజేతలైన వారికి ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లుతో పాటు చైతన్యగోదావరి గ్రామీణ బ్యాంక్ ఛైర్మన్ టి.కామేశ్వరరావు, బాలాజీ, బ్యాంక్ అధికారులు విజేతలకు బహుమతులను అందించారు. విద్యార్థులు నిజాయితీ కలిగిన పౌరులుగా మెలిగి దేశ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.



# ప్రకాశం - కృష్ణా జట్ల మధ్య మ్యాచ్ డ్రా

**నకరికల్లు, నవంబర్ 2 ప్రభాతవార్త :** స్థానిక ఏసిఏ ఎస్‌కెఆర్‌బిఆర్ క్రికెట్ గ్రౌండ్ నందు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న సెంట్రల్ జోన్ అంతర్‌జిల్లాల పోటీలలో కృష్ణా - ప్రకాశం జిల్లాల జట్ల మధ్య జరిగిన మ్యాచ్ డ్రాగా ముగిసింది. బ్యాటింగ్ ప్రారంభించిన కృష్ణాజిల్లా జట్టు 315 పరుగులకు ఆలౌట్ అయ్యింది. ఆ జట్టులో దుర్గారావు 138 పరుగులు చేశారు. రెండవ ఇన్నింగ్స్ చేసిన ప్రకాశం జిల్లా జట్టు 114 పరుగులకు ఆలౌట్ అయ్యింది. కృష్ణా జట్టులో రూకేష్ ఆరు వికెట్లు సాధించారు. దీంతో మ్యాచ్ డ్రాగా ముగిసింది. ప్రకాశం జట్టుకు రెండు పాయింట్లు, కృష్ణా జట్టుకు ఒక పాయింట్ లభించింది. పోటీలను ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ మెంబర్ కె.వి.పురుషోత్తమరావు పర్యవేక్షించారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# త్వరలో చిలకలూరిపేట 100 పడకల ఆసుపత్రి ప్రారంభం

**: మంత్రి విడదల రజిని**

**చిలకలూరిపేట, నవంబర్2, ప్రభాతవార్త:** పట్టణంలో నూతనంగా నిర్మించిన 100 పడకల ఆసుపత్రిని అతి త్వరలో ప్రారంభించడం జరుగుతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. బుధవారం పట్టణంలోని 26వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్‌చేయ టం జరిగిందన్నారు. దానికి కావలసిన అన్ని మౌలిక వసతులుకూడా ఎర్పాటుచేయటం దాదాపు పూర్తయిందని వివరించారు. వార్డు పరిధిలో ఇంటింటికి తిరుగుతూ మూడున్నర సంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రి జగనన్న పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించారు. అదే విధంగా ఏ ఇంటికి ఎంత లబ్ది చేకూరిందో ముద్రించిన బుక్‌లెట్స్‌ను ఆయా ఇంటి యజమానులకు అందచేశారు. కావున రానున్న కాలంలో మూడున్నర సంవత్సరాలుగా సహయ సహకారాలు అందిస్తున్న జగనన్నకు అండగా నిలవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ మద్దిరాల విశ్వనాథం, పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, ముస్లిం మైనారిటి అధ్యక్షుడు బేరింగ్ మౌలాలి, వైసిపి నాయకులు సింగారెడ్డి కోటిరెడ్డి, వైసిపి కౌన్సిలర్లు, వార్డు నాయకులు పాల్గొన్నారు.



# న్యాయవిజ్ఞాన సదస్సు

**నాదెండ్ల, నవంబర్2, ప్రభాతవార్త:** సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న న్యాయ సమస్యలపై పలుసూచనలు మండల న్యాయసేవాధికార మండల సంఘ ఛైర్మన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వి సత్యలక్ష్మి ప్రసన్న చేశారు. మండలంలోని అమీన్‌సాహెబ్‌పాలెం గ్రామంలో మంగళవారం రాత్రి న్యాయవిజ్ఞాన సదస్సునిర్వహిం చారు. ఈ సదస్సుకు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జివిహెచ్‌యస్ ప్రసాద్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రజలకు న్యాయ సమస్యలు ఏవైనా ఉన్నట్లయిత కోర్టు దా ్వరా న్యాయం పొందవచ్చునని తెలియచేశారు. ఎపిపి చిట్టిబాబు మాట్లాడుతూ ప్రామిసరి నోట్లు, చెక్కుల ద్వారా ఎదుర్కొంటున్న సమస్యల గురించి ప్రజలకు వివరిం చారు. న్యాయవాది మాదాసు భానుప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో ఆర్‌టిఐ యాక్ట్ గురించి ప్రజలకు వివరించారు. ప్రభుత్వ కార్యాలయంలో సమాచారాని ్న తెలుసు కోవాలనంటే ఆర్‌టిఐ యాక్ట్ ద్వారా త్వరితగతిన సమాచారం పొందవచ్చునని అన్నారు. ఈ సమావేశంలో న్యాయవాదులురత్నరాజు, వీరయ్య, శ్రీనివాసరావు, రవీంద్ర, రాజేష్, శివనాయక్, పూర్ణజైకర్, పారాలీగల్ వాలంటీర్స్ చెన్నకేశవ రాంబాబు, ప్రత్తిపాటి సురేష్, రాజేంద్ర, అమీన్‌సాహెబ్ పాలెం గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు. చివరగా న్యాయమూర్తి సత్యలక్ష్మి ప్రసన్న న్యాయ విజ్ఞాన సదస్సుకు సంబందించిన కరపత్రాలను ప్రజలకు అందచేశారు.



# పట్టణ అభివృద్దిపై ప్రతిపక్షాల విమర్శలు సరికాదు

**: మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని**

**చిలకలూరిపేట, నవంబర్2, ప్రభాతవార్త:** పట్టణంలో అభివృద్ది పట్ల ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు సరికాదని మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, వైసిపి నాయకులు బుధవారం ఎరా ్పటుచేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ప్రతి వార్డులో అభివృద్ది పనులు రా ్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని సూచనల మేరకు జరుగుతున్నాయన్నారు. 38వ వార్డులో ప్రైవేటు స్థలాలలో నీరు నిల్వ ఉండటాన్ని కూడ ప్రతిపక్ష సభ్యులు తెలియచేయటం, పట్టణం చివరలో ఉన్న ఆ ప్రాంతంలో వర్షాల కారణంగా ప్రైవేటు స్థలాలలో మాత్రమే ఉన్నాయని వారు వివరించారు. 10వ వార్డులో అనేక సంక్షేమ కార్యక్రమాలు వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి ఆధ్వర్యంలో చేయటం జరిగిందన్నారు. 14వ వార్డులో జరిగిన గొడవ రెండు కుటుంబాల మద్య జరిగిందే కాని, దానిలో వైసిపి పార్టీ ప్రమేయం కానీ లేదన్నారు. దీనిని కూడా పతిపక్ష సభ్యులు మంత్రిపై ఆరోపణలు చేయటం సరికాదన్నారు. ప్రతి విషయాన్ని మంత్రికి సంబందం ఉందని ప్రతిపక్ష కౌన్సిలర్లు అనటాన్ని వారు ఖండించారు. 10వ వార్డులో ప్రతిపక్ష కౌన్సిలర్లు ఆర్‌టిఐ ద్వారా సేకరించిన సమాచారం అధికారుల పొరపాటువలన వచ ్చిందని ఆ అధికారులకు మెమొ కూడా జరీచేయటం జరిగిందని చైర్మన్ తెలిపారు. 10 వ వార్డులో 2సార్లుగా వైసిపినే గెలుస్తుందని వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి తెలిపారు. ఎవరో చెప్పిన మాటలు విన వార్డులో జరుగుతున్న అభివృద్దిని అడ్డుకోవటానికి ప్రయత్నించటం మంచి పద్దతి కాదని బేరింగ్ మౌలాలి తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ముస్లిం మైనారిటి కార్పోరేషన్ డైరక్టర్ షేక్ దరియావలి, పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ యం చిన్నా, వైసిపి నాయకులు ఖలీల్, సుజాత,తదితరులు పాల్గొన్నారు.



# సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

**నాదెండ్ల, నవంబర్ 2, ప్రభాతవార్త:** గణపవరం గ్రామంలోని సచివాలయ ఆవరణలో బుధవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని చిత్రపటాలకు పాలాభిషేక ం చేశారు. సచివాలయ సిబ్బంది ఉద్యోగాలను పర్మినెంట్ చేసినందుకు ఈ కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్బంగా కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మున్సిపల్ వైస్ ఛైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు, వైసిపి నాయకులు కెల్లంపల్లి సుందరరావు,సొసైటి అధ్యక్షుడు కాట్రు రమేష్, కౌన్సిలర్లు సుధాకర్, ఆదంవలి, పిల్లి సాగర్‌బాబు తదితరులు సచివాలయ సిబ్బందికి అబినందనలు తెలియచేశారు. ఈ సందర్బంగాఅందరూ మిఠాయిలు పంచుకున్నారు.



# తెదేపా 'మాటామంతి'లో పాల్గొన్న మహిళా నేతలు

**చిలకలూరిపేట, నవంబర్2, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో రాష్ట్ర తెలుగు మహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనిత ఆధ్వర్యంలో రాష్ట్ర, నియోజకవర్గ మహిళ నాయకులతో మాటామంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గాలలో చేపడుతున్న కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి జరీనా సుల్తానా, నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు అమరా రమాదేవి, ప్రధాన కార్యదర్శి పోపూరి లక్ష్మీ పాల్గొని నియోజకవర్గంలో టిడిపి మహిళలు చేస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు.




# వైకాపా పాలనలో ప్రతి కుటుంబానికి లబ్ధి

**: ఎమ్మెల్యే 'బొల్లా'**

**బొల్లాపల్లి, నవంబర్2, ప్రభాతవార్త:** వైకాపా ప్రభుత ్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ద్వారా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఏడాదికి సరాసరిన రూ. 1లక్ష వరకు ఆర్థిక లబ్ధి చేకూర్చడం జరుగుతుందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని లింగంగుంట తండా, ఎన్ఎస్‌కె తండా, గుమ్మనంపాడు గ్రామాల్లో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వైకాపాను మళ్లీ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పిట్టంబండలో బాదుడే-బాదుడు కార్యక్రమం

**వినుకొండ, నవంబర్ 2, ప్రభాతవార్త:** మండలంలోని పిట్టంబండ గ్రామంలో బాదుడే-బాదుడు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు బుధవారం పాల్గొన్నారు. గ్రామంలోని గ్రామస్తులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా తరలివచ్చారు. జీ.వీ గ్రామంలోని ప్రతి ఇంటి గుమ్మం వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకున్నారు. వైకాపా పాలన అత్యంత దారుణంగా ఉందని, వ్యవస్థలు నిర్వీర్యం అయ్యారని, ధరలు పెంచి ప్రజలపై మోయలేని భారం వేశారని విమర్శలు చేశారు. వైకాపాకు ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మక్కెన కొండలు, మాదాల కృష్ణ, కణాల వెంకటేశ్వరరెడ్డి, కర్నాటి వెంకటరెడ్డి, అంజిరెడ్డి, గద్దె వీర మస్తాన్‌రావు, మాదినేని ఆంజనేయులు, వీరగంధం పెదసుబ్బయ్య, వీరగంధం సుబ్బారావు, ఎర్రంరెడ్డి అంజిరెడ్డి, చల్లా ప్రసాద్, కానాల వెంకటేశ్వరెడ్డి, లగడపాటి శ్రీనివాసరావు, అన్నెం వెంకటేశ్వరరెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, మద్దుల వెంకటేశ్వరరెడ్డి, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# 25న కొత్త కొత్తపాలెంలో సెమీక్రిస్మస్

**వినుకొండ, నవంబర్2, ప్రభాతవార్త:** ఈ నెల 25న నూజెండ్ల మండలం కొత్త కొత్తపాలెం గ్రామంలో దయ ప్రాప్తురాలు ప్రార్థన మందిరం ప్రతిష్ట, సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఏఐసిసి రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ రోషన్ కుమార్ తెలిపారు. బుధవారం ఈ మేరకు గోడ ప్రతులను ఆవిష్కరించారు. ప్రత్యేక ప్రార్థనలకు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు.



# రాష్ట్ర బాస్కెట్‌బాల్ టీమ్‌కు వెల్లటూరు జెడ్పి విద్యార్థి ఎంపిక

**బొల్లావల్లి, నవంబర్2, ప్రభాతవార్త:** మండలంలోని వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పూజల దుర్గారావు సెప్టెంబర్ నెలలో జరిగిన రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాస్కెట్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబర్చి స్టేట్ టీమ్‌కు ఎంపికైనట్లు స్కూల్ పీడి బీరెళ్ళ శ్రీనివాసరావు తెలిపారు ఈ మేరకు స్కూల్ హెచ్ఎం, ఉపాధ్యాయులు ఎంపికైన విద్యార్థిని అభినందించారు.



# ఎర్రన్నాయుడుకు ఘన నివాళులు

**వినుకొండ, నవంబర్2, ప్రభాతవార్త:** దివంగత కేంద్ర మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నాయకులు కింజరాపు ఎర్రంనాయుడు 10వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటా నికి పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయు లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బుధవారం పట్టణంలోని టీడీపీ కారా ్యలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో జీ.వీ మాట్లాడుతూ సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చిన ఎర్రంనాయుడు టీడీపీ నేతగా జాతీయ స్థాయి రాజకీయాల్లో కీలకంగా ఎదిగి ప్రజలకు అందించిన సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో గమన్ననేని వెంకయ్య, పత్తి పూర్ణ, షమీం, పి.వి సురేష్, సౌదాగర్‌జానీ, గడిపూడి విశ్వనాథం, లగడపాటి శ్రీనివాసరావు, ఆయూబ్‌ఖాన్, పువ్వాడ కృష్ణ, గద్దె మస్తాన్‌రావు, సుంకర శ్రీను, వాసరెడ్డి లింగమూర్తి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఇరుకుపాలెంలో కుటుంబ వైద్యుని సేవలు

**సత్తెనపల్లి, నవంబర్ 2 ప్రభాతవార్త :** మండలంలోని ఇరుకుపాలెం గ్రామంలో కుటుంబ వైద్యుని (ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం) సేవల కార్యక్రమం జరిగింది. బుధవారం స్థానిక సచివాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో 72 మందికి వైద్యసేవలు అందించారు. అనారోగ్యం తో మంచంలో ఉన్న వాళ్ళను వైద్యులు డాక్టర్ జయకృష్ణ, డాక్టర్ సూర్యప్రకాష్, డాక్టర్ రోజా రాణిలు పరీక్షించి వైద్య సూచనలు చేశారు. ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దరువూరి సుజాత, ఆరోగ్య పర్యవేక్షకులు ఎ.పీటర్ డేమియన్, జోసెఫిన్ రాణి, చంద్రశేఖర్, ఏఎన్ఎంలు శాంతి, నీరజ,అన్నమణి,రావమ్మ,సి.హెచ్.ఓ.కీర్తి,కమల, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



# చేతివృత్తుల మనుగుల కోసం ఆర్థిక సహాయం

**పెదకూరపాడు, నవంబర్ 2 ప్రభాతవార్త :** చేతివృత్తుల మనుగడ కోసం మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో భానుప్రకాష్ ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషి తన కోసం, తన కుటుంబం కోసం శ్రమించాలన్నారు. వ్యవసాయమైనా, కుల వృత్తి అయినా తమ కష్టం, నైపుణ్యంతో తమ రెక్కల కష్టాన్ని నమ్ముకొని సమాజంలో నిజాయితీగా, గౌరవంగా జీవనోపాధి పొందుతున్న ఎందరో మిత్రులు, చిన్ననాటి స్నేహితులు మా స్వగ్రామం హుస్సేన్‌నగర్, ప్రస్తుత గ్రామాల్లో పరిస్థితుల వలన గాని, వారికి ఎదురయ్యే పలు సమస్యల వలన గాని, వారి వారి వృత్తుల్లో మనుగడ కోసం వారి అభ్యర్థన మేరకు బుధవారం హుస్సేన్‌నగర్ గ్రామంలో వారి ఉపాధి నిమిత్తం బిసి సోదరులు ఇరువురికి మాగులూరి ఫౌండేషన్ ద్వారా ఆర్థిక చేయూత నందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండవీటి ప్రసాద్, కుంచరపల్లి కిరణ్, కృష్ణారావు, అన్నంగి సురేష్, బెజవాడ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# స్పందన ఫిర్యాదులో పొరపాటు సమాచారం

**నరసరావుపేట, నవంబర్ 2 ప్రభాతవార్త :** స్పందన కార్యక్రమంలో పొరపాటు సమాచారం ఇచ్చామని టి.రాధాకృష్ణమూర్తి బుధవారం తెలియజేశారు. కాకాని సమీపంలో ప్రభుత్వ భూమిని తహశీల్దార్, విఆర్‌ఓలు కలిసి రియల్‌ఎస్టేట్ వ్యాపారులకు అనుకూలంగా ఇచ్చారని తాము స్పందనలో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. పొరపాటుగా సువర్ణ భూమి వారు ఆ పొలాన్ని తమ వెంచర్‌లో కలుపుకున్నారని చెప్పామన్నారు. అయితే సువర్ణ కుటీర్ డెవలపర్స్‌కు చెందిన వెంచర్‌లో ప్రభుత్వ భూమి కలిసి ఉందన్నారు. అధికారులు పూర్తి విచారణ చేయించాలని, ప్రభుత్వ భూమిని తిరిగి తీసుకోవాలని రాధాకృష్ణమూర్తి ఈ సందర్భంగా కోరారు.


# పఠాన్ కేవలం సినిమా కాదు.. అదొక ఎమోషన్: సిద్ధార్థ్ఆనంద్

బాలీవుడ్ బాద్‌షా, కింగ్ ఖాన్ షారుఖ్ ఖాన్ బర్త్‌డే నవంబర్ 2 సందర్భంగా పఠాన్ సినిమా టీజర్‌ను విడుదలచేశారు..ఏస్ డైరెక్టర్ సిద్ధార్థ్ ఆనంద్ తెరకెక్కిస్తున్న ఈ భారీయాక్షన్ చిత్రాన్ని ఆదిత్యాచోప్రా నిర్మిస్తున్నారు.. ఈచిత్రంలో షారుఖ్ ఖాన్, దీపిక పదుకొనే,, జాన్ అబ్రహం వంటి



స్టార్లు నటించారు.. టీజర్ రిలీజ్ చేసి అనంతరం డైరెక్టర్ సిద్ధార్థ్ ఆనంద్ మాట్లాడారు.. పఠాన్ గ్లింప్స్‌కు అంత ఆదరణ వస్తుందని మేం ఊహించలేదు.. చాలా రోజుల తర్వాత ఇలా ఓ సినిమా మీద ఇంత జెన్యూన్‌గా ఆర్గానిక్‌గా బజ్ ఏర్పడటం పఠాన్ సినిమాకే సాధ్యమైంది... ఇదంతా కేవల ం షారూఖ్‌ఖాన్ వల్లే జరిగింది.. ఆయనుకున్న అశేషమైన అభిమాన గణం వల్లే ఇదంతా సాధ్యమైంది.. షారూఖ్‌ఖాన్ బర్త్‌డే కంటే మాకు ఇంకా మంచి రోజు దొరకదు.. అందుకే ఈ టీజర్‌ను విడుదలచేశారు..ఎన్నో దశాబ్దాల నుంచి షారూఖ్‌ఖాన్ ప్రేక్షకులను అలరిస్తూనే ఉన్నారు. ఇపుడు పఠాన్ సినిమా ఆయనకు సరైన కమ్‌బాబయక్ చిత్రం అవుతుందన్నారు. నాలుగేళ్ల తర్వాత ఆయన తన అభిమానులకు సరైన చిత్రాన్ని అందివ్వబోతున్నారని అన్నారు..

## గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా 'భేదియా'



ప్రముఖ డిస్ట్రిబ్యూషన్‌సంస్థ గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ తాజా కాంతార చిత్రంతోమంచి హిట్ అందుకుంది.. ఇపుడు మరో హారర్, కామెడీ యూనివర్స్ సినిమాను తెలుగు ప్రేక్షకులకు అందించ టానికి సిద్ధమవుతోంది.. 2018లో అమర్ కౌశిక్, శ్రద్ధాకపూర్ , రాజ్‌కుమార్‌రావు నటించిన స్త్రీ సినిమాతో దినేషన్ నిజన్ నిర్మాతగా పరిచయం అయ్యారు. 2018లో వచ్చిన ఈ హారర్‌కామెడీ బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుంది.. 2018లో వచ్చిన స్త్రీ, 2021లో వచ్చిన రూహి తర్వాత, దినేష్ నిజన్ హారర్‌కామెడీ యూనివర్స్ లోవస్తున్న చిత్రం భేదియా. ఈచిత్రానికి అమర్ కౌశిక్ దర్శకత్వం వహించారు. హిందీ,, తమిళ, తెలుగులో పాన్‌ఇండియా స్థాయిలో నవంబర్ 25న థియేటర్లలోకి రానుంది.. అమర్ కౌశిక్ దర్శకత్వం వహించిన ఈచిత్రంలో కృతిసనోన్ కూడ ప్రధానపాత్రలోనటించింది.. ఇదివరకే విడుదలైన ఈచిత్రం ట్రైలర్‌కుమంచి స్పందన వచ్చింది.. ఈచిత్రంలో తోడేలు కాటుకు గురైన యువకుడిగా భాస్కర్ పాత్రలోవరుణ్ కన్పించనున్నారు. డాక్టర్ అనిక పాత్రను కృషి పోషిస్తోంది.. మేకర్స్ ఇపుడు ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నారు. ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ తెలుగులో గీత ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా భేదియా ను తెలుగులో విడుదల చేస్తున్నారు..

**నిజజీవితంలో అనూ ఇమ్మాన్యుయేల్ చాలా స్ట్రెయిట్ ఫార్వడ్ అమ్మాయి. కెరీర్‌లోవేసేప్రతి అడుగు మంచి స్థాయికి తీసుకెళ్లాలనే ఆలోచన ఉంటుంది. సింధూ పాత్ర కూడ అలాగే ఉంటుంది.. అది నాకు , సింధూకి ఉన్న పోలిక.. అని అనూఇమ్మాన్యుయేల్ అన్నారు. అల్లు శిరీష్ సరసన ఆమె నటించిన చిత్రం 'ఊర్వశివో ..రాక్షసివో..'.. రాకేష్ శశి దర్శకత్వం వహించారు. ఈచిత్రాన్ని జీఎ2 పిక్చర్స్ అల్లు అరవింద్ సమర్పణలో ధీరజ్ మొగిలినేని, విజయ్‌ఎం నిర్మించారు.. ఈనెల 4న ప్రేక్షకుల ముందుకు వస్తుందీ సినిమా.. ఈసందర్భంగా హీరోయిన్ అనూ ఇమ్మాన్యుయేల్ చెప్పిన విశేషాలు మీకోసం..**

## కుటుంబం మొత్తం చూడదగ్గ సినిమా



ఇందులో సింధూ అనే సాఫ్ట్‌వేర్ అమ్మాయిగా నటించా.. కెరీర్‌లో మంచిస్థాయికి ఎదగాలనే తపన ఉన్న అమ్మాయి., ఆమెకి ప్రేమ కావాలి... కానీ ప్రేమే జీవితం అనుకోదు.. అలాంటి అమ్మాయికి శ్రీకుమార్ అనే సింపుల్‌కుర్రాడు పరిచయంఅవుతాడు.. సింపుల్ కుర్రాడికి, కెరీర్ ఓరియెంటెడ్ అమ్మాయికి మధ్య ప్రేమకథ ఎలా నడిచింది అన్నదే కథ.. హీరో హీరోయిన్‌క్యారెక్టర్లు డిఫరెంట్ మైండ్ సెట్‌తో కాంట్రాస్ట్‌గా ఉంటాయి.. అదే సినిమాకు హైలెట్‌గా నిలుస్తుంది.. న్యూఏజ్ జానర్ కథ ఇది. యూత్‌ను బాగా ఇంపాక్ట్‌చేస్తుంది.

**అరవింద్‌గారు ముఖ్యకారణం:**

ఈ కథ ఎంపిక చేసుకోవటానికి చాలా కారణాలున్నాయి.. మొదట బన్నీవాస్ ఈ కథతో నా దగ్గరకు వచ్చారు. సబ్జెక్టు విన్నాకా చేయాలా? వద్దా? అనే సందిగ్ధంలో ఉన్నా.. చాలా మీటింగ్‌ల తర్వాత ఓ రోజులు అల్లు అరవింద్‌గారిని కలిశాను.. ఇలాంటి హీరోయిన్ ఓరియెంటెడ్ క్యారెక్టర్ చేస్తే బావుంటుంది.. డిఫరెంట్‌గా ట్రై చెయ్ అన్నారు..నేను ఇంటికి వెళ్లి ఆలోచనలో పడ్డా.. వెళ్తున్నపుడే నా డైలాగులు మాత్రమే కాకుండా ఫుల్‌స్క్రిప్టు నాకు ఇచ్చారు.. నా పాత్రకు సంబంధించిన స్క్రిప్టు కాకుండా పుల్‌స్క్రిప్టు చదవటం ఇదే మొదటిసారి ఫైనల్‌గా కథ, సింధూ పాత్ర అరవింద్‌గారి మాటలు నన్ను కన్విన్స్‌చేశాయి.. సింధూ పాత్రను ఓకే చేశా.,. సంగీతం సినిమాకు చాలా అసెట్ అవుతుంది.

**కుటుంబం మొత్తం చూసే సినిమా**

ఈసినిమాకు శిరీష్ హీరో అని నాకు ముందే తెలుసు.. ఈసినిమాకు ముందు ఎపుడూ శిరీష్‌ను కలవలేదు. పూజ రోజులన మొదటిసారిగా కలిశా.. డైరెక్టర్ కథ మొత్తం నెరేట్ చేశాక,., శిరీష్ కాఫీ షాప్‌లో కూర్చుని పాత్రల గురించి మాట్లాడుకున్నాం.. ఒకరి తత్వం గురించి ఒకరు తెలుసుకున్నాం.. శ్రీ. సింధై పాత్రలోల రియలిస్టిక్‌గా కన్పించటానికి సిద్ధమపడ్డాం.. స్క్రీన్‌పై మా ఇద్దరి మధ్య లవ్‌సీన్స్, కెమిస్ట్రీ ఎమోషన్స్ బాగా ఆకట్టుకుంటాయి.. శిరీష్ గుడ్ కోస్టార్.. సినిమా మేకింగ్ మీద చాలా పట్టుంది.. మ్యూజిక్, ఆర్ట్ , టెక్నికల్ ఇలా అన్ని విషయాలు మీద అవగాహన ఉంది.. నాతో మ్యూజిక్ గురించిఎక్కువగా మాట్లాడేవాడు.. దర్శకుడు డెడికేటింగ్ పర్సన్... అతనికి సినిమా తప్ప వేరే లోకం తెలీదు.. ఒక షాట్ ఇలా రావాలి.. అంటే అలా వచ్చేదాకా వదిలిపెట్టరు.. అతని డెడికేషన్ ఓర్పు, కథ చెప్పిన తీరుతోపాటు గీత ఆర్ట్స్ బ్యానర్ వాల్యూ కూడ నేనీ సినిమా చేయటానికి కారణం.. గీతా బ్యానర్‌లో వల్గర్ సినిమాలు రావని, కుటుంబం మొత్తం చూసే చిత్రాలు వస్తాయనే నమ్మకంఉంది కాబట్టే ఈ సినిమాచేశా... ఫ్యామిలీ మొత్తం కలిసి చూసి ఎంజాయ్ చేసే చిత్రమిది.

**నా చేతిలో ఏమీలేదు.**

కెరీర్ బిగినింగ్‌లోనే నేను పవన్‌కల్యాణ్, అల్లు అర్జున్, నాగచైతన్య వంటి స్టార్ల సరసన యాక్ట్‌చేశా.. ఎవరితోయాక్ట్ చేసినా కథ, బ్యానర్ గురించి ఆలోచిస్తా... నాకు అవకాశాలు రావటం లేదు అన్నది కరెక్టు కాదు.. కాకపోతే వరుసగా సినిమాలు చేయటం లేదు.. నేను చేసిన సినిమాలు ఆడలేదేమో కానీ నటిగా నేను ఫెయిల్ అనే మాట ఎక్కడా విన్పించలేదు.. అనూ కళ్లతో అభినయించగలదు అనే మార్క్ సంపాదించుకున్నా..పాత్రకు న్యాయంచేయటం వరకే నా చేతిలో ఉంది.. అంతకు మించి ఏదీ నా చేతిలోఉండదు.. దర్శకుడు చెప్పింది చేస్తాం.. ఇచ్చిన డైలాగ్ చెబుతామంతే. సక్సెస్ నా చేతిలో లేదు..

**తదుపరి చిత్రాలు:**

ప్రస్తుతం రవితేజ గారితో రావణాసుర చిత్రంలో నటిస్తున్నా.. చాలాక్రేజీ క్యారెక్టర్ అది. ఓటిటి మీద కూడ దృష్టిపెట్టాను.. ఓఆఫర్ వచ్చింది.. ఆ వివరాలు తర్వాత చెబుతా.




# నటిగా నన్ను కొత్తగా ఆవిష్కరించిన 'మిలి': జాన్వీకపూర్

జాన్వీకపూర్ టైటిల్ పాత్రలోనటించిన చిత్రం మిలి...మాతుకుట్టి గ్జేవియర్ దర్శకత్వం వహించారు. ఈచిత్రాన్ని బోనీకపూర్ నిర్మించారు.. నవంబర్ 4న ఈచిత్రం రిలీజ్ కానుంది.. ఈసందర్భంగా బుధవారం హైదరాబాద్‌లోమీడియా సమావేశంనిర్వహించారు.. జాన్వీ కపూర్ మాట్లాడుతూ, డైరెక్టర్‌గారు స్టోరీచెప్పినపుడు మిలిచిత్రంతోనటిగా నన్ను నేను కొత్తగా ఆవిష్కరించుకునే అవకాశం ఉందనిపించిందన్నారు.. రోల్ ఛాలెంజింగ్‌గా అన్పించిందన్నారు.సినిమా చూసిన తర్వాత నాన్న చాలా ఎగ్జయిట్ అయ్యారని, నన్ను తనని తెరపై చూసుకున్నట్టు అన్పించిందన్నారు.. మా నాన్నగారితో నేను చేసిన తొలిసినిమా మాతుకుట్టి సార్‌తో కలిసి నటించటం చాలా లక్కీగా అన్పించిందన్నారు.



18 డిగ్రీల టెంపరేచర్‌లో 22 రోజులపాటు చిత్రీకరించామన్నారు..ఇలాంటి పరిస్థితుల్లో షూటింగ్ చేయటం చాలా కష్టం అని అన్నారు. నాన్నగారు నిర్మాతగా ఎలాంటి వ్యక్తో నేను ప్రత్యే కంగా చెప్పాల్సిన పనిలేదని, మంచి మనసున్న నిర్మాత అని అంటుంటారని అన్నారు. ఈసినిమా సమయంలోనూ అది నిజమని ప్రూవ్ చేశారన్నారు.నటిగా 15-16 గంటల పాటు ఫ్రీజర్‌లో ఉండ టం అంటే చిన్న విషయంకాదని, చాలా ఇబ్బంది పడ్డ సందర్భాలున్నాయని అన్నారు. అయితే ఇలాంటి పాత్రలో నటించటం వల్ల మానసికంగా మరింత బలంగా తయారయ్యానని అన్నారు. దక్షిణాది ప్రేక్షకులు మా అమ్మకి, నాన్నకి ఎంత ప్రేమను అందించారో ప్రత్యేకంగ ఆనేను చెప్పన వసరం లేదన్నారు.నేను కూడ చాలా రోజులుగా సౌత్‌లో ఓ సినిమా చేయాలని అనుకుంటున్నానని, త్వరలోనే చేసే అవకాశం ఉందని అన్నారు.. సన్నీకౌశల్ మాట్లాడుతూ, హైదరా బాద్ ప్రజలు చూపిస్తున్న ప్రేమాభిమానాలకు ధన్యవాదాలు అని తెలిపారు. మిలి విషయానికొస్తే థ్రిల్లింగ్ మూవీ యే కాదు. ఇప్పటి వరకు తెరపైచూడని రిలేషన్‌ను ఎలివేట్ చేసే సినిమాగా అన్పించింద న్నారు. అందుకు బోనీసార్ అడగ్గానే వెంటనేఓకే చెప్పేశానని అన్నారు. బోనీ కపూర్ మాట్లా డుతూ, నేను డైరెక్టుచేసిన వాటిలో 14-15 చిత్రాలు హైదరాబాద్‌లో చిత్రీకరించటం జరిగిందని, ఇక్కడి వారితో నాకు మంచి అనుబంధం ఉందనానరు. నా సతీమణి శ్రీదేవికి తెలుగు సినిమా ఎలాంటి ఆదరణ చూపించిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు అని అన్నారు. ఇపుడు నాకుమార్తె జాన్వీకి కూడ అదే తరహా ప్రేమాభిమానాలు దక్కు తాయని ఆశిస్తున్నానని అన్నారు.. షూటింగ్ చేస్తున్న సమయంలో జాన్వీ, డైరెక్టర్ మాతుకుట్టి ఇద్దరూ అనారోగ్యానికి గురయ్యారని, కానీ షూటింగ్ ఎలాచేయాలనే దానిపై కాంప్రమైజ్ కాలేదని అన్నారు.

**కర్ణాటక సీనియర్ పొలిటీషియన్ జమీర్ అహ్మద్ కుమారుడు జైన్ ఖాన్, దర్శకుడు జయతీర్థ దర్శకత్వం వహించిన పాన్‌ఇండియా మూవీ బనారస్ మూవీతో సినీరంగ ప్రవేశం చేస్తున్నారు. బనారస్ సిటీ నేపథ్యంలో సాగే ఆహ్లాదకరమైన ప్రేమకథగా రూపొందుతోంది.. ఈచిత్రంలో సోనాల్ మొంటెరో హీరోయిన్‌గా నటిస్తోంది.. ఎస్‌కె ప్రొడక్షన్స్ బ్యానర్‌పై తిలకరాజ్ బల్లాల్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. సతీష్ వర్మ ఈచిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తున్నారు.. ఈచిత్రం ఈనెల 4న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఈసందర్భంగా చిత్ర దర్శకుడు జయతీర్థ మీడియాతో మాట్లాడారు..**



## తెలుగు ప్రేక్షకుల గొప్పతనం ఇది..

**బనారస్ సినిమా ఎలా ఉండబోతోంది?**

నా గత చ్త్రిరం బెల్‌బాటమ్ 2019లోవిడుదలైంది.. మార్చినెలలో ఎస్‌కె ప్రొడక్షన్స్ హౌస్ జైద్‌ఖాన్‌ను లాంచ్ చేయమని నన్ను సంప్రదించింది.. జైద్‌ఖాన్‌కు పొలిటికల్‌గా ఒక స్టార్ ఇమేజ్ ఉంది.. జైద్ నాన్నగారు ప్రముఖ రాజకీయనేత,, జైద్‌ను లాంచ్ చేయటం అంటే ఒక ఒత్తిడి ఉంటుంది.. అయితే ఒక దర్శకుడిగా నాకు పూర్తిస్వేచ్ఛ కావాలి.. ఎలాంటి ఒత్తిళ్లు ఉండకూడదని వారిని కోరాను.. నా కోరికను అంగీకరించారు.. నాకు పూర్తిస్వేచ్ఛ ఇచ్చారు. ఒక ప్రేమకథను వైవిధ్యంగా ప్రజంట్ చేయాలని భావించాను.. నేను చెప్పిన కథ జైద్‌కు చాలా నచ్చింది.. మూడు నెలలు స్క్రీన్‌ప్లేరాశాను..నేను నాటకరంగం నుంచి సినిమాల్లోకి వచ్చాను.. సినిమాల్లోకి రాకుమందు నటనలో శిక్షణ ఇచ్చేవా డిని, ఇది కొత్త హీరోతోసినిమాలు చేసేటపుడు ఉపయోగపడింది.. ఈసినిమాలో పాత్రకు తగ్గట్టు జైద్‌కు శిక్షణ ఇచ్చాను.. అలాగే ఈసినిమా కోసం కాశీ,బనారస్ పర్యటించిన తర్వాతి షూటింగ్ మొదలుపెట్టాను.

**జైద్‌ఖాన్ లాంటి కొత్త నటుడితో సినిమాచేయటం ఎలా అన్పించింది?:**

బెల్‌బాటమ్ చేసినపుడు రిషబ్‌శెట్టి కూడ కొత్తే.. రిషబ్ మంచి దర్శకుడు.. అయితే హీరోగా అదే అతనికి తొలి సినిమా.. ఆ పాత్రకి తగ్గట్టు అతన్నిమలచుకున్నా.. ఇప్పటి వరకు ఏడుసినిమాలు చేస్తే నాలుగు సినిమాల్లో కొత్తవారితోనే చేశాను..

**బనారస్ షూటింగ్ ఎదుర్కొన్న సవాళ్లు ఏంటి?**

50శాతం షూటింగ్ బనారస్‌లో నే చేశాం.. 2019 సెప్టెంబర్‌లోషూటింగ్‌కు వెళ్లినపుడు వరదలు వచ్చాయి. 2,3 డిగ్రీల ఉష్ణోగ్రత వద్ద షూట్ చేయటం ఒక సవాలు.. అయితే స్థానికులు సహకరిం చారు.

**వైజాగ్, హైదరాబాద్ వెళ్లినపుడు మంచి స్పందన వచ్చింది కదా?**

అవును.. తెలుగు ప్రేక్షకుల గొప్పతనం ఇది.. కంటెంట్ నచ్చితే భాషలకు అతీతంగా ఆదరిస్తారు..బనారస్ ట్రైలర్ పాటలు వారికి నచ్చాయి.. నా బెల్‌బాటమ్ సినిమానుకూడ ఓటిటిలో పెద్దహిట్ చేశారు. ఇపుడు జైద్ లాంచింగ్‌కు ముందేగొప్ప ప్రేమను పంచారు.. సినిమాచూసిన తర్వాత మరింతగా ప్రేమిస్తారు.

**కొత్తగా చేయబోయే సినిమాలు?**

బనారస్ తర్వాత కైవ.. అనేసినిమాచేస్తున్నాను.. ఇప్పటికే షూటింగ్ మొదలైంది..జనవరిలో బెల్‌బాటమ్2 ఉంటుంది.

# అందరినీ ఎంటర్‌టైన్‌చేస్తుంది: హీరో నవీన్ చంద్ర

యంగ్ హీరోనవీన్ చంద్ర హీరోగా భద్ర ప్రొడక్షన్స్ బ్యానర్‌నిర్మాణంలో శ్రీనివాస్ రాజు రూపొందించిన సస్పెన్స్‌థ్రిల్లర్ తగ్గేదే లే.. నవంబర్ 4న సినిమా రిలీజ్ అవుతోంది.. తాజాగా ఈచిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.. నవీన్‌చంద్రమాట్లాడుతూ, ఈ చిత్రం ఫస్ట్ లాక్‌డౌన్ ,సెకండ్ లాక్‌డౌన్ మధ్యలో జరిగింది.. ఆ సమయంలో షూటింగ్‌లుకూడ జరగక అందరికీ ఇబ్బ ందులు ఏర్పడ్డాయి.. కానీ భద్ర ప్రొడక్షన్ మాత్రం ముందు అందరినీ పేమెంట్స్ ఇచ్చేశారు.. వ్యాక్సినేషన్ చేయించారు.. నిర్మాత సిపి రెడ్డిగారికి థాంక్స్.. ముందు లవ్‌స్టోరీ అన్నారు.




రొమాన్స్ చాలా ఎక్కువ ఉంది.. ఎలా అని అనుకున్నాను.కానీ ఇందులోకి సడెన్‌గా దండుపాళ్యం గ్యాంగ్ వచ్చింది.. మూడు స్టోరీలను ఇందులో అద్భుతంగా సెట్ చేశారు..లవ్, యాక్షన్, వెంజెన్స్ ఇలాఅన్నీ కూడ ఇమిడ్చి పెట్టారు. ఈచిత్రం అద్భుతంగా వచ్చింది. .అందరికీ నచ్చుతుంది.. మకరంద్ లాంటి నటుల తో కలిసి నటించటం హ్యాపీగా ఉంది.. అనన్య, దివ్యలు అద్భుతమైన నటులు, సినిమా కోసం పనిచేసిన ప్రతిఒక్కరినీ థాంక్స్ నవంబర్4న ఈచిత్రం రాబోతోందని అన్నారు. కార్యక్ర మంలో సంగీత దర్శకుడు చరణ్ అర్జున్, మకరంద్ దేశ్ పాండే, పూజా గాంధీ, బెక్కెం వేణుగోపాల్, నిర్మాత ప్రేమ్ కుమార్, అనన్యరాజ్, డైరెక్టర్ శ్రీనివాస్‌రాజ్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ రాజా రవీంద్ర మాట్లాడారు.

## 'ఫుల్ బాటిల్' నుంచి సత్యదేవ్ ఫస్ట్‌లుక్



భిన్న పాత్రలతో మంచి నటుడిగా సత్యదేవ్ తెలుగు ప్రేక్షకుల్లో ముద్ర వేశారు.. విలన్‌గానూ సత్యదేవ్ అందరినీ మెప్పించారు.. ప్రస్తుతం మరో కొత్త సినిమాతో సత్యదేవ్ అందరినీ పలకరించబోతున్నారు.. ఫుల్‌బాటిల్ అంటూ రాబోతున్న ఈచిత్రాన్ని రామాంజనేయులు జవ్వాజి, ఎస్‌డీ కంపెనీ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.. స్రవంత్ రామ్‌క్రియేషన్స్ బ్యానర్‌పై ఈసినిమాను తెరకెక్కి స్తున్నారు. శరణ్ కొప్పిశెట్టి ఈ ఫుల్‌బాటిల్ సినిమాకు డిఫరెంట్ స్టోరీ, స్క్రీన్‌ప్లేతోకొత్తగా తెరకెక్కిం చారు. ఈ మధ్యే విడుదలచేసిన ఈ మూవీ కాన్సెప్ట్ పోస్టర్‌కు విశేషమైన స్పందన లభించింది..ఇక నేడు ఈసినిమా నుంచి సత్యదేవ్ పాత్రకు సంబంధించి ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు.ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో సత్యదేవ్‌ను చూస్తుంటే ఈచిత్రం పూర్తిగా వినోదాత్మకంగా తెరకెక్కించినట్టు కన్పిస్తోంది.. పోస్టర్‌లో కాకినాడ పరిసర ప్రాంతాలు, ఆటో,సత్యదేవ్ కళ్లజోడు ఇవన్నీచూస్తుంటే ఫుల్ ఫన్ గ్యారెం టీ అన్పిస్తోంది.. మెర్యూ బ్రీ సూరి పాత్రలో సత్యదేవ్ అందరినీ అలరించనున్నారు.. సినిమా ఎంత వినోదాత్మకంగా ఉండబోతోందో ఈ పోస్టర్ చెప్పకనే చెప్పేసింది.. సత్యదేవ్ ప్రస్తుతం గాడ్‌ఫాదర్, రామ్ సేతు వంటి సినిమాలతో ఆడియెన్స్‌ను మెప్పించారు.. ఈ రెండు చిత్రాల్లో అద్భుతమైన నటనను కనబర్చిన సత్యదేవ్.. ఈసినిమాతో మరోసారి సర్‌ప్రైజ్ చేయను న్నారు..షూటింగ్ పూర్తయింది.. పోస్ట్‌ప్రొడక్షన్‌కార్యక్రమాలు కూడ ప్రారంభమయ్యాయి..

**ప్రామిసింగ్ హీరోసంతోష్ శోభన్, దర్శకుడు మేర్లపాక గాంధీ తాజా చిత్రం లైక్‌షేర్ అండ్ సబ్‌స్క్రైబ్... వెంకట్ బోయనపల్లి నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్‌తోకలిసిఅముక్త క్రియేషన్స్ నిర్మిస్తున్నారు.. ఈచిత్రంలో సంతోష్ శోభన్ సరసన ఫరియా అబ్దుల్లా కథానాయికగా నటిస్తోంది.. నవంబర్ 4న ప్రేక్షకులముందుకు వస్తున్న నేపథ్యంలో దర్శకుడు మేర్లపాక గాంధీ మీడియాతో మాట్లాడారు..**



## చిరంజీవిగారి రూపంలో మాకు అద్భుతం జరిగింది.

**ఎంఎంబి మాల్‌లో ప్రమోషన్ ప్లాన్ ఎవరిది?**

ఎఎంబిలోలైక్‌షేర్, సబ్‌స్క్రైబ్ బుకింగ్స్ ఓపెన్ అయ్యాయని షూట్ చేయటానికి వెళ్లాం.. అయితే సినిమా వస్తుందని ఎంతమందికి తెలుననే ఒక ఆలోచన వచ్చి షూట్ చేయమని చెపా ్పను.. చాలామంచి స్పందన వచ్చింది..

**లైక్ షేర్ అండ్ సబ్‌స్క్రైబ్ స్టోరీ ఐడియా ఎపుడు వచ్చింది?**

లాక్‌డౌన్ సమయంలో అందరికీ తీరిక దొరికింది.. అపుడే ఆచలా మంచి యూట్యూబ కంటెంట్‌కు అలవాటు పడ్డారు. ఆ సమయంలోఎలాగూ బయటికి వెళ్లలేం కాబట్టి కనీసం ట్రావెల్ వీడియోస్ చూస్తే బయటికి వెళ్లినఫీలింగ్ ఉంటుందని ఎక్కువగా ట్రావెల్ వ్లాగ్ వీడియోస్ చూశాను.. అదిచాలా నచ్చింది.. ప్రదేశాలు గురించి, వాటి చరిత్ర గురించి చెప్పటం చాలా ఇంట్రెస్టింగ్‌గా అన్పించింది.. ఒక యూటూ ్యబర్ కథ చేస్తే బాగుంటుందని కథ చేస్తే బావుంటుందనే ఆలోచన మొదలైంది.. ట్రావెల్ వ్లాగర్‌కి ఉన్న కష్టాలు, ప్రమాదాలు, సవాళ్ల బ్యాక్‌డ్రాప్‌లో సినిమాను ప్లాన్ చేశాం..

**ట్రావెల్ వ్లాగ్, యూట్యూబర్‌లైఫ్‌తో లిమిటెడ్ ఆడియెన్స్ రిలేజ్ చేసుకుంటారు కదా. కామన్ ఆడియెన్స్‌కు ఈ కథ ఎంత రిలేటెడ్‌గా ఉంటుంది?**

లైక్‌షేర్ సబ్‌స్క్రైబ్ కథ చాలా హిలేరియస్‌గా ఉంటుంది.. హీరో,హీరోయిన్ ఇద్దరూ ట్రావెల్ వ్లాగర్స్, వీరి మధ్య ఫైట్ చాలా ఆసక్తికరంగా ఉంటుంది. ట్రావెల్ వీడియోలు షూట్ చేసి క్రమంలో ఎలాంటి ప్రమాదం ఎదురుకున్నా రనేది కూడ చాలా ఇంటరెస్టింగ్‌గా ఉంటుంది.. ఈచిత్రం నుంచి చివరి ఫ్రేమ్ వరకు ఒకే లాఫ్‌రైడ్‌గా ఉంటుంది.. అండర్ కరెంట్‌గా ఒకసమస్య రన్ అవుతూనే ఆ పరిస్థితి నుంచి వచ్చే సిట్యువేషనల్‌కామెడీ అద్భుతంగా ఉంటుంది.

**మీ సినిమాల్లో స్క్రీన్‌ప్లే స్పెషల్ ఎట్రాక్షన్ కదా... మరి ఇందులో ఎలా ఉంటుంది?**

లైక్ షేర్ అండ్ సబ్‌స్క్రైబ్ స్క్రీన్‌ప్లే డిఫరెంట్‌గా ఉంటుంది.. ప్రతి 15 నిముషాలకు కథలో ఒక ఛేంజ్ ఓవర్, మలుపు ఉంటుంది.. సిట్యువేషనల్ కామెడీ ప్రధాన ఆకర్షణగా ఉంటుంది..

**సంతోష్ శోభన్, ఫరియా అబ్దుల్లా లీడ్‌రోల్స్‌లో ఎలా చేశారు?**

సంతోష్ శోభన్‌తో ఏక్‌మినీ కథ చేశాను.. అందులో తన నటన బాగా నచ్చింది.. లైక్‌షేర్ సబ్‌స్క్రైబ్‌లో ఒక యూట్యూబర్‌గా యంగ్‌యాక్టర్ కావాలని సంతోష్‌తో కథ చెప్పటం జరిగింది.. తనకు చాలా నచ్చింది.. అలాగే జాతిరత్నాలు తర్వాత ఫరియా అబ్దుల్లా ఈసినిమా చేసింది.. తను సహజంగా ఎలా ఉంటుందో సినిమాలో కూడ అలాగే కన్పించింది. ఇద్దరూ పర్ఫెక్ట్‌గా సరిపోయారు..

**సుదర్శన్, బ్రహ్మాజీ పాత్రలు గురించి?**

సుదర్శన్ ట్రావెల్ వ్లాగ్ షూట్ చేసే డిఓపిగా దాదాపు సినిమా అంతా అంటాడు.. ఈపత్రలో చాలా ఫన్నీగా ఉంటాడు.. ఇందులో పిపిఎస్ అనే గ్యాంగ్ ఉంటుంది.. దానికి హెడ్‌గా కన్పిస్తారు బ్రహ్మాజీ. చాలా రోజుల తర్వాత బ్రహ్మాజీ గారు అద్భుతంగా చేసిన క్యారెక్టర్ అని నాకు అన్పించింది. ఆయన పాత్ర దాదాపుగా సినిమా అంతా కూడ ఉంటుంది..

**ప్రభాస్‌గారు ఈసినిమా కోసంఆసక్తిచూపిస్తున్నట్టు ఉన్నారు?**

యూవీ క్రియేషన్స్, ప్రభాస్‌గారు మాకు వెరీ క్లోజ్.. వారిబ్యానర్‌లోసినిమాలుచేశాం... తర్వాత కూడ చేయబోతున్నాను.. నా సంతోష్ శోభన్ సినిమా అంటేతప ్పకుండా యూవీ క్రియేషన్స్ హెల్ప్ చేస్తుంది.


**ఈసినిమా ప్రమోషన్స్‌లోచిరంజీవిగారు కూడ కలిసొచ్చారు కదా?**

నిజంగా ఇది అనుకోకుండా జరిగింది.. వాల్తేరు వీరయ్య టీజర్‌లో లైక్‌షేర్ సబ్‌స్క్రైబ్ అనే డైలాగ్ వాడగానే అందరూ మమ్మలి ట్యాగ్‌చేశారు.. చాలా ఆనందంగా అన్పించింది. ఏదో అద్భుతంగా జరగాలని ఎదురు చూశాం.. చిరంజీవిగారి రూపంలో మాకు అద్భుతం జరిగింది.

**కొత్తగా చేయబోతున్న సినిమాలు?**

స్క్రిప్టు పనులు జరుగుతున్నాయి.. పెద్దసినిమా చేయాలనే మూడ్‌లో ఉన్నా.. జవాన్ నిర్మాత కృష్ణగారు, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, యూవీ క్రియేషన్స్ అలాగే నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లోకూడ ఒక సినిమాచేయాలి.

## 'మట్టి కుస్తీ' ఫస్ట్ లుక్ విడుదల



మాస్ మహారాజా రవితేజ,విష్ణు విశాల్ సంయుక్తంగా నిర్మిస్తున్న స్పోర్ట్స్ డ్రామా మట్టికుస్తీ ..ఆర్‌టి టీమ్ వర్క్స్, విష్ణువిశాల్ స్టూడియోస్ బ్యానర్లపై రూపొందుతున్న ఈ చిత్రానికి చెలా అయ్యావు దర్శకత్వం వహిస్తున్నారు. విష్ణువిశాల్‌కు జోడీగా ఐశ్వర్యలక్ష్మి హీరోయిన్‌గా నటిస్తోంది. తాజాగా రవితేజ ఈసినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదలచేశారు.. పోస్టర్ లోవిష్ణు విశాల్ స్టార్‌రెజ్లర్‌గా రింగ్‌లో బిగ్‌ఫైట్ కు రెడీ అవుతున్నట్టు కన్పించారు.. రెజ్లింగ్ డ్రెస్‌లో కండలు తిరిగిన శరీరంతో ఆకట్టుకున్నారు. మట్టికుస్తీ కథ గ్రామీణ నేపథ్యంలో సాగుతుంది.. ఈచిత్రానికి జస్టిస్‌ప్రభాకరన్ సంగీతం అందిస్తున్నారు.. షూటింగ్ పార్ట్ పూర్త యింది.. ప్రస్తు తం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగు తున్నాయి.. డిసెంబర్ లో సినిమాను విడుదల చేయనున్నారు.

# రాజస్థాన్ కాంగ్రెస్‌లో మళ్లీ ముసలం




## సిఎం గెహ్లాట్ తీరుపై సచిన్ పైలట్ తీవ్ర విమర్శలు

**జైపూర్, నవంబరు 2:** రాజస్థాన్ కాంగ్రెస్‌లో మళ్లీ ముసలం పుట్టింది. సిఎం అశోక్ గెహ్లాట్ తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు సీనియర్ నేత సచిన్ పైలట్. గుతాంనబీ ఆజాద్ లాగేపార్టీకి నమ్మకద్రోహం చేసేందుకు గెహ్లాట్ కుట్ర చేస్తున్నారని విమర్శిఁచారు సచిన్ పైలట్. పార్లమెంట్‌లో ఆజాద్‌ను పొగిడిన తర్వాత ఏం జరిగిందో అందరికి తెలుసన్నారు. ప్రధాని మోడీని అశోక్ గెహ్లాట్ ఆకాశానికి ఎత్తడం, దానికి బదులుగా ఆయన్ను మోడీ ప్రశంసల్లో ముంచెత్తడం చాలా ఆశ్చర్యకరమైన పరిణామమన్నారు సచిన్ పైలట్. సెప్టెంబరు 25న సిఎల్పీ సమావేశాన్ని ఏర్పాటు చేయకపోవడంపై సిఎం అశోక్ గెహ్లాట్ కాంగ్రెస్ హైకమాండ్‌కు, సోనియా గాంధీకి క్షమాపణలు చెప్పారిన అన్నారు సచిన్ పైలట్. సిఎల్పీ సమావేశానికి ఎమ్మెల్యేలు హాజరుకాకపోవడం క్రమశిక్షణారాహిత్యమే అవుతుందని కాంగ్రెస్ హైకమాండ్ కూడా ప్రకటించిందన్నారు. అశోక్ గెహ్లాట్ మోడీ పరస్పర ప్రశంసలను కాంగ్రెస్ అధిష్టానం సీరియస్‌గా తీసుకోవాలన్నారు సచిత్ పైలట్. రాజస్థాన్‌లోని బాంస్‌వాఢా జిల్లా మాన్‌గఢ్ ధామ్ వద్ద ధ్ద భిల్ ఆదివాసీలు, ఇతర తెగల ప్రజలనుద్దేశించి మోడీ మాట్లాడారు. ఈ వేదికపై రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్ ముఖ్యమంత్రులు అశోక్ గెహ్లాట్, శివరాజ్ సింగ్ చౌహాన్, భూపేంద్ర పటేల్ ప్రధానితో వేదిక పంచుకున్నారు. మహాత్మాగాంధీ జనడయాడిన దేశానికి, ప్రజాస్వామ్య మూలాలు బలంగా ఉన్న దేశానికి ప్రధాని కావడంతో మోడీ ఏ దేశం వెళ్లినా అమితమైన గౌరవం పొందుతున్నారని ప్రశంసించారు అశోక్ గెహ్లాట్.

భారత్‌లో ప్రజాస్వామ్యం సజీవంగా ఉందని అన్నారు. గెహ్లాట్, తాను సిఎంగా ఉన్న రోజుల్ని మోడీ గుర్తుచేసుకున్నారు. ముఖ్యమంత్రులుగా తాను, గెహ్లాట్ కలిసి పనిచేశామని, ఆయనకు ఎంతో పాలనా అనుభవం ఉందని అన్నారు. వేదికపై కూర్చొన్న ముఖ్యమంత్రుల్లో ఆయనే అత్యంత సీనియర్ అని ప్రశంసించారు.

# తీగల వంతెన నిర్మాణంలో పలు లోపాలు





## నిర్మాణ అనుభవంలేని కంపెనీకి మరమ్మతుల బాధ్యత

## తుప్పు పట్టిన తీగల్ని వాడారు?

## మోర్బీ కోర్టుకు అధికారుల నివేదిక

**మోర్బీ, నవంబరు2:** గుజరాత్‌లోని మోర్బీ నగరంలో జరిగిన తీగల వంతెన దుర్ఘటన వెనుక మరమ్మతుల బాధ్యత చేపట్టిన కంపెనీకి సంబంధించి పలు లోపాల్ని అధికారులు తమ ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు. నిర్మాణం అనంతరం పర్యాటకుల కోసం తెరిచిన తర్వాత నిర్వహణలోనూ పలు లోపాలను అధికారులు గుర్తించారు. అందుకు సంబంధించిన పత్రాలను కోర్టుకు సమర్పించారు. ఈ ప్రమాదంపై దర్యాప్తు జరపాలంటూ దాఖలైన పిటిషన్లపై మోర్బీ మెజిస్ట్రేట్ కోర్టు మంగళవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ప్రాసిక్యూషన్ వాదిస్తూ..మరమ్మతుల సమయంలో వంతెన ఫ్లోరింగ్‌ను మార్చారు. కానీ, తీగలను మార్చకుండా వదిలేశారని కోర్టుకు తెలిపారు. కొత్తగా వేసిన ఫ్లోరింగ్‌ను నాలుగు లేయర్ల అల్యూమినియం షీట్లతో చేశారు. దాంతో, తుప్పు పట్టిన పాత తీగలు ఆ బరువును మోయలేక తెగిపోయాయని ఫోరెన్సిక్ నివేదిక ద్వారా తెలిసింది. అర్హతలేని కాంట్రాక్టర్లకు మరమ్మతుల బాధ్యతలు అప్పగించారని ప్రాసిక్యూషన్ కోర్టుకు తెలిపింది. వాదనలు విన్న న్యాయస్థానం ఈ కేసులో ఇప్పటికే అరెస్టయిన 9మంది నిందితుల్లో నలుగురిని పోలీస్ కస్టడీకి అప్పగించింది. వీరిలో ఒరెవా సంస్థకు చెందిన ఇద్దరు మేనేజర్లు, ఇద్దరు సబ్ కాంట్రాక్టర్లున్నారు. మిగతా ఐదుగురికి జ్యుడిషియల్ కస్టడీ విధించింది. 143 ఏళ్లనాటి వంతెనకు మరమ్మతులు చేయడానికి నాసిరకం పదార్థాలను వాడారు. వంతెన కోసం వినియోగించిన పలు తీగలు తుప్పు పట్టి ఉన్నాయి. మరమ్మతుల సమయంలో ఫ్లోరింగ్‌ను మాత్రమే మార్చి తీగలను అలాగే వదిలేశారు. వాటిని సరిచేసి ఉంటే వంతెన కాస్త దృఢంగా ఉండి దుర్ఘటన జరిగి ఉండకపోయేదని పరిశీలకులు చెబుతున్నారు. మరమ్మతులు నిర్వహించిన కాంట్రాక్టర్లకు నిర్మాణ రంగంలో ఎలాంటి అనుభవం లేదని చెబుతున్నారు. మరోవైపు వంతెనను ప్రారంభించే ముందు సరైన తనిఖీలు చేయడంగానీ, ప్రభుత్వ అనుమతిగానీ లేదంటున్నారు. ఆ వంతెనపై ఒసారి ఎంతమంది నిలుచునేందుకు వీలుంటుంది, ఎంత బరువును అది తట్టుకోగలదులాంటి ప్రాథమిక పరీక్షలు కూడా నిర్వహించలేదని తెలుస్తోంది. మరమ్మతులు నిర్వహించే కంపెనీకి ఈ ఏడాది డిసెంబర్ వరకు గడువు ఉన్నా.. దీపావళి, గుజరాత్ నూతన సంవత్సరాన్ని దృష్టిలో పెట్టుకొని పర్యాటకుల నుంచి ఆదాయం రాబట్టుకోవచ్చునన్న దృష్టితోనే ముందుగా ప్రారంభించారని చెబుతున్నారు.

గల్లంతైనవారి సంఖ్యపై స్పష్టత లేదు.. తీగల వంతెన విషాదంలో ఇప్పటివరకూ చనిపోయినవారి సంఖ్య 135 అని అధికారులు వెల్లడించారు. అయితే, ఇంకా ఎంతమంది గల్లంతయ్యారనే దానిపై స్పష్టత లేదు. కనీసం ఇద్దరి ఆచూకీ లేదని అంచనా వేస్తున్నాం. ఆ సంఖ్య ఇంకా ఎక్కువ కూడా ఉండొచ్చునని స్టేట్ ఫైర్ సర్వీసెస్ చీఫ్ వెల్లడించారు. మృతదేహాలను గుర్తించే ప్రక్రియ జరుగుతుందన్నారు. గల్లంతైనవారిని వెతికేందుకు స్కూబా డైవర్లను దింపామని తెలిపారు.

మరోవైపు తమకు సంబంధించినవారు ఆచూకీ లేకుండా పోయారని పలువురు ఆందోళన చెందుతున్నారు.

# ప్రపంచదేశాల్లో 63.61 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

## 65.96 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, నవంబరు 2:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతూ వస్తున్నాయి. కొత్తకేసులతో చిన్న దేశాలు మరింతగా సతమతం అవుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా బుధవారం నాటికి మొత్తం 63.61 కోట్లమందికికరోనాసోకితే వారిలో 65.96 లక్షలమందిచనిపోయారు. మరో 36,094 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 61.55 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.39 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.45 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.42 లక్షలమంది చనిపోయారు. మరో 7699 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.76 కోట్లకుపైగా నమోదుకాగా మరో 49.19 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తరఅ మెరికా దేశాల్లో మొత్తం 11.78 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.52 లక్షలమంది చనిపోయారు. మరో 7702 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.33 కోట్లకుపైగా నమోదుకాగా మరో 29.25 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.40 కోట్లమందికికరోనాసోకి వారిలో 14.88 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 18.75 కోట్లకుపైగా నమోదుకాగా మరో 51.15 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 6.44 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 13.33 లక్షలమంది చనిపోయారు. మరో 10,131 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,15,285 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2,57,854 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,11,339 మందిపరిస్థితి విషమంగా ఉంది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 21,586 మందిచనిపోయారు. రికవరీలు 1.23 కోట్లకుపైగా నమోదుకాగా 2,55,642 మంది పరిస్థితి మరింతగా విషమించినట్లు తేలింది.

# తమిళనాడును ముంచేస్తున్న వర్షాలు







**చెన్నై, నవంబరు 2:** తమిళనాడును భారీ వర్షాలు అతలాకుతలంచేస్తున్నాయి. ముఖ్యంగా చెన్నైలో వర్షాలు ముంచెత్తుతున్నాయి. చెన్నై, కాంచీపురం, చెంగల్‌పట్టు, తిరువల్లూరు జిల్లాలతో సహా ఎనిమిది జిల్లాల్లో మంగళవారం రాత్రినుంచి ఏకధాటిగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. అధికారులు పాఠశాలలకు వర్షం సెలవులు ప్రకటించారు. డెల్టా జిల్లాలైన తంజావూరు, తిరువారూర్, నాగపట్నంలలోకూడా కళాశాలలకు సెలవులిచ్చేసారు. చెన్నై, తిరువల్లూరు రెండుపాఠశాలలు, రెండు కళాశాలలకు సెలవులు ప్రకటిస్తే కాంచీపురం, చెంగల్‌పట్టు, రాణిపేట, విల్లుపురం, వెల్లూరుజిల్లాల్లో పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. గత 30 ఏళ్లలో ఎన్నడూలేనివిధంగా నుంగంబాక్కంలో ఒక్కరోజులో ఎనిమిది సెంటీమీటర్ల వర్షం కురిసింది. దీనితోపాటు చెన్నై శివారు రెడ్‌హిల్స్‌లో పెరంబూరులో వర్షాలు పడుతూనే ఉన్నాయి. వర్షాల కారణంగా రహదారులపై పెద్ద ఎత్తున నీళ్లనిలిచిపోతున్నాయి. దీనితో వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. చాలాప్రాంతాలు జలమయం అయ్యాయి. మోకాల్లోతులో నీళ్ల నిలిచిపోవడంతో పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. చెన్నైలో ఈశాన్యరుతుపవనాలుప్రవేశించడంతోనే చెన్నైతోపాటు ఇతర జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. చెన్నై శివారుప్రాంతాలు చాలవరకూ నీటమునిగాయి. బుధవారం వరకూ భారీనుంచి అతిభారీ వర్షాలుకురిసే అవకాశం ఉందని భారత వాతావరణశాఖ ప్రాంతీయ కేంద్రం వెల్లడించింది. దీనితో తమిళనాడు ప్రభుత్వం ఆరెంజ్ అలర్ట్‌ప్రకటించింది. వర్షాల కారణంగా చెన్నైలో ఇద్దరు వ్యక్తులు మరణించినట్లు తెలుస్తోంది. చెన్నైలోని పులియంతోపుకు చెందిన 45 ఏళ్ల మహిళ మృతిచెందింది. ఆమెపై కాంక్రీట్‌శ్లాబ్ కూలిమరణించింది. వ్యాసర్‌పాడిసమీపంలోని ఒక ఆటోడ్రైవర్ 52 విద్యాదాఘాతంతో ప్రాణాలు కోల్పోయాడు. వర్షాలకారణంగా ప్రజలు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 1188, మృతులు 3

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,55,828

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, నవంబర్2:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1188కేసులు నమోదయ్యాయి. ముగ్గురు మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,55,828కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,09,133మంది కోలుకోగా 16,243మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,452కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.78 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,32,170కి చేరగా,79,82,217మంది వరకు కోలుకున్నారు.1,48,387మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,22,138కి చేరింది.అందులో 67,47,602మంది కోలుకున్నారు.

71,388మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,69,097కి చేరింది. అందులో 40,26,614మంది కోలుకున్నారు. 40,299మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,92,187కి చేరింది. అందులో 35,52,647మంది కోలుకున్నారు. 38,048 మంది మరణించారు.

# అమెరికా ప్రతినిధుల సభ స్పీకర్ నాన్సీ పెలోసీ కిడ్నాప్‌కు యత్నం

## ఇంట్లోకి చొరబడి భర్త పాల్ పెలోసిపై దాడి



**వాషింగ్టన్, నవంబరు2:** అమెరికా ప్రతినిధుల సభ స్పీకర్ నాన్సీ పెలోసి అపహరణకు యత్నం జరిగింది. ఈ మేరకు 42 యేళ్ల వ్యక్తిపై అభియోగాలు మోపారు. అతడు శాన్ ఫ్రాన్సిస్కోలోని పెలోసి ఇంట్లోకి చొరబడి ఆమె భర్త పాల్ పెలోసిపై సుత్తితో దాడి చేశాడు. ఆ సమయంలో అతడు నాన్సీ ఎక్కడా అని పెద్దగా కేకలు వేశాడు. ఇది ఉద్దేశపూర్వకంగానే జరిగిన దాడిగా నాన్సీ అభిప్రాయపడ్డారు. ఈ ఘటనలో ఇప్పటికే అరెస్టయిన డేవిడ్ డెపాపె అనే వ్యక్తిపై డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ అదనంగా రెండు అభియోగాలను నమోదు చేసింది. వీటిల్లో అమెరికా అధికారుల విధులను ఆటంకపర్చేందుకు కుటుంబీకులపై దాడి చేయడం , నాన్సీ పెలోసీని కిడ్నాప్ చేయడానికి ప్రయత్నించడం ఉన్నాయి. అనుమానితుడి వద్ద నుంచి ఒక టేప్‌రోల్, తాడు, సుత్తి వంటి వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఈ నేపథ్యంలోనే అతడు నాన్సీ పెలోసిని బందీగా పట్టుకోవడానికి యత్నించాడనే నిర్ధారణకు వచ్చారు. ఈ దాడి రాజకీయ ప్రేరేపితమని భావిస్తున్నారు. దీంతో ఈ కోణంలో కూడా సమాంతర దర్యాప్తు చేస్తున్నారు.

# 2025నాటికి ఏటా ఐదు లక్షల మందికి కెనడా వీసాలు

**ఆంటోరియో, నవంబరు 2:** కెనడాదేశంలోకి వలసదారులసంఖ్యలో భారీ వృద్ధిని నమోదు చేస్తోంది. 2025 నాటికిప్రతి ఏటా ఐదు లక్షల మందికి వీసాలు ఇచ్చేవిదంగా కెనడా ప్రభుత్వం నిర్ణయించింది. ఇమ్మిగ్రేషన్‌మంత్రి సీన్‌ఫ్రేజర్ తన ప్రణాళికను వివరిస్తూ కుటుంబసభ్యులు, శరణార్థులకు మరింత సరళీకృత లక్ష్యాలతోపాటు పని నైపుణ్యాలు అనుభవంతో ఉన్నఎక్కువమంది శాశ్వత నివాసితులను చేర్చుకోవడానికి ఎక్కువ ప్రాధాన్యతనిస్తామని తెలిపారు. ప్రతిపక్ష కన్సర్వేటివ్‌పార్టీ ఈపథకాన్ని స్వాగతించింది. ఇమ్మిగ్రేషన్ స్థాయిల ప్రణాళికలోచూసినట్లుగా ఆర్థిక వలసలపై అంతదృష్టిని చూడలేదు. కొత్త ప్రణాళికప్రకారం 2023లో దేశం వెలుపలనుంచి 4.65 లక్షలమంది వస్తారని, 2025లో ఐదు లక్షలకు చేరుకుంటారని కొత్తప్లాన్‌లో ఊహించారు. గత ఏడాది 4.05 లక్షలమంది శాశ్వత నివాసితులు ప్రవేశించారని ఇమ్మిగ్రేషన్ విభాగం చెపుతోంది. కొత్తగా వచ్చినవారిలో ఎక్కువమంది ఎకనమిక్ ఇమిగ్రెంట్స్ ఉంటా రని, ప్రస్తుత ఆర్థిక వ్యవస్థల్లోని వివిధ రంగాల్లో ఖాలీగా ఉన్న పదిలక్షల ఉద్యోగాల్లో వీరితో కొన్నింటిని భర్తీచేయవచ్చని చెపుతున్నారు. ప్రస్తుతం కెనడా ఆర్థిక వ్యవస్థలో పదిలక్షల ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయన్నారు. వచ్చే ఏడాది 40వేల మంది ఆఫ్ఘన్ శరణార్థులకు పునరా వాసం పూర్తి చేయాలనే ప్రభుత్వ ప్రణాళికకు రూపకల్పన చేసినట్లు ఫ్రేజర్ వెల్లడించారు. ప్రతిపక్షంలోని కన్సర్వేటివ్ ఇమ్మిగ్రేషన్ విమర్శకుడు ప్రజా ప్రతినిది టామ్ క్మీక్‌కూడా కెనడాలో కొత్తగా వచ్చేవారి సంఖ్యను స్వాగతించారు. ప్రభుత్వం తన సొంత లక్ష్యాలను చేరుకోవాల్సి ఉంటుందని ఆయన వెల్లడించారు.

# పద్మభూషణ్ ఎలాభట్ కన్నుమూత



**అహ్మదాబాద్, నవంబరు 2:** పద్మభూషణ్‌పురస్కార గ్రహీత, ప్రముఖ సామాజిక కార్యకర్త, స్వయం ఉపాధి మహిళా సంఘం(సేవా) వ్యవస్థాపకురాలు ఎలాభట్ బుధవారం కన్నుమూసారు. ఆమె వయసు 89 సంవత్సరాలు. గుజరాత్‌లోని పేద మహిళలకు సాధికారత కల్పించడంలో ఆమెచేసిన కృషికి 1977లో రామన్ మెగసేసే అవార్డు, 1984లో రైట్ లైవ్‌లీహుడ్ అవార్డు, 1986లో పద్మభూషణ్‌ను అందుకున్నారు. ఆమె 2010లో నివానో శాంతిబహుమతికి కూడా ఎంపికయ్యారు. ఎలాభట్ 2016నుండి సబర్మతి ఆశ్రమానికి చైర్‌పర్సన్‌గా కూడాపనిచేస్తున్నారు. గుజరాత్ విద్యాపీఠ్‌కు ఏడేళ్లపాటు ఛాన్సలర్‌గాపనిచేసారు. అనారోగ్యం కారణంగా ఆమె అక్టోబరు 19న ఆ పదవినుంచి వైదొలిగారు. 100 సంవత్సరాలకుపైగా ఉన్న విద్యాపీఠాన్ని మహాత్మాగాంధీ స్థాపించారు. ఆయనే ఆ సంస్థకు మొదటి ఛాన్సలర్. ఎలాభట్ 1933 సెప్టెంబరు ఏడో తేదీ జన్మించారు. సుమంత్రాయ్‌భట్ గొప్ప న్యాయవాది. ఆమెతల్లి వనలీలా వ్యాస్ మహిళా ఉద్యమంలో చురుకుగా ఉన్నారు. కమలాదేవిచటోపాధ్యాయస్థాపించిన అఖిలభారత మహిళా సదస్సుకు కార్యదర్శిగా ఉన్నారు. న్యాయశాస్త్రం చదివిన ఎలాభట్ 1955లో అహ్మదాబాద్‌లోని టెక్స్‌టైల్ లేబర్ అసోసియేషన్ న్యాయవిభాగంలోచేరారు. 1972లో ఆమె పేద స్వయం ఉపాధి పొందిన మహిళా కార్మికుల సంస్థ సేవాను స్థాపించారు. 1972నుంచి 1996వరకూ కార్యదర్శిగాపనిచేసారు.రాజ్యసభ ఎంపిగాను, ప్రపంచ బ్యాంకు సలహాదారుగా కూడాపనిచేసారు. నెల్సన్‌మండేలా స్థాపించిన ప్రపంచ నాయకుల గ్రూప్ అయిన ఎల్డర్స్‌లో కూడా ఆమెసభ్యురాలు. ఎలాభట్ రమేష్‌భట్‌ను 1956లో వివాహంచేసుకున్నారు. ఇద్దరుపిల్లలు అమిమయి 1958లోను, మిహాళిర్ 1959లో జన్మించారు. వీరంతా అహ్మదాబాద్‌లో నివసిస్తున్నారు.

# ఢిల్లీలో నిర్మాణ పనుల నిలిపివేత - వర్కర్లకు నెలకు రూ.5వేలు

**న్యూఢిల్లీ, నవంబరు 2:** దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్య భూతం జనాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. దీన్ని నియంత్రించడానికి ప్రభుత్వాలు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ఫలితం కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో ఢిల్లీ ప్రభుత్వం నిలిపేయాలని నిర్ణయించింది. ఢిల్లీలో కాలుష్య నియంత్రణ చర్యల్లో భాగంగా భవన నిర్మాణ పనుల్ని నిలిసేస్తున్నట్లు సిఎం అరవింద్ కేజ్రీవాల్ బుధవారం ట్వీట్ చేశారు. ఈ మేరకు కార్మిక శాఖ మంత్రి, డిప్యూటీ సిఎం కూడా అయిన మనీష్ సిసోడియాను ఆదేశించినట్లు ఆయన ట్వీట్లో పేర్కొన్నారు. దీంతో ఢిల్లీలో నిర్మాణ పనులు నిలిచిపోనున్నాయి. అదే సమయంలో భవన నిర్మాణంపై ఆధారపడిన కార్మికులకు ఇబ్బందులు తప్పేలా లేవు. వారంతా పనిలేక వస్తులుండాల్సి వస్తుంది. దీంతో ఆప్ ప్రభుత్వం మరో నిర్ణయం కూడా తీసుకుంది.

# మోర్బీ వంతెన ఘటనలో.. యాజమానులు మిస్సింగ్

## ఎఫ్ఐఆర్‌లోనూ లేని పేర్లు !

**మోర్బీ, నవంబరు 2:** గుజరాత్ మోర్బీ తీగల వంతెన విషాదంలో మరమ్మతులు చేసిన కంపెనీలపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం అవుతోంది. ఈ దుర్ఘటన జరిగిన దగ్గరి నుంచి యజమ3ఆనులు పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది. వారిని ఇంకా అదుపులోకి తీసుకోకపోవడాన్ని విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. దీనిపై కాంగ్రెస్ సీనియర్ నేత చిదంబరం ట్విట్టర్‌లో స్పందించారు. మోర్బీ దుర్ఘటన జరిగి మూడు రోజులు అవుతున్నా, గుజరాత్ ప్రభుత్వం, బిజెపి ఇంతవరకూ సాధారణ ప్రశ్నలకు కూడా సమాధానం ఇవ్వడం లేదు? ఒరెవా సంస్థ యజమానులు, మున్సిపల్ అధికారుల పేర్లు ఎఫ్ఐఆర్‌లో ఎందుకు నమోదు చేయలేదు ? అని ఆయన పలు ప్రశ్నలు సంధించారు. పర్యాటకులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే, తీగల వంతెన కనీసం ఎనిమిది నుంచి పదేళ్లవరకు మనగలదని ఇదివరకు ఒరెవా ఎండి జయ్‌సుఖ్‌భాయ్ పటేల్ వ్యాఖ్యానించారు. బ్రిడ్జ్ కూలిపోయిన దగ్గరి నుంచి ఆ వ్యక్తి ఆచూకీ లేదు. అహ్మదాబాద్‌లోని కంపెనీ ఫామ్‌హౌజ్‌కు తాళం వేసి ఉంది. కనీసం సెక్యూరిటీ గార్డ్ కూడా లేరని మీడియా వర్గాలు వెల్లడించాయి. బ్రిడ్జ్ మరమ్మతుకు సంబంధించి మున్సిపల్ అధికారులతో చేసుకున్న ఒప్పందంలో ఫిట్‌నెస్ సర్టిఫికెట్ గురించి ఎలాంటి ప్రస్తావన లేదు. నిర్మాణ రంగంలో ఎలాంటి అనుభవం లేని వారికి ఈ పనులు అప్పగించడం తీవ్ర ఆగ్రహానికి దారితీస్తోంది. అయితే గుజరాత్‌లోని మోర్బీ నగరంలో తీగల వంతెన కూలిన దుర్ఘటనలో తవ్వే కొద్దీ కొత్త కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. అనుభవం లేని కంపెనీకి ఈ తీగల వంతెన మరమ్మతుల పనులు అప్పగించడం, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఈ పెను విషాదం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ బ్రిడ్జి మరమ్మతులు చేపట్టిన కాంట్రాక్టర్లకు ఆ పనిలో కనీస అర్హత లేదని తాజాగా ప్రాసిక్యూషన్ మోర్బీ కోర్టుకు తెలిపింది. ఈ ప్రమాదంపై దర్యాప్తు జరపాలంటూ దాఖలైన పిటిషన్లపై మోర్బీ మేజిస్ట్రేట్ కోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ప్రాసిక్యూషన్ వాదిస్తూ, మరమ్మతుల సమయంలో వంతెన ఫ్లోరింగ్‌ను మార్చారు. కానీ తీగలను మార్చకుండా వదిలేశారు. కొత్తగా వేసిన ఫ్లోరింగ్‌ను నాలుగు లేయర్ల అల్యూమినియం షీట్లతో చేశారు. దీంతో పాత తీగలు ఈ బరువు మోయలేక తెగిపోయాయని ఫోరెన్సిక్ నివేదిక ద్వారా తెలిసింది. ఒక ఏ ఈ మరమ్మతులు చేపట్టిన కాంట్రాక్టర్లకు ఈ పనుల్లో ఎలాంటి అర్హత పత్రాలే లేవు. అయినప్పటికీ 2007లో వీరికే కాంట్రాక్టు అప్పచెప్పారు. మళ్లీ 2022లోనూ వీరినే పిలిపించి మరమ్మతులు చేపించారు. దీని వెనుక కారణాలు తెలుసుకోవాల్సి ఉంది అని ప్రాసిక్యూటర్ హెచ్‌ఎస్ పంచాల్ కోర్టుకు వివరించారు.

# ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసేందుకే ఆర్‌బిఐ చర్యలు

## వెల్లడించిన ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంతదాస్



**ముంబయి, నవంబరు2:** ధరల్ని అదుపు చేయడానికి తీసుకునే చర్యల విషయంలో తొందరపడి ఉంటే భారీ వ యా ల య్ ం చెల్లించుకోవాల్సి వచ్చి ఉండేదని ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంతదాస్ అన్నారు. తాము సమయానుసారంగా స్పందించామంటూ ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసేందుకు ఆర్‌బిఐ తీసుకున్న చర్యల్ని సమర్థించారు. ధరలు పెరుగుతున్నప్పటికీ వడ్డీరేట్లను పెంచకపోవడం ద్వారా కీలక సమయంలో దేశ ఆర్థిక వ్యవస్థకు దన్నుగా నిలిచామని తెలిపారు. ఫలితంగా దేశ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలకుండా అడ్డుకున్నామన్నారు. ద్రవ్య విధానాన్ని కఠినతరం చేయకుండా రేట్లను తక్కువగా ఉంచడం వల్లే ఇది సాధ్యమైందన్నారు. ద్రవ్యోల్బణ కట్టడి విషయంలో ఆర్‌బిఐ లక్ష్యాన్ని చేరుకోలేక పోయిందని శక్తికాంత దాస్ తెలిపారు. దీనిపై వివరణ ఇస్తూ ప్రభుత్వానికి నివేదిక సమర్పించేందుకు ఆర్‌బిఐ ద్రవ్యపరపతి విధాన కమిటీ గురువారం భేటీ కానుందని తెలిపారు. అయితే నివేదికను బహిర్గతం చేయబోమని తెలిపారు.

# సొంత ఇళ్ల కోసం రూ.700 కోట్ల రాయితీలు

## ఇడబ్ల్యుఎస్ ఫ్లాట్లను లబ్ధిదారులకు అందించిన ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, నవంబరు 2:** దేశంలోని పేద మధ్యతరగతి కుటుంబాలు సొంత ఇళ్లు నిర్మించుకునేందుకు వడ్డీరాయితీలు రూపేణా రూ.700 కోట్లు ఖర్చుచేసినట్లు ప్రధానమంత్రి నరేంద్రమోడీ అన్నారు. దేశరాజధాని ఢిల్లీలోని కల్కాజి కాలనీలో మురికివాడల్లో నివసించేవారికోసం నిర్మించిన ఆర్థికంగా వెనుకబడిన వర్గాల కాలనీ ఇళ్లను ప్రధానిమోడీప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్దిదారులకు ఇళ్లతాళాలను అందించారు. ఢిల్లీప్రజల ఆందోళనను తగ్గించామని, అనధికారకాలనీల్లో నిర్మించిన ఇళ్లను పిఎం ఉదయ్‌పథకం సాయంతో క్రమబద్ధీకరించే కసరత్తులుజరుగుతున్నాయని, ఇప్పటివరకూ వేలాదిమంది ఈ పథకం సద్వినియోగంచేసుకున్నారన్నారు. నేడు ప్రారంభించిన 3024 ఫ్లాట్లు మొదటిదశలో భాగమని త్వరలో ఇక్కడిమురికివాడల్లో నివసించే ఇతర కుటుంబాలు అందరికీ స్వంత ఫ్లాట్లు వస్తాయన్నారు. ఈ మురికివాడల పునరావాస ప్రాజెక్టు ఢిల్లీని మోడల్‌సిటీగా మారుస్తుందని ప్రధాని అన్నారు.

# ఉక్రెయిన్ ప్రతిదాడి.. ఒక్కరోజే వెయ్యి మంది రష్యా సైనికులు మృతి

**కీవ్, నవంబరు 2:** తమ భూభాగాలపై మళ్లీ బాంబులతో విరుచుకుపడుతోన్న రష్యా దళాలపై ఉక్రెయిన్ ప్రతిదాడికి దిగింది. సరైన ఆయుధాలు లేని మాస్కో సైనికులను లక్ష్యంగా చేసుకుని దాడులు చేసింది. ఈ ఘటనలో రష్యా భారీ మొత్తంలో సైన్యాన్ని నష్టపోయిందని ఉక్రెయిన్ రక్షణ శాఖ వర్గాలు వెల్లడించాయి. కీవ్ దాడుల్లో ఒక్క రోజే కనీసం వెయ్యి మంది మాస్కో సేనలు మృతి చెందినట్లు పేర్కొన్నాయి. ఉక్రెయిన్‌పై దాడి కోసం రష్యా ఇటీవల వేలాదిమంది సైనికులను ముందువరుసలో కొత్తగా మోహరించింది. వీరిలో చాలా మంది రిజర్విస్టులే. అయితే వీరి వద్ద సరిపడా ఆయుధాలు లేవని కొద్ది రోజుల క్రితం బ్రిటిష్ రక్షణ నిఘా వర్గాల నిపుణులు వెల్లడించారు. ఈ క్రమంలోనే ఉక్రెయిన్ సేనలు వారిపై దాడులు చేపట్టినట్లు తెలుస్తోంది. ఈ దాడుల్లో ఒక్క రోజులోనే కనీసం 1000 మంది క్రెమ్లిన్ సైనికులు మృతిచెందినట్లు ఉక్రెయిన్ రక్షణశాఖ వర్గాలు తెలిపాయి. ఈ ప్రత్యేక సైనిక చర్య'లో ఇప్పటి వరకు రష్యా 71 వేల మందికిపైగా సైనికులను నష్టపోయినట్లు ఆ వర్గాలు పేర్కొన్నాయి. అయితే తాజా మరణాలపై రష్యా నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ఉక్రెయిన్‌పై సైనిక చర్య కోసం ఇటీవల రష్యా అధ్యక్షుడు పుతిన్ సైనిక సమీకరణ చేపట్టిన విషయం విదితమే. ఇందులో భాగంగానే అనేక మంది రిజర్విస్టులను వెనక్కి పిలిపించి ఉక్రెయిన్‌లో యుద్ధానికి పంపించారు. రష్యా అధికారుల ప్రకారం ప్రస్తుతం 41వేల మంది రిజర్విస్టులు ఉక్రెయిన్ దళాలతో పోరాడుతున్నట్లు తెలుస్తోంది. కెర్చ్ వంతెన పేలుడు తర్వాత ఉక్రెయిన్-రష్యా మధ్య పరిస్థితులు మరింత తీవ్రరూపం దాల్చిన విషయం విదితమే. ఈ పేల్చివేతకు ప్రతీకారంగా ఉక్రెయిన్ భూభాగాలపై రష్యా దళాలు పెద్దఎత్తున బాంబులతో విరుచుకుపడుతున్నాయి. దీంతో కీవ్ సహా అనేక ప్రాంతాల్లో విద్యుత్, నీటి సరఫరాకు ఆటంకం ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

# జీ 20 కూటమి నుంచి రష్యాను బహిష్కరించాలి - ఉక్రెయిన్ డిమాండ్

**కీవ్, నవంబరు 2:** ప్రపంచ ప్రధాన ఆర్థిక వ్యవస్థల కూటమి అయిన జి20 నుంచి రష్యాను బహిష్కరించాలని ఉక్రెయిన్ మరోసారి డిమాండ్ చేసింది. ఈ నెలలో ఇండోనేషియాలో జరగనున్న జి20 సమావేశంలో పాల్గొనేందుకు రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు పంపిన ఆహ్వానాన్ని రద్దు చేయాలని కోరింది. ఉక్రెయిన్ విదేశాంగశాఖ అధికార ప్రతినిధి ఈ మేరకు ట్వీట్ చేశారు. ఉక్రెయిన్ పౌరులు, ఇంధన మౌలిక వసతులపై క్షిపణి దాడులకు ఆదేశించడాన్ని పుతిన్ బహిరంగంగా అంగీకరించారు. వేలమంది మరణాలకు ఆయన బాధ్యుడు. ఈ నేపథ్యంలో ప్రపంచనాయకులతో కలిసి వేదికను పంచుకునేందుకు ఆయన్ను అనుమతించకూడదు. బాలి శిఖరాగ్ర సమావేశానికి పుతిన్ ఆహ్వానాన్ని రద్దు చేయాలి. జి20 నుంచి రష్యాను బహిష్కరించాలి అని విదేశాంగశాఖ అధికార ప్రతినిధి ఒలేగ్ నికోలెంకో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా జి20 కూటమి నుంచి రష్యాను బహిష్కరించేందుకు తాము అనుకూలంగా ఉన్నట్లు అగ్రరాజ్యంఇప్పటికే ప్రకటించింది. ఈ విషయమై జి20లోని ఇతర దేశాల ప్రతినిధులతో చర్చించినట్లు బైడెన్ తెలిపారు. ఇండోనేషియా లేదా ఇతర దేశాలు విభేదిస్తే ఉక్రెయిన్ నేతలను ఆయా దేశాల నేతలతో చర్చలు జరపాలని కోరతారన్నారు. అయితే జి20 నుంచి తమను బహిష్కరించినా పెద్దగా ఏం జరగదని రష్యా పేర్కొంది. ఈ కూటమి ముఖ్యమైనదే. కానీ ప్రస్తుతం ఇందులోని చాలా దేశాలు మాపై ఆర్థిక ఆంక్షలు విధించినవే. కాబట్టి మమ్మల్ని తప్పించినా పెద్దగా ఏం కాదు అని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ వ్యాఖ్యానించారు.

# తెలుగు రాష్ట్రాల మీదుగా ఎర్నాకులం, మధురైకి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 2 ప్రభాతవార్త** ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే శాఖ ఉభయ తెలుగు రాష్ట్రాలమీదుగా కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లోని ఎర్నాకులం, మధురైలకు ప్రత్యేక వీక్లీఎక్స్‌ప్రెస్‌లు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

నాందేడ్-ఎర్నాకులం-నాందేడ్ ప్రత్యేక రైళ్లు :

నాందేడ్ నుంచి ఎర్నాకులం వెళ్లే నెంబర్ 07189 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 04, 11, 18, 25, డిసెంబర్ 02, 09, 16, 23, 30 తేదీల్లో ప్రతి శుక్రవారం మధ్యాహ్నం 3:00 గంటలకు నాందేడ్ నుంచి బయల్దేరి ముద్‌ఖేడ్ 03:40/42, ధర్మాబాద్ 04:27/28, బాసర 04:38/40, నిజామాబాద్ 05:15/17, కామారెడ్డి 06:00/02, సికింద్రాబాద్ రాత్రి 08:45/09:05, నల్గొండ 10:35/37, మిర్యాలగూడ 11:07/09, పిడుగురాళ్ల 11:55/57, గుంటూరు 01:40/50, తెనాలి 02:28/30, చీరాల 03:18/20, ఒంగోలు 03:56/58, నెల్లూరు 05:26/28, గూడూరు ఉదయం 06:08/10, రేణిగుంట 07:28/30, కాట్పాడి 09:50/55, జోలార్‌పేట 11:08/10, సేలం మధ్యాహ్నం 12:47/50, ఈరోడ్ 1:55/2:00, తిరుప్పూరు 02:43/45, కయంబత్తూరు 03:42/45, పాల్ఘాట్ సాయంత్రం 4:55/5:00, త్రిశూర్ 06:17/20, అలువ 07:08/10 ఎర్నాకులంకు శనివారం రాత్రి 08:15 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఎర్నాకులం నుంచి నాందేడ్ వెళ్లే నెంబర్ 07190 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 05, 12, 19, 26 డిసెంబర్ 03, 10, 17, 24, 31 తేదీల్లో ఎర్నాకులం నుంచి ప్రతి శనివారం రాత్రి 11:25 గంటలకు బయల్దేరి అలువ 11:46/48, త్రిశూర్ అర్థరాత్రి 12:32/35, పాల్ఘాట్ 01:57/2:00, కోయంబత్తూరు 03:27/30, త్రిప్పూర్ 04:28/30, ఈరోడ్ 05:10/15, సేలం ఉదయం 06:12/15, జోలార్ పేట 08:03/05, కాట్పాడి 9:13/15, రేణిగుంట 11:18/20, గూడూరు మధ్యాహ్నం 12:43/45, నెల్లూరు 01:13/15, ఒంగోలు 02:23/25, చీరాల 03:05/07, తెనాలి సాయంత్రం 04:03/05, గుంటూరు 04:50/05:00, పిడుగురాళ్ల 06:00/01, మిర్యాలగూడ 06:48/50, నల్గొండ 7:35/37, సికింద్రాబాద్ రాత్రి 11:20/40, కామారెడ్డి 01:30/32, నిజామాబాద్ 02:12/14, బాసర తెల్లవారుజామున 03:00/02, ధర్మాబాద్ 03:15/17, మ ఉద్‌ఖేడ్ 04:10/12, నాందేడ్‌కు సోమవారంఉదయం 7:30 గంటలకు చేరుకుటుంది.

కాచిగూడ-మధురై కాచిగూడ ప్రత్యేక రైళ్లు :

కాచిగూడ నుంచి మధురై వెళ్లే నెంబర్ 07191 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 07, 14, 21, 28, డిసెంబర్ 05, 12, 19, 26 తేదీల్లో ప్రతి సోమవారాల్లో కాచిగూడ నుంచి రాత్రి 8:50 గంటలకు బయల్దేరి, సికింద్రాబాద్ 09:25/45, నల్గొండ 10:45/47, మిర్యాలగూడ 11:15/17, గుంటూరు 02:05/15, తెనాలి 03/05/07, బాపట్ల 03:35/37, ఒంగోలు 04:35/37, ఒంగోలు 04:35/37, నెల్లూరు ఉదయం 06:15/17, గూడూరు 08:02/04, రేణిగుంట 09:38/40, తిరుపతి 10:00/05, చిత్తూరు 11:18/20, కాట్పాడి మధ్యాహ్నం 12:10/15, తిరుణ్ణామలై 02:17/18, విల్లుపురం 03:30/35, వృద్ధాచలం సాయంత్రం 04:12/14, శ్రీరంగం 05:35/37, తిరుచిరాపల్లి 06:05/10, దిండిగుల్ 07:12/15, మధురై మంగళవారం రాత్రి 08:45 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో మధురై నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07192 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 09, 16, 23, 30, డిసెంబర్ 07, 14, 21, 28 తేదీల్లో ప్రతి బుధవారం తెల్లవారు జామున 5:30 గంటలకు మధురై నుంచి బయల్దేరి, దిండిగుల్ 06:22/25, తిరుచిరాపల్లి 08:00/05, శ్రీరంగం 07:25/27, వృద్ధాచలం 09:50/52, విల్లుపురం 10:35/40, తిరుణ్ణామలై 11:51/53, కాట్పాడి మధ్యాహ్నం 1:55/53, కాట్పాడి మధ్యాహ్నం 01:55/2:00, చిత్తూరు 02:13/15, తిరుపతి సాయంత్రం 04:35/40, రేణిగుంట 05:00/10, గూడూరు 06:58/7:00, నెల్లూరు 07:29/31, ఒంగోలు రాత్రి 09:09/11, బాపట్ల 09:48/50, తెనాలి 10:38/40, గుంటూరు 11:35/45, మిర్యాలగూడ 01:45/47, నల్గొండ 02:30/32, సికింద్రాబాద్ 03:30/50, కాచిగూడకు గురువారం ఉదయం 07:05 గంటలకు చేరుకుంటుంది.

# సమస్యల పరిష్కార దిశగా గడప గడపకు మన ప్రభుత్వం

## ఎమ్మెల్యే సామినేని ఉదయభాను



**జగ్గయ్యపేట, నవంబర్ 2, ప్రభాతవార్త :** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కొనసాగుతోందని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు అందుతున్నాయో గమనిస్తూ, ప్రజా శ్రేయస్సే కర్తవ్యంగా వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం సాగుతుందని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని 12వ వార్డు విద్యానగర్‌లో బుధవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలను కలుసుకుంటూ, వారు ఇంతవరకు ప్రభుత్వం ద్వారా పొందిన లబ్ధిని వివరాలతో సహ తెలియజెప్తూ వారు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులతో పరిష్కరింపజేస్తున్నట్లు వివరించారు. విద్యానగర్‌లో మంచినీటి పైప్‌లైన్ ఏర్పాటు లేకపోవటం వలన తాము ఇబ్బందులు పడుతున్నామని నివాశిత ప్రాంత వాసులు ఆవేదన వ్యక్తంచేయటంతో అప్పటికప్పుడే అధికారులను సంప్రదించి రూ.10 లక్షల నిధులతో మంచినీటి పైపులైన్ నిర్మాణానికి శంకుస్థాపనచేశారు. సామినేని విమలాభాను ఫౌండేషన్ చైర్మన్‌గా సామాజిక సేవలు అందిస్తూ, తన కంటూ ఒక ప్రత్యేక శైలితో ప్రజాసేవలో మమేకమవుతున్న విప్ ఉదయభాను సతీమణి విమలాభాను పుట్టిన రోజు వేడుకను బుధవారం వైసిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరిపారు. విమలాభానుచేత కేక్‌కట్ చేయించిన ఉదయభాను కేక్, మిఠాయిలను పంచిపెట్టారు. పార్టీ నాయకులు ఈసందర్భంగా ప్రభుత్వవైద్యశాలలోని రోగులు, గర్భిణీలు, బాలింతలకు పండ్లు, రొట్టెలు పంచిపెట్టారు. ఈకార్యక్రమాల్లో పార్టీ నియోజకవర్గ యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాదు, కెడిసిసి చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, వైసిపి పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్, వైసిపి నాయకులు లాహోరి బద్దునాయక్, వేల్పుల రవికుమార్, పద్మకుమారి, గుంజా లక్ష్మణ్, మల్లెంపూడి శివ, ఎం కోటేశ్వరరావు, తన్నీరు నాగేంద్ర పాల్గొన్నారు.

# ప్రజలకు మంచి చేస్తున్నాం, ఖచ్చితంగా విజయం సాధిస్తాం: సిఎం జగన్

**విజయవాడ,నవంబరు2 ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలకు మంచి చేస్తున్నాం,వారికిచ్చిన వాగ్దానాలను నేరవేస్తున్నామని,వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ స్ధానాల్లోను గెలుస్తామని ఏపీ సీఎం,వైకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ స్పష్టం చేసారు.మనం రాజకీయాలకతీతంగా పనిచేసాం,మన పార్టీతో సహా అందరికి సంక్షేమఫలాలు అందించామన్నారు.మనం చేసిన పనిని నేరుగా గడప.గడపకు వెళ్ళి చెబుతున్నామన్నారు. తూర్పుగోదావరి జిల్లా మండపేట నియోజకవర్గ వైకాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో సీఎం జగన్ బుధవారం ప్రత్యేకంగా బేటీ అయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మనం విజయం సాధించని నియోజకవర్గంలోను వచ్చే ఎన్నికల్లో ప్రజలు మనతోనే ఉంటారు.విజయం అందిస్తామన్నారు.అందరు కలిసి పనిచేస్తే రాష్ట్రంలో 175కి 175 స్ధానాలను గెలుచుకుంటామన్నారు. మండపేట. నియోజకవర్గం నుంచి వచ్చిన కార్యకర్తలను కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు.నియోజకవర్గాల వారిగా ముఖ్యమైన కార్యకర్తలను కలుసుకోవాలన్నదు ఈ



కార్యక్రమం ఉద్దేశమన్నారు. గడప,గడపకు కార్యక్రమాన్ని ప్రతి అసెంబ్లీ చేపడుతు న్నామన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులు తమ సంబంధిత అసెంబ్లీ నియోజక వర్గాలో గడప, గడప కార్య క్రమంలో క్రియాశీలకంగా పాల్గొంటున్నా రన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని రీతిలో మనం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు.ప్రతి పేదవాడికి ఆర్థికంగా నిలబడే శక్తిని ఇస్తున్నామన్నారు.వీటిని ప్రజలకు వివరించడం మన బాధ్యత అన్నారు. అర్హత ఉన్నా లబ్ధి చేకూరని వారికి సంక్షేమాన్ని అందించడంతో పాటుగా, ప్రజల అవసరతలు తెలుసుకోవడం ముఖ్యమన్నారు.అందుకే ప్రజల ఇంటి ముంగిటికి వెళ్తునా న్నమన్నారు.వారికి మేలు జరిగిందా.లేదా విచారిస్తున్నామన్నారు.వారి ఆశీస్సులు తీసుకుంటున్నామన్నారు.ప్రతి సచివాలయానికి ప్రాధాన్యతా పనుల కోసం కేటాయిస్తున్నామన్నారు.ఫలానా పరి చేయడం ద్వారా చేపడతామన్నారు. గ్రామంలో రెండు రోజుల పాటు కచ్చితంగా ఎంఎల్ఎ గడప,గడపకు కార్యక్రమం చేపడుతున్నారు. కనీసం 8గంటలు పాటు సమయం గడుపుతున్నారన్నారు.సీఎంగా నేను ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉండలేక పోవచ్యునన్నారు.అది సాధ్యం కాదు కుడా అన్నారు.కాకపోతే ప్రతి ఎమ్మెల్యే కార్యకర్తలకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రతి గ్రామంలో రెండు రోజుల పాటు ఎంఎల్ఏలు రోజుకు 8గంటలు గడిపి వారి సాదక బాధలు తెలుసుకోవాలన్నారు.ఈ విషయంలో ప్రతి కార్యకర్త భాగస్వామ్యం కావాలన్నారు.ఆలూరు నియోజకవర్గానికి సంక్షేమ పథకాల ద్వారా మూడు ఏళ్ళ కాలంలో రూ.1000కోట్లుకు పైగా నేరుగా లబ్ధిదారుల ఖాతాలో వేసామన్నారు.కార్యకర్తలంతా ఇంకా 18 నెలలు ఎన్నికలకు గడువున్నప్పటికి ఇప్పటి నుంచే సమాయత్తం కావాలన్నారు.

# బొమ్మనహాళ్ మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు పరిహారం

## విద్యుత్ ప్రమాదం విచారకరం డిఇఇ, ఎఇఇ, లైన్ మ్యాన్‌పై వేటు - ఘటనపై విచారణకు ఆదేశం ఎపిఎస్పీడిసిఎల్ సిఎండి సంతోషరావు

**తిరుపతి ప్రెస్‌క్లబ్, నవంబర్ 2 ప్రభాతవార్త:** బొమ్మనహాళ్ మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు పరిహారం అందించనున్నట్లు ఎపిఎస్పీడిసిఎల్ సిఎండి సంతోషరావు ప్రకటించారు. ఈ మేరకు బుధవారం ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఎపిఎస్పీడిసిఎల్ పరిధిలోని అనంతపురం జిల్లా, బొమ్మనహాళ్ మండలం, దర్గా హొన్నూరు.గ్రామ సమీపంలో బుధవారం జరిగిన విద్యుత్ ప్రమాదంలో నలుగురు కూలీలు మృతి చెందడం విచాకరమన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ప్రమాదంపై ఆయన స్పందిస్తూ ఇన్సులేటర్ ఫ్లాష్ కావడంతో కండక్టర్ తెగిపోయి ప్రమాదం జరిగినట్లు వివరించారు. అయినప్పటికీ ప్రమాద ఘటనపై తక్షణమే పూర్తి స్థాయి విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. ఇందు కోసం ఎపిఎస్పీడిసిఎల్ కార్పోరేట్ కార్యాలయం నుండి ఛీఫ్ జనరల్ మేనేజర్ (పిఅండ్ఎంఎం) డి.వి.చలపతి నేతృత్వంలో ఛీఫ్ జనరల్ మేనేజర్ (ఓఅండ్ఎం) కె.గురవయ్య, విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ (అనంతపురం) ఎం.విజయభాస్కర్ రెడ్డిలతో కమిటీని నియమించినట్లు తెలిపారు. కమిటీ నివేధిక ఆధారంగా భాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ఇప్పటికే తమకు లభించిన ప్రాధమిక సమాచారం ఆధారంగా ప్రమాదానికి కారకులుగా భావిస్తున్న డిఈఈ (కళ్యాణదుర్గం) ఎస్.మల్లికార్జున రావు, ఏఈఈ (బొమ్మనహాళ్)
ఎం.కె.లక్ష్మీరెడ్డి, ఏఈఈ (ప్రొటెక్షన్) హెచ్.హమీదుల్లా బేగ్, లైన్‌మ్యాన్ (దర్గా హొన్నూరు)

కె.బసవరాజులను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా అనంతపురం సూపరింటెండింగ్ ఇంజినీర్ పి.నాగరాజు, రాయదుర్గం ఎఈఈ (ఆపరేషన్స్) శేషాద్రి శేఖర్, అనంతపురం ఎఈఈ (ఎంఅండ్‌పి) కె.రమేష్‌లను వివరణ కోరినట్లు పేర్కొన్నారు.

# జైళ్ల ఆధునీకరణ, ఖైదీలకు మెరుగైన సదుపాయాలు : హోంమంత్రి తానేటి వనిత

**విజయవాడ,నవంబరు 2,ప్రభాతవార్త ప్రతినిధి:** పూర్తి ఆధునీక వసతులతో రాష్ట్రంలోని జైళ్ళను తీర్చిదిద్దుతున్న ఏపీ హోంశాఖా మంత్రి తానేటి వనిత తెలిపారు.రాష్ట్రం లోని నాలుగు కేంద్ర కారాగారాల్లో 8 నైపుణ్యాభివృద్ధి శిక్షణా సంస్ధలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. వాటి ద్వారా ఖైదీలకు వివిధ అంశాల్లో నైపుణ్య శిక్షణను అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్ధితులు అదుపులో ఉన్నాయన్నారు. దిశ యాప్‌ను 1.60కోట్ల మందికిపైగా డౌన్‌లోడ్ చేసు కున్నారని తెలిపారు. మహిళా సంరక్షణ,భద్రతపై ని ఎ . ా



ఉంచామన్నారు.హోం మంత్రి వనిత మీడియాతో మాట్లాడుతూ సెంట్రల్ జైళ్ళ ఉండి బిఆర్ అంబేద్కర్ ఓపెన్ విశ్వవిద్యాయం నుండి ఇద్దరు ఖైదీలు బంగారు పతకాలు సాధించారని వివరించారు.రాష్ట్రం లోని వివిధ జైళ్ళ లోని పరిస్థితులపై రాష్ట్ర తాజాగా సమీక్షను నిర్వహించామన్నారు.రాష్ట్రం లోని వివిధ సెంట్రల్ జైళ్ళు,సబ్ జైళ్ళు సహా ఇతర జైళ్ళ లోని స్థితిగతులను జైళ్ళ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా జైళ్ళలో ఉండే ఖైదీలకు కల్పిస్తున్న సౌకర్యాలు,ఖైదీల సత్రపవర్తనకు జైళ్ళ అధికారులు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. అదే విధంగా వివిధ జైళ్ళలో సిసి కెమేరాలు అందుబాటులో ఉన్నాయా అని జైళ్ళ శాఖ సూపరింటెండెంట్లను అడగ్గా చాలా వరకు అందుబాటులో ఉన్నట్లు అధికారులు మంత్రికి వివరించారు. అదే విధంగా జైళ్ళలో సిబ్బంది పరిస్ధితులు,ఇతర అంశాలపై హోంమంత్రి తానేటి వనిత సమీక్షించారు.ఖైదీలకు నైపుణ్య శిక్షణ ఏ విధంగా ఇస్తోందీ తదితర అంశాలను జైళ్ళ శాఖ అధికారులతో ఆమె సమీక్షించారు. శిక్షా కాలం పూర్తయ్యాక జైలునుండి బయటకి వచ్చిన వారు మరలా నేరాలకు పాల్పడకుండా సత్రవర్తనతో మెలిగే విధంగా వారి నడవడికలో పూర్తి మార్పులు తీసుకొచ్చేందుకు జైలు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆమె స్పష్టం చేశారు.

జైలు నుండి బయటకు వచ్చిన వెంటనే ఎదో ఒక ఉపాధి అవకాశం పొందే రీతిలో జైలులోనే ఖైదీలకు తగిన ఉపాధి శిక్షణను అందించాలని ఆమె అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వివిధ కేంద్ర కారాగారాలు,జిల్లా జైళ్ళు,సబ్ జైళ్ళలో ఉన్న ఖాళీల భర్తీతో పాటు తగిన వాహనాలు సమకూర్చాల్సిన అవసరం ఉందని అధికారులు తమ దృష్టికి తీసుకొనివచ్చారని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో సమర్ధవంతంగా పనిచేస్తున్నారన్నారు.వారికి ఏపీఎస్పీఎస్ అవకాశం కల్పిస్తామన్నారు. ఏపీఎస్పీఎస్ సమస్యలను పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. విధులు నిర్వహణలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారిస్తామన్నారు.

# చిత్తూరులో క్వారీ చుట్టూ తిరుగుతున్న రాజకీయం

## టిడిపి, వైఎస్సార్సీ మధ్య పేలుతున్న మాటల తూటాలు

**పలమనేరు, నవంబర్ 2 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గంలో రాజకీయం ఓ క్వారీ ఆ క్వారీ ఎమ్మెల్యే ఆక్రమణ, చెక్కు బౌన్స్ కేసు మధ్య తిరుగుతోంది.గత రెండు సంవత్సరాలుగా ఎమ్మెల్యే మండలంలో ఓ క్వారీని అక్రమంగా ఓ వ్యక్తి దగ్గర నుండి లాక్కున్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు.ఈ నేపధ్యంలో స్థానికంగా గత రెండు సంవత్సరాలుగా ఆ క్వారీ ఆక్రమణపై నియోజకవర్గంలోని ఏ వైకాపా,టిడిపి నాయకులు ప్రస్తావన తీసుకురాలేదు.అయితే ప్రస్తుతం ఆ క్వారీ విషయమై వైకాపాలోని కీలక నాయకులు ఆ క్వారీ మాజీ మంత్రి అమరనాథరెడ్డి కుట్రగా ఎమ్మెల్యేపై పెరుగుతున్న ప్రజాధరణ ఓర్వలేకుండా టిడిపి వారు విమర్శలు చేస్తున్నారని తెలిపారు.దీంతో నియోజకవర్గంలో ఒక్కసారిగా వైకాపా,టిడిపి మధ్య మాటల దాడులు చేసుకుంటున్నారు.ఈనెల 1న వైకాపా రాష్ట్ర కార్యదర్శులు కృష్ణమూర్తి,పిఎన్ నాగరాజు ఓ సమావేశంలో క్వారీతో జనార్ధన్ నాయుడుకి ఎటువంటి సంబంధంలేదని, క్వారీని మోహన్ బాబు వద్ద నుండి సబ్లీజుకు తీసుకున్న జనార్ధన్‌నాయుడు వి.కోటకు చెందిన శరత్‌కు విక్రయించడం జరిగిందని,అతనికి సంబంధం లేని క్వారీపై జనార్ధన్ నాయుడు ఎమ్మెల్యేపై అవాస్తవప్రచారాలు చేస్తున్నారని,ఎమ్మెల్యే బెంగళూరులోని ఆయన నివాసానికి కావలసిన సామాగ్రిని తీసుకువస్తానని చెక్కు తీసుకుని ఇలా చెక్కు బౌన్స్ కేసు వేయడం జరిగిందని,టిడిపి ఎమ్మెల్యేపై బురదజల్లే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు.దీనిపై స్పందించిన టిడిపి నాయకులు కొలమాసనపల్లె క్వారీని ఆక్రమించుకున్నారని ఆ క్వారీ యజమాని జనార్ధన్‌నాయుడు వైకాపాలోని కీలక నేతలకు తెలపడం జరిగిందని,వారు స్పందించక పోవడంతో టిడిపి అధినేత చంద్రబాబునాయుడును ఆశ్రయించడంతో టిడిపి శ్రేణులు ఆ విషయాన్ని ఎండగట్టారు.ఎమ్మెల్యే క్వార్వీకి నెల వారి అద్దె చెల్లిస్తానని ప్రస్తుతానికి కొంత మొత్తానికి చెక్కుని అందించినట్లు ఆ చెక్కు బౌన్స్ కావడంలో క్వారీ యజమాని జనార్ధన్ కోర్టును ఆశ్రయించారని, అయితే ప్రస్తుతం వైకాపా నాయకులు మాజీ మంత్రి అమరనాథరెడ్డి ఎమ్మెల్యేపై చేస్తున్న కుట్రని విమర్శలు చేయడం సరికాదని, క్వారీని జనార్ధన్ అనే వ్యక్తి కొనుగోలు చేసి నిర్వహిస్తుండగా అధికారంలోకి వచ్చిన వెంటనే ఎమ్మెల్యే ఆ క్వారీని ఆక్రమించి అధికార బలం, బలగం ఉపయోగించి బెదిరింపులకు గురిచేసి క్వారీని లాక్కున్నారని క్వారీ యజమాని ఆరోపిస్తుంటే ఈ విషయంలో టిడిపి ప్రస్తావన ఎందుకు తీసుకువస్తున్నారని ప్రతి విమర్శలు చేస్తున్నారు.


# క్రీడాకారులకు ప్రభుత్వం చేయూత గ్రామస్థాయిలో స్పోర్ట్స్ క్లబ్బులు: మంత్రి రోజా

**తెనాలి, నవంబర్ 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మట్టిలోమాణిక్యాలుగా ఉన్న క్రీడాకారులను గుర్తించి జాతీయ, అంతర్జాతీయస్థాయిలో రాణించేలా శిక్షణ ఇవ్వటానికి శాప్ హ్యాండ్‌బాల్ అకాడమీని ఏర్పాటుచేయటం జరిగిందని రాష్ట్రపర్యాటక, యువజన సర్వీసులు, క్రీడలు, సాంస్కృతిక శాఖ మంత్రి ఆర్‌కె రోజా అన్నారు.. బుధవారం తెనాలిలోని ఎఎస్ఎన్ స్టేడియంలోశాప్ హా ్యండ్ బాల్ అకాడమీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి రోజా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలోతెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, యువజన సర్వీసులు, క్రీడలుముఖ్యకార్యదర్శిజి.వాణిమోహన్, శాప్ వైస్‌చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎన్.ప్రభాకరరెడ్డి, తెనాలి సబ్‌కలెక్టర్ గీతాంజలి శర్మ పాల్గొన్నారు.. ఎఎస్ఎన్ స్టేడియం ఆవరణలోమంత్రి రోజా ఆర్వో వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించి, శాప్ హ్యాండ్‌బాల్ అకాడమీ క్రీడాకారులకు కేటాయించిన వసతి గదులను పరిశీలించారు. శాప్ హ్యాండ్‌బాల్ లోగోను ఆవిష్కరించారు. హ్యాండ్ బాల్‌కోర్టును రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. అనంతరం కాసేపు హ్యాండ్ బాల్ ఆడి గోల్ చేశారు. ఈసందర్భంగా జరిగిన సభలోమంత్రి రోజా మాట్లాడారు.. సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆదర్శంగా తీసుకుని క్రీడాకారులు ఎన్ని ఇబ్బందులు ఎదురైన లక్ష్యసాధనకు నిరంతరం కష్టపడి విజయంసాధించాలన్నారు.. తెనాలిలో ఎఎస్ఎన్ స్టేడియంలో పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్యంతో శాప్ హ్యాండ్‌బాల్ అకాడమీ తెనాలి డబుల్ హార్స్ సంస్థ సహకారంతో ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఇదే విధంగా నియోజకవర్గాల్లోనూ, జిల్లాలోని శాప్ స్టేడియంల్లో అకాడమీ ఏర్పాటుకు ప్రైవేటుసంస్థలు సహకారం అందించాలన్నారు. తెనాలి శాప్ హ్యాండ్‌బాల్ అకాడమీలో రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన 53 మంది క్రీడాకారుల్లో అత్యంత ప్రతిభ చూపిన 20 మందినిఎంపిక చేసి హ్యాండ్‌బాల్ టీమ్‌నుఏర్పాటు చేయటం జరిగిందన్నారు.. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు గ్రామస్థాయిలోస్పోర్ట్స్ క్లబ్స్ ఏర్పాటు చేసి క్రీడల్లో ప్రావీణ్యం ఉన్నవారి వివరాలను సేకరించటం జరుగుతుందన్నారు.. సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకుని శాప్ ఆధ్వర్యంలో గతంలోఎప్పుడూ లేని విధంగా రూ.50లక్షల విలువైన బహుమతులతో జగనన్న క్రీడా సంబరాలు నిర్వహిస్తున్నామన్నారు.నియోజకవర్గ స్థాయి టీంలకు జిల్లాస్థాయిలో, జోనల్‌స్థాయిలో రాష్ట్రస్థాయిలోపోటీలు నిర్వహించటం జరుగుతుందన్నారు.సిఎం పుట్టినరోజు డిసెంబర్ 21న ఫైనల్స్ నిర్వహిస్తామని, క్రీడల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో గుర్తింపు తెచ్చుకోవటం వలన మంచి భవిష్యత్ ఉంటుందన్నారు.. ప్రభుత్వ ఉద్యోగాలు సాధించవచ్చని అన్నారు.. ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, యువజన సర్వీసులు, క్రీడలు ముఖ్యకార్యదర్శి జి.వాణిమోహన్, శాప్ వైస్ చైర్మన్, ఎండి డాక్టర్ ఎన్. ప్రభాకరరెడ్డి, శాప్ డైరెక్టర్ పి.శైలజ,తెనాలి మునిసిపల్ చైర్‌పర్సన్ ఖలేదా నసీమ్, డిఎస్పీ స్రవంతిరాయ్, తెనాలి డబల్ హార్స్ ఎండి మునగాల శ్యామ్‌ప్రసాద్, మునిసిపల్ వైస్‌చైర్మన్లు హరిప్రసాద్, కోటేశ్వరరావు, కౌన్సిలర్ ఎం.సంధ్యారాణి, స్టెఫ్ సిఇఒ పి.వెంకటనారాయణ, శాప్‌హ్యాండ్‌బాల్ అకాడమీ కోచ్ నాగరాజు, డిఎస్ఏ చీఫ్ కోచ్ మహేష్‌బాబు, ఎన్.వెంకటేశ్వరరావు, పి.సత్యనారాయణరాజు, పలువురుక్రీడాకారులు పాల్గొన్నారు.



తెనాలిలో హ్యాండ్‌బాల్ కోర్టును ప్రారంభిస్తున్న మంత్రి రోజా

# విద్యుత్‌షాక్‌కు గురై గజరాజు మృత్యువాత



**కుప్పం (వి.కోట), నవంబర్ 2 ప్రభాతవార్త:** వన్యప్రాణులు పంటలపై దాడులు చేయకుండా ఉండేందుకు పంట పొలాల్లో అక్రమంగా అమర్చిన విద్యుత్ తీగలు తగిలి ఓ గజరాజు అశువులు బాసిన సంఘటన చిత్తూరు జిల్లా వి.కోట మండలం నాగిరెడ్డిపల్లి సమీపంలో బుధవారం వెలుగు చూసింది. ఈసంఘటనకు సంబంధించి స్థానికుల కథనం మేరకు వివరాలిలా.. నాగిరెడ్డిపల్లి - కొమ్మరి మడుగు మధ్య అటవీ ప్రాంతం ఉంది. తరచూ ఈ ప్రాంతంలో ఏనుగులు తిష్ట వేస్తుంటాయి. అయితే ఎక్కడి నుంచి వచ్చిందో ఓ ఒంటరి ఏనుగు నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సురేష్ అనే రైతు పొలంలో మృతి చెంది ఉండడాన్ని స్థానికులు గుర్తించారు. ఏనుగుకు సమీపంలోనే కాలికి తగిలిన విద్యుత్ వైర్లు పడి ఉండడాన్ని స్థానికులు గుర్తించారు. దీంతో ఏనుగు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందినట్లు నిర్ధారించి అటవీ అధికారులకు సమాచారం అందించారు. అంతలోనే మరో పక్క ఏనుగును గుట్టుచప్పుడు కాకుండా పూడ్చి పెట్టే యత్నాలు చేశారని సమాచారం. విషయం తెలుసుకున్న డిఎఫ్ఒ చైతన్యకుమార్‌రెడ్డి, ఎఫ్ఆర్వో నయీం అలీ సంఘటనా స్థలికి చేరుకుని విచారణ చేపట్టారు. కాగా గజరాజు మృతి చెందిన విషయం తెలిసి సమీప గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఏనుగుకు పూజలు నిర్వహించారు. కాగా పలమనేరు, కుప్పంలలో విస్తరించి ఉన్న కౌండిన్య రాయల్ రిజర్వ ఫారెస్ట్ పరిధిలో గతంలో ఏర్పాటుచేసిన సోలార్ ఫెన్సింగ్, కందకాలు ఎందుకూ పనికి రాకుండా పోయాయి. కందకాలు పూడిపోవడం, సోలార్ కంచె పనిచేయకపోవడంతో అటవీ ప్రాంతం నుంచి ఏనుగులు బయటకు వచ్చి వేటగాళ్లు వన్యప్రాణుల కోసం అమర్చే ఉచ్చులో తగిలి తరచూ ప్రాణాలు కోల్పోతున్నాయి. ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించి కౌండిన్య రాయల్ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో ఏనుగుల దాడుల నియంత్రణవాటి రక్షణకోసం సోలార్ ఫెన్సింగ్, కందకాల నిర్మాణాలు చేపట్టాలని అటవీ సమీప ప్రాంతాల రైతులు కోరుతున్నారు.

## బీసీల హక్కులు హరిస్తున్న వైకాపా ప్రభుత్వం

**గుంటూరు, నవంబర్ 2, ప్రభాతవార్త :**
వైకాపా ప్రభుత్వ అసమర్థ పాలనలో బీసీల హక్కులు హరించుకుపోయాయని తెదేపా సీనియర్ నాయకులు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ నిమ్మల శేషయ్య విమర్శించారు.బుధవారం స్థానికంగా జరిగిన విలేఖరుల సమావేశంలో డాక్టర్ నిమ్మల మాట్లాడుతూ తెదేపా ప్రభుత్వం బిసి కులాలకు చెందిన 19మంది చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించిందన్నారు.103ఎమ్మెల్యే సీట్లు గెలిచిన గత టిడిపి ప్రభుత్వంలో 9మంది బిసిలకు మంత్రిపదవులు ఇచ్చి పార్టీ వారికి సముచిత గౌరవం కల్పించిందని స్పష్టంచేశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 34శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత తెదేపాకే దక్కుతుందని చెప్పారు.సిఎం జగన్ రెడ్డి ప్రభుత్వంలో 151ఎమ్మెల్యే సీట్లు గెలిచినప్పటికీ కేవలం 10మందికి మాత్రమే మంత్రిపదవులు దక్కాయన్నారు.ఈ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత జరిపిన స్థానిక సంస్థల ఎన్నికల్లో...గత 26సంవత్సరాల నుండి ఉన్న 343శాతం బిసి రిజర్వేషన్లను 24శాతానికి తగ్గించి ఎన్నికలు జరిపిందని గుర్తుచేశారు.బిసి కార్పొరేషన్ ద్వారా బిసీలకు ఎన్ని కోట్ల రుణాలు ఇచ్చారో శ్వేతపత్రం విడుదల చేయాలని ప్రశ్నించారు.పెళ్ళికానుక,విదేశీ విద్య,స్వయం ఉపాధి రుణాలు ఎక్కడని ప్రశ్నించారు.ఈ ప్రభుత్వంలో బిసీల మనుగడ కష్టంగా మారిందని కనీసం బీసీలకు గౌరవం కూడా లభించడం లేదని వాపోయారు.రానున్న ఎన్నికల్లో బీసీలు వైకాపా ప్రభుత్వానికి తగినబుద్ధి చెప్తారని హెచ్చరించారు.



## సానుకూల దృక్పదంతో ఒత్తిడి అధిగమించవచ్చు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబరు2, ప్రభాతవార్త:**
నేటి ఆధునిక జీవన ప్రయాణంలో ఒత్తిడి అధికంగా ఉంటుందని, దానిని అధిగమించేందుకు సానుకూల దృక్పదం అలవర్చుకోవాలని వర్సిటీ సైకాలజిస్ట్ డా॥జి.సరోజ అన్నారు. ఏఎన్‌యు ఫార్మశీ కళాశాలలో అంతర్జాతీయ ఒత్తిడి అవగాహన దినోత్సవంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ప్రమీళారాణి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో మానసిక ఒత్తిడి జీవితంలో ఒక భాగం అయ్యిందని పేర్కొన్నారు. డా॥ సరోజ మాట్లాడుతూ ప్రపంచ గణాంకాలు, దేశ గణాంకాల ప్రకారం ఒత్తిడి ఎదుర్కొంటున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుందన్నారు. 2030నాటికి ప్రపంచ జనాభాలో 43శాతం ఒత్తిడి, ఇతర మానసిక రోగాలకు గురౌతున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా జీవితం పట్ల అనుకూల దృక్పదం, శారీరక వ్యాయామం,విలువలతో కూడిన నిబద్ధతతో జీవితాన్ని గడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా॥గాయత్రీరమ్య, డా॥ఎ.అన్నపూర్ణ, డా॥ఇ.ప్రవల్లిక, డా॥సృజనీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎర్రన్నాయుడుకు టిఎన్ఎస్ఎఫ్ నివాళి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబరు2, ప్రభాతవార్త:** వర్సిటీ టిఎన్ఎస్ఎఫ్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో టిడిపి సీనియర్ నాయకులు కింజరపు ఎర్రన్నాయుడు 10వ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. వర్సిటీ ఎదురుగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎర్రన్నాయుడు చిత్రపటానికి నివాళి అర్పించారు. అనంతరం టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు కొర్రపాటి అభిషేక్ మాట్లాడుతూ మాట్లాడుతూ టిడిపి ఆవిర్భావం నుంచి చివరిక్షణం వరకు ప్రజలకోసం, పార్టీకోసం కష్టించి పనిచేశారన్నారు. ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డగా బడుగు, బలహీన వర్గాల ప్రతినిధిగా పార్టీకోసం, ప్రజలకోసం పనిచేసి జాతీయ రాజకీయాలలో గుర్తింపు పొందారని, బిసిల అభ్యున్నతికి ఎంతో పనిచేశారన్నారు. ఈసందర్భంలో వెంకటేష్, అఖిల్, రామకృష్ణ, రుషికేష్, నాగేశ్వరరావు, హేమంత్, వరప్రసాద్, సుబ్రహ్మణ్యం, రఘు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## అవగాహన...లో దేవులపల్లి కృష్ణశాస్త్రి జయంతి

**గుంటూరు కల్చరల్, నవంబర్ 2, ప్రభాతవార్త :** లలితమైన భాష,గాఢ అనురక్తి ,పదలాలిత్యంతో దేవులపల్లి కృష్ణశాస్త్రి భావకవిత్వోద్యమాన్ని పరిపుష్టం చేశారని అవగాహన సంస్థ సభ్యులు నివాళులర్పించారు.సంస్థ కార్యాలయంలో అవగాహన మనమూ పాడుదాం రండి సభ్యులు తమ మాటలు,పాటలతో దేవులపల్లికి స్వరనీరాజనం అర్పించారు.కార్యక్రమంలో సంగీత విద్వాంసులు కె.ఆర్.వేణుగోపాల్ మాట్లాడుతూ తెలుగుకవిత్వ లోకాన కృష్ణశాస్త్రిది ఓ ప్రముఖ అధ్యాయమన్నారు.ఆయన కవిత్వంలో బావుకత్వం వెల్లివిరుస్తుందన్నారు.ఆంధ్ర షెల్లీగా ప్రఖ్యాతిగాంచి కృష్ణపక్షం వంటి గొప్ప రచనలను తెలుగు పాఠకులకు అందించిన మేటి సాహితీ దురంధరుడు దేవులపల్లి కృష్ణశాస్త్రి అన్నారు.గాయకుడు ఘనశ్యామాచార్యులు మాట్లాడుతూ 1975లో కళాప్రపూర్ణ,1978లో సాహిత్య అకాడమీ అవార్డు,1976లోపద్మభూషణ్‌లు దేవులపల్లిని వరించాయన్నారు.కార్యక్రమంలో దేవులపల్లి పాటలను రాజ్యలక్ష్మీ అనురాధ,రాజశేఖర్,జగన్మోహనరావు,మల్లేశ్వరరావు,లావణ్య తదితరులు ఆలాపించారు.

## అడ్వంచర్ క్యాంప్‌నకు గురవయ్య డిగ్రీ కళాశాల విద్యార్థి

**గుంటూరు కల్చరల్, నవంబర్ 2, ప్రభాతవార్త :** ఈనెల 5నుండి 14వ తేది వరకు పదిరోజుల పాటు హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని మనాలిలో జరగనున్న జాతీయస్థాయి అడ్వంచర్ క్రీడల పోటీలకు తమ కళాశాలలో బికాం సెకండ్ ఇయర్ చదువుతున్న ఇమ్మానియేల్ రాజ్ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం క్రీడల విభాగం ద్వారా ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మంచాల బోస్‌బాబు తెలియజేశారు.బుధవారం కళాశాలలో జరిగిన ఆత్మీయ అభినందనలో కళాశాల కార్యదర్శి మరియు కరస్పాండెంట్ మాజేటి వెంకట రామకోటి ముత్యాలు పుష్పగుచ్ఛంతో పాటు ప్రయాణ ఖర్చులకు నగదు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ వి.వేణుగోపాలరావు అధ్యాపకులు,ఎన్ఎస్ఎస్ విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగభర్తీని ప్రభుత్వాలు వెంటనే చేపట్టాలి

**హైదరాబాద్, నవంబరు 2,ప్రభాతవార్త:** కేంద్రంలో ఖాళీగా ఉన్న 16లక్షల ఉద్యోగాలను రాష్ట్రంలోని 2లక్షల ఉద్యోగాలను ప్రభుత్వాలు వెంటనే భర్తీ చేయాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం కాచిగూడలో సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. 72కేంద్ర మంత్రిత్వశాఖలల్లో దాదాపు 8.72లక్షలకు పైగా ఉద్యోగాలు, రక్షణ రంగంలో 2.27లక్షలు, హోంశాఖలో 1.28లక్షలకుపైగా ఖాళీలు, అలాగే పోస్టల్‌డిపార్ట్‌మెంట్‌లో 90.050, రెవెన్యూశాఖలో 76,327 ఖాళీలు, సైన్స్ అండ్‌టెక్నాలజీలో 8227 , గనుల శాఖలో 6925, జలవనరులశాఖలో 4557, ఆరోగ్య,కుటుంబసంక్షేమంలో 2,103ఖాళీలు ఉన్నాయని ఇలా మొత్తం 8లక్షల 72వేలకుపైగా భర్తీ చేయాల్సి ఉందన్నారు. అవికాక 1672 ఐఏఎస్, 1452 ఐపిఎస్ పోస్టులు ఇతర సివిల్ సర్వీస్ పోస్టులు 3వేలకుపైగా ఖాళీగా ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం నియంత్రణలో ఉండే 245 ప్రభుత్వరంగ సంస్థలు, యూనివర్సిటీలు, హైయర్ జ్యుడిషియరీలో అలాగే రక్షణ విభాగాల్లో 6లక్షలకుపైగా ఖాళీలు ఉన్నా భర్తీ చేయకుండా అన్యాయం చేస్తున్నారన్నారన్నారు. అలాగే రాష్ట్రంలోనూ 2లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉంటే సిఎం కెసిఆర్ కేవలం 82వేల ఖాళీలు భర్తీ చేస్తున్నట్లు 10నెలల క్రితమే ప్రకటించారని మిగిలిన పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఈసమావేశంలో ఓబిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్‌యాదవ్, రాయలసీమ జిల్లా ఇంచార్జ్ కె.బాలాజీ, వివిధ జిల్లాల ప్రతినిధులు రసపుత్ర రజిని, బైగాలం ప్రభాకర్‌యాదవ్, ఆదిలక్ష్మి, రాణి, దేరంగుల రమణ, బత్తుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నా హత్యకు కుట్ర జరుగుతోంది

**● నాపై ఈగ వాలినా కేంద్రం ఊరుకోదు ● నన్ను టచ్ చేసి చూడాలంటూ సవాల్ విసిరిన బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్**


బుధవారం నాంపల్లిలోని బిజెపి కార్యాలయంలో మాట్లాడుతున్న ఈటల రాజేందర్

**హైదరాబాద్, నవంబరు 2 ప్రభాతవార్త:** తనను హత్య చేసేందుకు కుట్ర జరుగుతుందని, పక్కా స్కెచ్ ప్రకారమే మునుగోడులో తనపై దాడి జరిగిందని బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఆరోపించారు. నాపై ఈగ వాలినా కేంద్ర ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని, టచ్ చేసి చూడాలంటూ ప్రభుత్వానికి సవాల్ విసిరారు. మునుగోడు ఉప ఎన్నిక నేపథ్యంలో ఈటల రాజేందర్ టిఆర్ఎస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. బుధవారం నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మునుగోడు నియోజకవర్గంలోని పలివెలలో కేంద్ర మంత్రి కిషన్ ప్రచారాన్ని కొందరు అడ్డుకున్నారని, ఈసమయంలో పోలీసు వ్యవస్థ ఏం చేస్తుందని ప్రశ్నించారు. పథకం ప్రకారమే తన కాన్వాయ్‌పై దాడి చేశారన్నారు. పక్కా స్కెచ్ ప్రకారం మునుగోడులో దాడి జరిగిందన్నారు. ఒక్క రక్తపు బొట్టు కారినా సిఎం కెసిఆరే బాధ్యత వహించాలన్నారు. ముఖ్యమంత్రి ప్రోత్సాహంతోనే బిజెపి నేతలపై దాడులు జరుగుతున్నాయన్నారు. పలివెలలో ప్రచారం చేస్తున్న నాసతీమణిని దూషించారన్నారు. బిజెపి కార్యకర్తలపై రాళ్లు రువ్వి జెండా కర్రలతో కొట్టారన్నారు. నాకు గన్‌మెన్‌లు లేకపోతే నా తలకు తీవ్ర గాయాలు అయ్యాయన్నారు. నా పిఆర్‌ఓ చైతన్య, గన్‌మెన్ అంజయ్యలకు గాయాలు అయ్యాయన్నారు. ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి డిఎస్‌పిని కొట్టారని అన్నారు. రాష్ట్ర మంత్రులు ప్రచారం చేస్తుంటే తాము అడ్డుకున్నామా? అంటూ ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఒక్కటే బయటకు వెళ్లినా, సురక్షితంగా ఇంటికి చేరేవాళ్ల మన్నారు. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదన్నారు. టిఆర్ఎస్ మీటింగ్ వద్దకు వంద మంది బిజెపి కార్యకర్తలు వెళితే ఊరుకుంటారా అన్నారు. టిఆర్ఎస్ దౌర్జన్యాలు ఆపకపోతే ప్రజలే బొంద పెడతారన్నారు. ముఖ్యమంత్రి ప్రోత్సాహంతోనే బిజెపి నేతలపై దాడులు జరుగుతున్నాయన్నారు. హుజురాబాద్‌లో అవసరం లేకున్నా అనేక మందికి గన్‌లైసెన్సు ఇచ్చారన్నారు. ముఖ్యమంత్రి ఆడిస్తే ఆడే చెంచాలకు బిజెపి భయపడదన్నారు. హుజురాబాద్‌లో టిఆర్ఎస్ ఓటమితో తనపై కెసిఆర్ పగ పట్టారన్నారు. మునుగోడులో కెసిఆర్ డబ్బు, మద్యాన్ని నమ్ముకున్నారన్నారు. కేంద్ర మంత్రికే రక్షణ లేకపోతే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటన్నారు. టిఆర్ఎస్ దాడులను చూస్తూ ఊరుకోబోమని, దెబ్బకు దెబ్బ ఉంటుందన్నారు. దేశాన్ని పాలిస్తున్న పార్టీలో తాను సభ్యుడినినని, ఈ విషయాన్ని కెసిఆర్ గుర్తుంచుకోవాలన్నారు.

### దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి
### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్‌ను కోరిన బిజెపి నేతలు

మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా పలివెల గ్రామంలో ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్‌ను బిజెపి నేతలు కోరారు. బుధవారం మాజీ ఎమ్మెల్యే ఎన్.ఇంద్రసేనారెడ్డి, సెక్రటరీ ప్రకాష్‌రెడ్డి, లీగల్ సెల్ జాయింట్ కన్వినర్ రామారావు, అధికార ప్రతినిధి ఎన్.వి.సుభాష్‌ల బృందం బుద్ధభవన్‌లో ఎన్నికల అధికారిని కలిసి జరిగిన సంఘటన గురించి వివరించారు. దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ దాడిలో గన్‌మెన్‌తో పాటు మరో ముగ్గురు బిజెపి నేతలకు గాయాలు అయ్యాయన్నారు. ఉప ఎన్నిక ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# భారత్ జోడో కాదు..తోడో యాత్ర

**● రాహుల్‌గాంధీ తెలంగాణ, భారత ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలి ● ఇందిరాగాంధీ విగ్రహానికి నివాళులు అర్పించిన రాహుల్ పివి విగ్రహం మొహం చూడటానికి ఇష్టపడలేదు: ఎంపి డా.లక్ష్మణ్**

**హైదరా బాద్, నవంబరు 2 ప్రభాత వార్త:** హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న నెక్లెస్ రోడ్డులో ఉన్న ఇందిరా గాంధీకి నివాళులు అర్పించిన రాహుల్ గాంధీ పక్కనే రెండుగుల దూరంలో ఉన్న మాజీ ప్రధాని, కాంగ్రెస్ నాయకులు పివి నర్సింహా రావు విగ్రహంవైపు కనీసం కన్నెత్తి చూడలేదని బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యులు, ఎంపి డా.లక్ష్మణ్ అన్నారు. బుధవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ కాంగ్రెస్ నాయకులు రాహుల్‌గాంధీ మెప్పుకోసం చేసిన నాటకమా? దీనికి సమాధానం చెప్పాలంటూ డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజలను, భారతదేశ ఆర్థిక పరిస్థితిని గతిని మార్చిన నాయకుడు కాంగ్రెస్ పార్టీ ద్వారానే దేశానికి ప్రధానిగా పనిచేసిన పివి నర్సింహారావు విగ్రహానికి ఎందుకు నివాళులు అర్పించలేదో వెంటనే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దేశ ప్రజలకు, ముఖ్యంగా తెలంగాణ ప్రజలకు వెంటనే రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలన్నారు. మీ కుటుంబానికి బానిసలుగా ఉన్న వారికి మాత్రమే విలువ ఉంటుందని మరోసారి రుజువు అయిందన్నారు. ప్రధానిగా పనిచేసి పివి నర్సింహా రావుకు ఢిల్లీలో ఘాట్ ఇవ్వకుండా అంతిమ సంస్కారాలు సైతం ఢిల్లీలో చేయకుండా హైదరాబాద్ పంపించి ఆనాడు అవమానించారన్నారు. ఈ రోజు పివి విగ్రహానికి నివాళులు అర్పించకుండా అమానించిరన్నారు. కొత్త కాంగ్రెస్ అధ్యక్షులు పివితో కలిసి పనిచేసిన మల్లిఖార్జున ఖర్గే సైతం ఈ విషయంపై స్పందించాలన్నారు. చార్మినార్ దగ్గరకు వెళ్లి మాట్లాడిన రాహుల్‌గాంధీ పక్కనే ఉన్న చారిత్రాత్మకమైన భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయానికి వెళ్లకపోవడం ఏమిటని ప్రశ్నించారు. మీరు చేస్తున్నది భారత్ జోడో యాత్రనా లేకపోతే భారత్ తోడో యాత్రనా అంటూ దుయబట్టారు. మీ నాయకత్వమేకదా భారత్‌ను మత ప్రాతిపదికన పాకిస్తాన్‌గా విడగొట్టి, కశ్మీర్‌ను ఆగంచేసింది మరోసారి దేశాన్ని విభజించే కుట్ర మీయాత్ర ద్వారానే సాగుతుందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ యాత్రకు పూర్తిగా అధికార టిఆర్ఎస్ పార్టీ మద్దతుందని తెలంగాణలో కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీల జోడో యాత్ర సాగిన విషయం ప్రజలకు చాలా స్పష్టంగా అర్థమవుతుందన్నారు. రాహుల్‌గాంధీ చేస్తున్న యాత్రలో కాంగ్రెస్ పార్టీ అసలు రంగు భయటపడిందన్నారు. యాత్ర ద్వారా ప్రయాస తప్ప ప్రజల మద్దతు లభించదన్నారు.

# నైనీ, వికె7 గనుల్లో ఉత్పత్తి సత్వరమే ప్రారంభించాలి

**700 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం సాధించాలి: వీడియో కాన్ఫరెన్స్‌లో సింగరేణి సిఎండి శ్రీధర్**

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్ సంస్థ ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరంలో 700 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలని లక్ష్యంగా కలిగిన నేపథ్యంలో అందుకు అనుగుణంగా కృషి చేయాలని ఆ సంస్థ సిఎండి ఎన్ శ్రీధర్ విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా కొత్తగా తలపెట్టిన ఒడిశా రాష్ట్రంలోని నైనీ బ్లాక్, వీకే-7 ఓపెన్ కాస్ట్ గనుల నుండి తక్షణమే ఉత్పత్తిని ప్రారంభించాలని ఆదేశించారు. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్ నుండి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో బొగ్గు ఉత్పత్తిపై సమీక్షించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ ఈ ఏడాది జూన్ నుండి అక్టోబరు నెల వరకూ కురిసిన భారీ వర్షాల కారణంగా నెలవారీ లక్ష్యాల సాధనలో ఒకింత వెనుకబడి ఉన్నాయమని, దీన్ని అధిగమిస్తూ రోజుకు కనీసం 2.20 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి అంతే పరిమాణంలో రవాణా జరపాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం వర్షాలు పూర్తిగా తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో ఏరియాల జనరల్ మేనేజర్లు సంబంధిత గనుల అధికారులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి నిర్థిష్ట ప్రణాళికతో లక్ష్యాలు సాధించేలా చూడాలని స్పష్టం చేశారు. బొగ్గు ఉత్పత్తిలో వెనుకబడిన కొత్తగూడెం, భూపాలపల్లి, శ్రీరాంపూర్, బెల్లంపల్లి ఏరియాలు తక్షణమే మరింత పుంజుకుని ఉత్తిని పెంచాలని తెలిపారు. కాగా థర్మల్ విద్యుత్ కేంద్రాలు, ఇతర పరిశ్రమల నుండి బొగ్గుకు అధిక డిమాండ్ వస్తోందని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. శ్రీరాంపూర్ ఓసి, భూపాపల్లిలోని కెటీకే ఓసీ, కొత్తగూడెం ఏరియాలోని జేవీఆర్ ఓసీ-2 గనులకు సంబంధించి కొత్త ఓబీ కాంట్రాక్టులను ఖరారు చేయడం జరిగిందని చెప్పారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఆయా ప్రాంతాల్లో ఓబీ పనులు ప్రారంభించేలా ఏరియా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డైరక్టర్లు ఎస్ చంద్రశేఖర్, డి సత్యనారాయణ రావు, అడ్వైజర్లు డిఎన్ ప్రసాద్, సురేంద్ర పాండే, ఇడిలు జె అల్విన్, జీఎంలు కె సూర్యనారాయణ, సిహెచ్ నరసింహరావు, ఎం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతి ప్రయోజనాల కోసం ఖనిజ సంపద

**జిఎస్ఐటిఐ డిప్యూటీ డైరక్టర్ వెంకటేశ్వర రావు**

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** దేశ ఖనిజ సంపదను జాతి ప్రయోజనాల కోసం వినియోగించడం జరుగుతోందని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ (జిఎస్ఐటిఐ) డిప్యూటీ డైరక్టర్ జనరల్ సిహెచ్ వెంకటేశ్వరావు తెలిపారు. దీని నిమిత్తం ఖనిజాలను వెలికి తీస్తున్న ఇంజినీర్లు నేడు అందుబాటులోకి వస్తున్న అత్యాధునిక సాంకేతికతను వినియోగించాలని సూచించారు. హైదరాబాద్‌లోని మైనింగ్ ఇంజినీర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎంఇఏఐ) కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ దేశం ఖనిజ వినియోగంలో స్వావలంబన సాధించే దిశగా కృషి చేయాలన్నారు. పర్యావరణ హిత మైనింగ్ పద్ధతులు అందుబాటులోకి వచ్చినందున హాని కలగని మేలైన పద్ధతులను పరిశ్రమల వారు పాటించే విధంగా మార్గ నిర్దేశం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రపంచంలోనే భారత దేశం ఒక అగ్ర గామి ఆర్థిక వ్యవస్థగా రూపుదిద్దుకుంటున్న నేపథ్యంలో ఖనిజ సంపద వెలికితీయడం, దాన్ని సద్వినియోగం చేయడంలో ఇంజినీర్లు బృహత్తర పాత్ర పోషిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డైరక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ రంగనాధీశ్వర్, ఎంఇఏఐ సెక్రటరీ జనరల్ నర్సయ్య, ఎంఇఏ అసోసియేషన్ హైదరాబాద్ చాప్టర్ వైస్ ఛైర్మన్ డాక్టర్ ఎంఎస్ వెంకటరామయ్య, సెక్రటరీ బి మహేశ్, అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఫసియొద్దీన్, విఎస్ రావు, నైవేలీ లిగ్నైట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ సురేంద్ర మోహన్, తదితరులు పాల్గొన్నారు.


## వరికి తెగుళ్లు: ఫలితం ఇవ్వని మందులు

### దిగుబడిపై ప్రభావం, ఆందోళనలో రైతాంగం

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** తెలంగాణలో వరి పంటకు ముఖ్యంగా ఆలస్యంగా వేసిన చేలకు వివిధ తెగుళ్ల వ్యాపించడంతో రైతాంగం ఆందోళన చెందుతోంది. ప్రధానంగా వరి చేలుకు అగ్గి తెగులు సోకిందని చెబుతున్నారు. దీనికి తోడు పలు చోట్ల వరికి ఆకు ఎండు తెగులు, మెడవిరుపు, పొడ తెగులు, సుడిదోమ తదితర తెగుళ్ల వ్యాపిస్తున్నాయని పలువురు రైతులు కన్నీటి పర్యాంతమవుతున్నారు. రాష్ట్రంలోని ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్, నిజామాబాద్, జనగామ, నల్లగొండ తదితర జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో రైతాంగం వరి పంటకు అగ్గి తెలుగు సోకినట్లు రైతులు వాపోతున్నారు. అగ్గి తెగులును ఎదుర్కొనేందుకు రైతులు అధికధరలు పెట్టి వివిధ రకాల క్రిమిసంహారక మందులను కొనుగోలు చేసి పంటపై పిచికారీ చేస్తున్నారు. అయినా ఫలితం మాత్రం రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరి చేలు దుబ్బు చేసే దశలో నీటి మట్టానికి దగ్గరగా ఉండే ఆకుల తొడిమెలపైన, కాండం మీద, రెండు లేదా మూడు సెంటీమీటర్ల పొడవు కలిగిన దీర్ఘ వృత్తాకారంలో మచ్చలు ఏర్పడుతున్నాయని రైతులు అంటున్నారు. ఈ మచ్చలు ఒకదానితో ఒకటి కలిసి పాము పొడ ఆకారాన్ని పోలి ఉటున్నట్లు చెబుతున్నారు. మచ్చలపైన ఉన్న శిలింద్రం రూపాంతరం చెంది సిద్ధ బీజాలు ఏర్పడుతున్నాయయని పలువురు కంట తడి పెడుతున్నారు. మరోపక్క నారుమడి దశలో ఉన్న సమయంలో ఆకు చివరల నుండి కింది వరకూ తడిసినట్లుగా ఉండి పసుపు రంగుకు మారి ఎండిపోయి మొక్కలు చనిపోయాయి. దీంతోపలువురు రైతులు మరోసారి అధిక ఖర్చు చేసి నాట్లు వేశారు. అయితే పిలకలు తొడిగే దశలో ఆకులపైన పసుపు రంగు మచ్చలు ఏర్పడి వీటి చుట్టూ దాగు మచ్చలుగా మొదలై అంచుల వెంబడి అలల మాదిరిగా పై నుండి క్రమేపీ మట్టల వరకూ వ్యాపించినట్లు వెల్లడిస్తున్నారు. ఈ తెగుళ్ల ధాన్యం దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు.

## రైతుల ఖాతాల్లో నగదుపై వ్యవసాయ శాఖ సీరియస్

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** రైతుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ కావడంపై వ్యవసాయశాఖ సీరియస్‌గా తీసుకుంది. అధికారులకు సమాచారం ఇవ్వడంతో నగదు ఎక్కడ నుండి వస్తుందనే దానిపై ఆరా తీస్తున్నారు. అసలు డబ్బును ఎవరు, ఎక్కడ నుండి రైతుల ఖాతాల్లో ఎందుకు జమ చేస్తున్నారనే అంశాలపై వ్యవసాయ శాఖ అధికారులు వివరాలు సేకరిస్తున్నట్లు తెలియవచ్చింది. వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని ఊకల్, జగన్నాధపల్లి, గట్టికల్ గ్రామాల రైతులకు ఎక్కడి నుండో డబ్బులు జమ అవుతున్నాయి. ఎక్కడి నుండి ఎవరు వేస్తున్నారో తెలియకుండానే ఒక్కో రైతు ఖాతాలో 10 వేల రూపాయల నుండి 50 వేల రూపాయల వరకూ జమ అయ్యాయి. వారి ఖాతాల్లో నగదు జమ అయినట్లు రైతుల సెల్ ఫోన్లకు కెనరా, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఏపీజవీబీ తదతర బ్యాంకుల నుండి మెసేజ్‌లు వచ్చాయి. మరి కొందరు రైతులకు ఎటువంటి సమాచారం లేకుండానే వారి బ్యాంకు ఖాతాల్లో పెద్ద ఎత్తున నగదు జమ కావడం చర్చనీయాంశమైంది. మెసేజ్‌లు రావడతో రైతులు బ్యాంకులకు వెళ్లి నగదు తీసుకుంటున్నారు. రైతుల ఖాతాల్లో డబ్బు పడుతున్నాయనే ప్రచారం జరుగుతుండడంతో మరి కొంత మంది రైతులు బ్యాంకుల వద్ద క్యూకడుతున్నారు. ఈ విషయమై స్థానిక వ్యవసాయ శాఖ అధికారులు కమిషనర్ కార్యాలయ అధికారుల దృష్టికి తీసుకు రావడంతో దీనిపై విచారణ చేస్తున్నట్లు తెలియవచ్చింది.



# పబ్లిసిటికే పరిమితమైన స్పందన కార్యక్రమం ఎందుకు?

## టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు

**మంగళగిరి, నవంబర్ 2, ప్రభాతవార్త :** సామాన్య ప్రజలపై జరుగుతున్న వేదింపులకు ముగింపు ఎప్పుడు? అన్నవరానికి చెందిన ఆరుద్ర అనే మహిళా న్యాయం కోసం సీఎం క్యాంపు కార్యాలయం వద్ద ఆత్మహత్యాయత్నం చేయడం బాధాకరం తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.కూతురి వైద్యానికి తన ఇంటిని అమ్ముకునే స్వేచ్ఛకూడా ఆమెకు లేకుండా చేయడం దారుణమన్నారు.దీనికి కారణమైన మంత్రి గన్‌మెన్ తదితరులపై వెంటనే చర్యలు తీసుకోవాలని చంద్రబాబు డిమాండ్ చేశారు.తనకు న్యాయం చేయమని గతంలో కాకినాడ కలెక్టరేట్ ముందు ఆరుద్ర ధర్నా చేసినప్పుడే ప్రభుత్వం చర్యలు తీసుకుంటే ఇంతవరకు వచ్చేదా? అని ఎద్దేవ చేశారు.ప్రజలను కలవాలంటే ఈ ముఖ్యమంత్రికి అహంకారం అడ్డువస్తుందా? ప్రజల సమస్యలు పరిష్కరించలేనప్పుడు పబ్లిసిటీకి పరిమితమైన స్పందన కార్యక్రమంతో ఎవరికి ఉపయోగం? అని ఆగ్రహం వ్యక్తంచేశారు.

### అనంతపురం జిల్లాలో విద్యుత్ ప్రమాదంపై టిడిపి అధినేత చంద్రబాబు దిగ్భ్రాంతి

అనంతపురం జిల్లా బొమ్మనహాల్ మండలం దర్గాహోన్నూరులో వ్యవసాయ కూలీలపై విద్యుత్ తీగలు తెగిపడి 4గురు వ్యవసాయ కూలీలు మృతి చెందడం అత్యంత విషాదకరం తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆవేదన వ్యక్తంచేశారు.విద్యుత్ తీగలు తెగిపడటం వారంరోజుల్లో ఇది రెండోసారి,ఇటీవల ఒక్కరోజే ఈ తరహా ప్రమాదంలో 5గురు చనిపోయారని అన్నారు.వరుస ప్రమాదాలు ఎందుకు జరుగుతున్నాయి? విద్యుత్ శాఖ పర్యవేక్షణ ఏమైంది.నిర్వహణ ఎందుకు అటకెక్కింది? గట్టిగా ప్రభుత్వాన్ని చంద్రబాబు నిలదీశారు.ప్రజలు పిట్టల్లా రాలిపోతుంటే ఈ ప్రభుత్వానికి పట్టదా? ప్రమాద ఘటనలపై సమగ్ర విచారణ జరపాలని,ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యం అందించాలని అన్నారు.మృతుల కుటుంబాలకు ప్రభుత్వం పరిహారం తక్షణమే చెల్లించాలని చంద్రబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## క్రైస్తవ సంఘ కాపరుల ఆత్మీయ సదస్సు

**గుంటూరు ప్రభాత వార్త ప్రతినిధి:**
గుంటూరు రామచంద్రనగర్‌లో బుధవారం గుంటూరు ఎపిక్ పాస్టర్స్ ఫెలోషిప్ వారి ఆద్వర్యంలో కింగ్డమ్ చర్చిలో క్రైస్తవ సంఘ కాపరుల ఆత్మీయ సదస్సు జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్‌వెస్లీ పాల్గొనటం జరిగింది.ఈ సమావేశంలో సభకు అద్యక్షత వహించిన రెవరెండ్ శ్యాంసన్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో క్రైస్తవ బరియల్ గ్రౌండు విషయంలో క్రైస్తవులకు జరిగిన అన్యాయాన్ని ఎన్ని పోరాటాలు చేసిన ఎంత మంది ప్రజా ప్రతినిధులను కలిసిన సమస్య పరిష్కారం కావటం లేదని ఈ విషయంలో ప్రభుత్వంతో మాట్లాడి సమస్యను పరిష్కరించమని కోరటం జరిగిందన్నారు.అదేవిధంగా క్రైస్తవులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల మాట్లాడటం జరిగిందన్నారు.అనంతరం ముఖ్య



అతిధి బొల్లవరపు జాన్ వెస్లీ మాట్లాడుతూ బరియల్ గ్రౌండు విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్ళి ఏవైతే న్యాయపరమైన సమస్యలు ఎదురయ్యాయో వాటిని పరిష్కరించే దిశగా ప్రయత్నిస్తానని చెప్పటం జరిగిందని,ఈ విషయంలో స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారం ఎంతో అవసరమని ముందుగా స్థానిక ప్రజా ప్రతినిధుల దృష్టికి ఈ సమస్యను తీసుకు వెళ్ళి తద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ధామని చెప్పటం జరిగిందన్నారు.అదేవిధంగా ఈ బరియల్ గ్రౌండ్ సమస్య రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఉందని ప్రతి జిల్లాలో కూడా బరియల్ గ్రౌండ్ క్రైస్తవులకు ఇచ్చే విధంగా ప్రయత్నిస్తానని చెప్పటం జరిగిందన్నారు.అదేవిధంగా రెండవ విడత సంఘ కాపరుల గౌవర వేతనానికి సంభందించి అర్హులైన ప్రతి ఒక్కరూ కూడా అప్లై చేయాలని చెప్పటం జరిగిందని,దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న అర్హులైన క్రైస్తవులందరూ క్రైస్తవ పరిశుద్ధ స్థలాలైన జెరూసలేం తదితర స్థలాలను సందర్శించటానికి ధరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేసారు.ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి క్రైస్తవుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి అన్ని సమస్యలు పరిష్కరిస్తున్నారని,అందువల్ల రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మరలా జగన్మోహన్‌రెడ్డిని క్రైస్తవులందరూ బలపరిచి ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు.ఇప్పటికే నవరత్నాల రూపంలో అత్యధిక శాతం క్రైస్తవులు సంక్షేమ పధకాలను అందుకుంటున్నారని భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా చేయని విధంగా క్రైస్తవులకు మేలు చేస్తున్న జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం పట్ల మనందరం కృతజ్ఞత కలిగి ఉండాలని పేర్కొనటం జరిగిందన్నారు.సమావేశంలో ఏపీఎస్‌ఎంఎఫ్‌సి డైరెక్టర్ మనోరంజని,ఈపిఎఫ్ అద్యక్షులు మోహన్‌రావు,రాజశేఖర్,రఘునందన్,క్రిస్టియన్ యూత్ ప్రసిడెంట్ విజయ్‌బాబు,రెవరెండ్ విక్రాంత్,దాసు,వివిధ క్రైస్తవ సంఘాల మత పెద్దలు సంఘ కాపరులు అధిక సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో హింసకు ప్రతిహింస సమాధానం కాదు

**పలివెలలో గాయపడిన వారిని పరామర్శించిన కెటిఆర్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబరు2:** ప్రజాస్వామ్యంలో హింసకు ప్రతి హింస సమాధానం కాదని టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. శాంతికాముకులం కాబట్టి ఓపికగా ఉంటున్నామన్నారు. మునుగోడులో మంగళవారం జరిగిన దాడిలో గాయపడి నాగోల్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను కెటిఆర్‌తో పాటు హోమ్ మంత్రి మహమూద్ అలీ, జిహెచ్ఎంసీ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ తదితరులు పరామర్శించారు.

బాధితులను పరామర్శించిన అనంతరం మంత్రి కెటిఆర్ మీడియాతో మాట్లాడుతూ ఉప ఎన్నిక వేళ మునుగోడు మండలం పలివెలలో ఈటల నేతృత్వంలో టిఆర్ఎస్ నేతలపై దాడులకు తెగబడ్డారని ధ్వజమెత్తారు. ఈ దాడిలో ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి,కుసుమ జగదీశ్ సహా 12 మంది నాయకులకు గాయాలయ్యాయని తెలిపారు.

ఎన్నికల్లో సానుభూతి కోసం బిజెపి చిల్లర రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు. ఓటమి భయంతోనే ఎన్నికల ప్రచారానికి అమిత్ షా మొహం చాటేశారని,బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా కూడా రాలేదని ఎద్దేవా చేశారు. బిజెపి ఆగడాలు మితిమీరిపోతున్నాయని మండిపడ్డారు. బిజెపి కార్యకర్తలు పిడికెడంత మంది మాత్రమే ఉన్నారని, తమకు 60 లక్షల మంది కార్యకర్తలున్నారని కెటిఆర్ గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో బిజెపి ఆగడాలు ఢిల్లీ పెద్దల ఆదేశాల మేరకు సాగుతున్నాయని విమర్శించారు. బిజెపి అరాచకాలకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. అభివృద్ధి, సంక్షేమం దృష్ట్యా ఓటర్లు విజ్ఞతతో కూడిన ఉత్తమ నిర్ణయం తీసుకోవాలని కెటిఆర్ విజ్ఞప్తి చేశారు.



## మా ఆటతీరుతో భారత్‌ను
# వణికించాం
### బంగ్లా కెప్టెన్ షకీబ్ అల్ హసన్

**అడిలైడ్:** టి20 ప్రపంచకప్‌లో భారత్ చేతిలో ఓటమి పాలయినా మంచి ఆటతీరుతో భారత్ జట్టును వణికించామని బంగ్లాదేశ్‌కెప్టెన్ షకీబ్ అల్‌హసన్ అన్నాడు. ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో భారత్ డక్‌వర్త్‌లూయిస్ పద్ధతిలో ఐదు పరుగుల తేడాతో గెలిచింది. మ్యాచ్ అనంతరం ఓటమిపై స్పందించిన షకీబ్ అల్ హసన్ భారత్‌తో ఇలాంటి ఓటమి తమకు అలవాటేనన్నాడు. ప్రతిసారి విజయం ముంగిట చేతులెత్తేస్తున్నామని గతంలోకూడా ఇదే విధమైన పలితాలు వచ్చాయని అన్నాడు. ప్రతిసారి విజయానికి చేరువగా వచ్చి చేతులెత్తేస్తున్నామని ఈ మ్యాచ్‌ను ఇరుజట్లు ఆస్వాదించాయని అన్నారు. మాజట్టులో లిటన్‌దాస్ అద్భుతమైన బ్యాటర్ అని పవర్‌ప్లేలో ఆతడి విధానంతో విజయం తప్పదని భావించామని, భారత్ లక్ష్యం ఛేదిస్తామనుకున్నామన్నాడు. భారత్‌జట్టులో టాప్4 బ్యాటర్లు చాలా డేంజర్ అని వారిని కట్టడిచేసేందుకే టస్కిన్‌తో బౌలింగ్ చేయించానన్నాడు.

## బంగ్లాపై భారత్ విక్టరీ ఓ వేకప్‌కాల్
### మాజీ ఆల్‌రౌండర్ సురేష్‌రైనా

అడిలైడ్: టి20 ప్రపంచకప్ 2022లో భారత క్రికెట్‌జట్టు మరో ఘనవిజయం అందుకుంది. అడిలైడ్ ఓవల్‌లో బంగ్లాదేశ్‌ను చిత్తుచేసింద. ఇ డక్‌వర్త్‌లూయిస్‌పద్ధతిలో ఐదుపరుగుల తేడాతో గెలిచింది. దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో ఓటమి మిగిల్చిన పరాభవాన్ని బంగ్లాపై తీర్చుకుంది. టీమిండియా తొలుత బ్యాటింగ్‌లో అనంతరం బౌలింగ్‌లో దుమ్ముదులిపింది. ప్లేయర్ల మెరుపుఫీల్డింగ్ ఇందుకు బోనస్. ఈ విజయంపై టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ సురేష్‌రైనా స్పందించాడు. ఈ మ్యాచ్ జట్టుకు ఒక వేకప్‌కాల్ లాంటిదన్నాడు. తొలి ఏడు ఓవర్లలో బౌలర్లు చేతులెత్తేశారని, ఇది మంచి పరిణామం కాదన్నాడు. నాకౌట్‌దశలో భారత్ ఆటతీరు మరింతమెరుగుపడాలిస ఉంటుందని అన్నాడు.

# బంగ్లాదేశ్‌పై భారత్ గెలుపు




## ఐదుపరుగుల తేడాతో బంగ్లా ఓటమి

**అడిలైడ్:** టి20 ప్రపంచకప్‌లో అడిలైడ్ మ్యాచ్ ఉత్కంఠ భరితంగా సాగింది. భారత్ సెమీస్‌కు చేరాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో చివరి బంతివరకూ ఉత్కంట నెలకొంది. భారత్ అద్భుతంగా పుంజుకుని బంగ్లాదేశ్‌పై విజయం సాధించింది. ఈ విక్టరీతో గ్రూప్2లో అగ్రస్థానానికి ఎగబాకింది. సెమీస్‌బెర్త్‌ను దాదాపు ఖరారుచేసుకుంది. ఇక అద్భుతం జరిగితే తప్ప భారత్ సెమీస్‌నుంచి తప్పుకునే ముప్పులేదు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరువికెట్లు కోల్పోయి బంగ్లాకు 185 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. బంగ్లా ఆటగాళ్లు ఆదినుంచే దూకుడుగా ఆడారు. ఏడు ఓవర్లకు వికెట్‌నష్టపోకుండా 66 పరుగులుచేసిన దశలో వరుణుడి రూపంలో మ్యాచ్‌కు అడ్డంకి ఏర్పడింది. తర్వాత మ్యాచ్‌ను 16 ఓవర్లకు కుదించారు. లక్ష్యాన్ని 151పరుగులకు కుదించారు. నిర్ణీత 16 ఓవర్లలో బంగ్లాదేశ్ ఆరు వికెట్ల నష్టానికి 146 పరుగులుచేసింది. భారత్ ఐదు పరుగులతో విజయం సాధించింది. కింగ్‌కోహ్లీ ప్లేయర్ ఆఫ్‌దిమ్యాచ్‌గా నిలిచాడు. అశ్విన్ వేసిన ఏడో ఓవర్ రెండోబంతికి రెండోపరుగుకోసం ప్రయత్నించి లిట్టన్‌కుమార్‌దాస్ రనౌట్ అయ్యాడు. కెఎల్ రాహుల్ అద్భుతమైన త్రోవిసిరి దాస్‌ను పెవిలియన్‌పంపించాడు. మ్యాచ్‌ను ఇదే మలుపు తిప్పింది. 27 బంతుల్లోనే 60 పరుగులు చేసిన లిట్టన్‌దాస్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. అనంతరం బౌలింగ్‌కు వచ్చిన హార్దిక్ పాండ్యా 13వ ఓవర్ రెండో బంతికి యాసిర్ ఆలీని, ఐదో బంతికి మొసాదిక్ హుస్సేన్‌ను పెవిలియన్‌కు పంపించాడు. ఈ ఓవర్ తర్వాత సమీకరణం 18 బంతుల్లో 43 పరుగులుగా మారింది. 42 బంతుల్లో 67 పరుగులుచేయాల్సిన దశలో అప్పటికే క్రీజులో కుదురుకుని దాటిగా ఆడుతున్న శాంటోను షమీ వెనక్కిపంపి భారత శిబిరంలో ఉత్సాహం నింపాడు. 12వ ఓవర్ తొలి బంతికే అర్షదీప్, ఆఫీఫ్ హుస్సేన్‌ను వెనక్కిపంపించాడు. ఈ రెండు క్యాచ్‌లనూ సూర్యకుమార్ యాదవ్ ఒక్కడే అందుకోవడం విశేషం. ఇదే ఓవర్‌లో అర్షదీప్ మరో వికెట్ తీసాడు. కేవలం రెండుపరుగులే ఇచ్చి రెండు వికెట్లను తీసాడు. ఇది మ్యాచ్‌కు మరో టర్నింగ్ పాయింట్ అయింది. చివరి ఓవర్‌కు బంగ్లా విజయానికి 20 పరుగులు అవసరమైన దశలో సారథి రోహిత్‌శర్మ బంతిని అర్షదీప్‌సింగ్‌కు ఇచ్చాడు. ఈ ఓవర్‌లో అర్షదీప్ అతితక్కువ పరుగులు ఇవ్వడంతో భారత్ శిబిరంలో గెలుపు సంబరాలు మొదలయ్యాయి. బంగ్లా శిబిరంలో నైరాశ్యం నెలకొంది. భారత బౌలర్లలో అర్షదీప్‌సింగ్ రెండు హార్దిక్ పాండ్యా రెండు షమీ ఒక వికెట్ తీసారు. అంతకుముందు టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా విరాట్‌కోహ్లీ, కెఎల్‌రాహుల్ అర్ధశతకాలతో రాణించడంతో నిర్ణీత 20 ఓవర్లలో 184 పరుగులుచేసింది. విరాట్‌కోహ్లీ మరోసారి మంచి ప్రదర్శన ఇచ్చాడు. 44 బంతుల్లో 64 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఇక కొంతకాలంగా ఫామ్‌కోల్పోయి ఇబ్బందిపడుతున్న ఓపెనర్ కెఎల్‌రాహుల్‌కూడా అర్ధశతకంతో రాణించాడు. కెప్టెన్ రోహిత్‌శర్మ రెండు పరుగులకే వెనుదిరిగినా వీరిద్దరూ కలిసి భారత స్కోరుబోర్డును ముందుకు నడిపించారు.



## టి20ల్లో దుమ్మురేపుతున్న
# సూర్యభాయ్!

**అడిలైడ్:** టీమిండియాలో ఏడాదిక్రితం ఎంట్రీ ఇచ్చిన సూర్యకుమార్‌యాదవ్ ఇపుడు టి20ల్లో చెలరేగిపోతున్నాడు. సూర్యభాయ్‌గా ఫాన్స్ పిలుచుకునే ఎస్కేవై ఇపుడు స్టార్ క్రికెటర్‌గా మారిపోయాడు. ప్రస్తుతం ఆసీస్ వేదికపై జరుగుతున్న టి20 ప్రపంచకప్‌లో కూడా సూర్య దుమ్మురేపుతున్నాడు. నెదర్లాండ్స్ సౌతాఫ్రికాలపై వరుస అర్ధసెంచరీలతో దుమ్మురేపిన సూర్య బంగ్లా మ్యాచ్‌లోకూడా 30 పరుగులుచేసాడు. ఇక జోరుమీదున్న సూర్య ఇపుడు ఐసిసి టి20 ర్యాంకింగ్స్‌లో కూడా దుమ్మురేపాడు. 2022లో టాప్ క్లాస్ తీరుతో దూసుకుపోతున్న సూర్య ఐసిసి టి20 ర్యాంకింగ్స్‌లో టాప్ ర్యాంకును సొంతంచేసుకున్నాడు. పాకిస్థాన్‌క్రికెటర్ రిజ్వాన్‌ను వెనక్కి నెట్టాడు. ప్రపంచకప్ నాలుగు ఇన్నింగ్స్‌లో 164 పరుగులుచేసినసూర్య టీమిండియా తరపున కోహ్లీ తర్వాత అత్యధికపరుగులుచేసిన బ్యాటర్‌గా ఉన్నాడు. ఇక ఐసిసి టి20 బ్యాటర్ ర్యాంకింగ్స్‌లో టాప్ ప్లేస్ సాధించిన 23వ క్రికెటర్‌గా సూర్యనిలిచాడు. ఇక రెండో ఇండియన్ బ్యాటర్‌గా కూడా నిలిచాడు. గతంలో ర్యాంకింగ్స్‌లో టాప్ ప్లేస్‌లో నిలిచిన ప్లేయర్ల జాబితాలో విరాట్‌కోహ్లీ ఉన్నాడు. ఈ ఏడాది టి20ల్లో రికార్డుస్థాయిలో ఎనిమిది అర్ధసెంచరీలు, ఒసెంచరీసాధించిన ఎస్కేవై వెయ్యిపరుగులకు చేరువలో ఉన్నాడు. 863 పాయింట్లతోసూర్యకుమార్ టాప్‌లో ఉంటే మహ్మద్‌రిజ్వాన్ రెండోస్థానంలో ఉన్నాడు. కివీస్ ఓపెనర్ డివాన్ కాన్వే మూడోర్యాంకులో ఉండగా బాబర్ ఆజమ్ నాలుగోస్థానంలో కొనసాగుతున్నాడు. సూర్యభాయ్ టాప్‌ర్యాంకు సాధించడం రెండోసారి. భారత్‌లో దక్షిణాఫ్రికాతోజరిగిన సిరీస్‌లో రెండు అర్ధసెంచరీలుచేసిన ఎస్కేవై అప్పుడే టి20 ర్యాంకింగ్స్‌లో టాప్‌ప్లేస్‌లో నిలిచాడు.



## జింబాబ్వేపై గెలిచిన నెదర్లాండ్స్
### ఐదు వికెట్ల తేడాతో జింబాబ్వే ఓటమి

**అడిలైడ్:** టి20 ప్రపంచకప్‌లో నెదర్లాండ్స్ జట్టు తనకంటే బలమైన ప్రత్యర్థి జింబాబ్వేపై విజయం సాధించింది. సూపర్12లో గ్రూప్2లోభాగంగాజరిగిన పోరులో జింబాబ్వేజట్టుపై ఐదు వికెట్ల తేడాతో నెదర్లాండ్స్ గెలిచింది. 118 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన నెదర్లాండ్స్ 17 ఓవర్లలో ఐదు వికెట్లు నష్టపోయి 120 సపరుగులుచేసి నెగ్గింది. ఈమ్యాచ్‌లో ఓడటంతో జింబాబ్వే సెమీస్‌రేసునుంచి తప్పుకుంది. పాకిస్థాన్‌పై అద్భుత విజయంతో అందరినీ తనవైపు తిప్పుకున్న జింబాబ్వే బంగ్లాదేశ్‌పై పోరాడి ఓడింది. తాజాగా నెదర్లాండ్స్ చేతిలోనూ ఓడి నాకౌట్ అవకాశాలు దూరంచేసుకుంది. నెదర్లాండ్స్ ఓపెనర్ మ్యాక్స్ ఓడౌడ్ 47 బంతుల్లో 52 పరుగులుచేసాడు. మరోసారిఅర్ధశతకం బాదేశాడు. టామ్‌కూపర్ 29 బంతుల్లో 32తోరాణించాడు. స్వల్పలక్ష్యంతో ఛేదనకు దిగిన నెదర్లాండ్స్‌కు తొలివికెట్ సత్వరమే కోల్పోయింది. మేబర్గ్ 8పరుగులతోనే నిరాశపరిచాడు. వన్‌డౌన్‌లో వచ్చిన టామ్ కూపర్‌తోకలిసి ఓడైడ్ జట్టును ముందుకు నడిపాడు. రెండో వికెట్‌కు వీరిద్దరూ 73 పరుగులుజోడించారు. టామ్‌కూపర్, కోలిన్ అకర్ మన్ వెంటవెంటనే పెవిలియన్‌కు చేరాడు. చివరిలోఓడౌడ్, కెప్టెన్ స్కాట్ ఎడ్వర్డ్స్‌లు సత్వరమే ఆటను ముగించే లక్ష్యంతోపెవిలియన్‌కు చేరారు.అయితే మరో ఎండ్‌లో ఉన్న బాస్ డీలీడ్ 12పరుగులు చేసి నాటౌట్‌గా ఉన్నాడు. అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్‌చేసిన జింబాబ్వే 19.2 ఓవర్లలో 117 పరుగులకు ఆలౌట్ అయింది. నెదర్లాండ్స్ స్టార్ బౌలర్ పాల్ వాన్ మెకెరెన్ మూడు వికెట్లతో రాణించాడు. బాస్ డీలీడ్ లోగాన్ వాన్‌బీక్ బ్రాండన్‌గ్లోవర్ తలా రెండు వికెట్లుతీసారు. జింబాబ్వే తరపున సికిందర్‌రాజా 24 బంతుల్లో 40 పరుగులుచేసాడు. క్రీజులో ఉన్నంతసేపూ ధాటిగా ఆడేప్రయత్నంచేసాడు. సీన్ విలియమ్స్ 23 బంతుల్లో 28 పరుగులుచేసాడు. దాంతో జింబాబ్వే 120 పరుగుల మార్కును కూడాచేరుకోలేకపోయింది.

# మూన్‌లైటింగ్‌కు టెక్ సిఇఒ మద్దతు


**ముంబై, నవంబరు 2:** టెక్ మహీంద్రా తాజాగా మూన్‌లైటింగ్‌కు మద్దతు నిస్తున్న వారి సరసన చేసింది. ఇంతకు ముందు ఇన్ఫోసిస్ కూడా దీనికి సానుకూలంగా ఉన్నామంటూ వెల్లడించింది. తమది డిజిటల్ కంపెనీ అని, వారసత్వ కంపెనీ కాదని, అందుకే ఉద్యోగుల సైడ్ హసల్స్‌కు మద్దతుగా నిలుస్తామని టెక్ మహీంద్రా సిఇఒ, మేనేజింగ్ డైరెక్టర్ సిపి గుర్నానీ వెల్లడించారు. కంపెనీకి సంబంధించి పలు విషయాలపై మాట్లాడిన ఆయన, టెక్ మహీంద్రా ప్రపంచవ్యాప్తంగా దాదాపు 90కిపైగా దేశాల్లో వ్యాపారం చేస్తోంది. అయితే ఈ క్రమంలో అక్కడి స్థానిక చట్టాలకు అనుగుణంగా కంపెనీ పనిచేస్తోందన్నారు. తమ కంపెనీలో పనిచేస్తూ, వేరే కంపెనీలో కూడా ఏక కాలంలో ఉద్యోగాలు చేస్తున్న సిబ్బంది ముందుకు వచ్చి ఆ వివరాలను వెల్లడించాలని కంపెనీ భావిస్తోందని గుర్నానీ అన్నారు. విలువలు, నైతికత, పారదర్శకత వంటి కీలక అంశాల్లో రాజీ పడకూడదని ఆయన



అభిప్రాయపడ్డారు. డిజిటల్ యుగంలో నిర్మాణాత్మక కొత్త యుగం ఒప్పందాలు అవసరమని చెప్పారు. ప్రస్తుతం తమ వద్ద ఉన్న 1.63 లక్షల మంది ఉద్యోగుల్లో ఎవరికైనా అనుమతి లేకుండా రెండు ఉద్యోగాలు చేసుకునేందుకు అనుమతించే విధానం ఏదీ లేదని స్పష్టం చేశారు. ఏదైనా దీనిని ఉల్లంఘించినట్లు గుర్తిస్తే కూడా చర్యలు తీసుకోవచ్చని అన్నారు. ఎవరు ఏమనుకున్నా తాము మాత్రం మూన్ లైటింగ్ అంగీకరించేది లేదని విప్రో, టిసిఎస్, ఐబిఎం వంటి కంపెనీలు తేల్చి చెబుతున్నాయి. ఇందులో భాగం ఉద్యోగులను కూడా సైలెంట్‌గా తొలగిస్తున్నాయి. ఎవరైనా ఉద్యోగి ఉత్పాదకంగా ఉంటే తాను సంతోషిస్తానని టెక్ మహీంద్రా సిఇఒ అంటున్నారు. కానీ ఏం చేసినా తెలపాలని మాత్రం గున్నానీ స్పష్టం చేశారు.

## కెనడాలో శ్రమ దోపిడీ..

**కెనడా, నవంబరు 2:** కెనడాకు ఉద్యోగాల కోసం వెళ్లిన భారతీయ విద్యార్థులకు చుక్కలు కనిపిస్తున్నాయి. కరోనా తర్వాత మారిన పరిస్థితుల్లో వారిని అక్కడి ఉద్యోగాల నుంచి తొలగించి ఏకంగా దేశం నుంచి తరిమేస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. దీనిపై అక్కడికి ఉద్యోగాల కోసం వెళ్లిన భారతీయులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కెనడాకు వెళ్లిన విదేశీ విద్యార్థులు అక్కడి ప్రభుత్వం వారిని శ్రమ వనరుగా ఉపయోగించుకుందని, ఇప్పుడు అవసరం లేదంటోందని ఆరోపిస్తున్నారు. గతేడాది కెనడాలోని జస్టిస్ ట్రూడో ప్రభుత్వం సుమారు 50వేల మంది విదేశీ విద్యార్థులను గ్రాడ్యుయేషన్ తర్వాత 18 నెలల పాటు ఉద్యోగాలు వెతుక్కోవడానికి అనుమతించింది.



కోవిడ్ తర్వాత ఆర్థిక వ్యవస్థ తిరిగి పుంజుకుంటున్న సమయంలో కంపెనీలు వీరిని నియమించుకోవాల్సిన అవసరం ఉంది. కానీ ఇప్పుడు పరిస్థితుల్లో మార్పు కనిపిస్తోంది. కంపెనీలు వీరిని ఉద్యోగాల్లో కొనసాగించడానికి ఇష్టపడడం లేదు. కెనడా ఆర్థిక వ్యవస్థ పుంజుకుంటున్న క్రమంలో కంపెనీలు భారత్‌తోపాటు పలు విదేశీ విద్యార్థుల్ని ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నాయి. అదే సమయంలో ప్రభుత్వం కూడా దేశంలో ఉండేందుకు అనుమతించడం లేదు. దీంతో వారు దేశం విడిచి వెళ్లాల్సిన పరిస్థితి తలెత్తుతోంది. ఒకప్పుడు చౌకగా దొరకడంతో వీరి సేవల్ని వాడుకున్న ప్రభుత్వం, కంపెనీలు ఇప్పుడు వారిని తొలగించడంతో తిరిగి భారత్ రావాల్సిన పరిస్థితి నెలకొంటోంది. అయితే దేశంలో శాశ్వతంగా స్థిరపడాలనుకునే వారికి ప్రోత్సహించే మార్గాలను పరిశీలిస్తున్నట్లు ఇమ్మిగ్రేషన్ మంత్రి సీన్ ఫ్రేజర్ తెలిపారు.

## చిక్కుల్లో చైనా ఐఫోన్ తయారీ కేంద్రం

**బీజింగ్, నవంబరు 2:** కరోనా మహమ్మారి కట్టడి కోసం చైనా అవలంబిస్తోన్న 'జీరో కొవిడ్' విధానం వల్ల ఇప్పటికీ అక్కడ కఠిన లాక్‌డౌన్‌లను విధిస్తున్నారు. తాజాగా జెంగ్‌ఝూ ప్రాంతంలో ఉన్న ఫాక్స్‌కాన్‌కు చెందిన ప్రపంచంలోనే అతిపెద్ద ఐఫోన్ తయారీ కేంద్రం చుట్టూ కఠిన ఆంక్షల్ని అమలు చేస్తున్నారు. దాదాపు వారం రోజుల పాటు ఇవి అమల్లో ఉండనున్నాయి. నిత్యావసరాలు తప్ప మరే వాహనాలూ ఆ ప్రాంతంలో తిరిగొద్దని స్థానిక పాలక వర్గాలు ఆదేశాలు జారీచేశాయి. జెంగ్‌ఝూ ప్రాంతంలో కేసులు ఒక్కరోజులు 95 నుంచి 359కి పెరిగిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపాయి. తాజా నిర్ణయం వల్ల ఐఫోన్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. తయారీ కేంద్రంలో ఇప్పటికే అసెంబ్లింగ్ చేసే సిబ్బంది దాదాపు లక్ష మంది బయటకు వెళ్లిపోయారిన వార్తలు వచ్చిన విషయం విదితమే. కరోనా వైరస్ విజృంభించడంతో, మళ్లీ ఎక్కడ ఇబ్బందిపడతామేమో అన్న భయంతోనే వారంతా వెళ్లిపోయినట్లు చెబుతున్నారు. ఇతర దేశాలన్నీ కరోనా ఆంక్షలను సడలిస్తుండగా, చైనా మాత్రం కొవిడ్ కేసులే కాకుండా చూసేందుకు నగరాలను వారం లేదా అంతకంటే ఎక్కువ రోజుల పాటు మూసేస్తోంది. ఫాక్స్‌కాన్ కూడా పనులు కొనసాగేం దుకు తన ప్లాంట్‌లో 'క్లోజ్డ్ లూప్ మేనేజ్‌మెంట్' విధానాన్ని అనుసరిస్తున్నట్లు ప్రకటించింది.



సిబ్బంది కొరతను అధిగమించేందుకు చర్యలు చేపట్టినట్లు ఫాక్స్‌కాన్ తెలిపింది. వేతనాలు పెంచడం, చైనాలోని ఇతర తయారీ కేంద్రాల నుంచి సిబ్బందిని తరలించడం వంటి చర్యలకు ఉపక్రమించినట్లు పేర్కొంది.

## ఆపిల్ సంస్థకు రూ.140 కోట్ల కుచ్చుటోపీ

**వాషింగ్టన్, నవంబరు 2:** అన్నం పెట్టిన కంపెనీకే కన్నం వేశాడు ఒక ఉద్యోగి. దొరికినంత దోచుకున్నాడు, అయితే చివరికి దోషిగా నలుగురిలో నిలబడ్డాడు. ఈ ఘటన మెరికాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే, భారత సంతతికి చెందిన 52 యేళ్ల ధీరేంద్ర ప్రసాద్, కాలిఫోర్నియాలోని ఆపిల్ సంస్థలో 2008-18 వరకు పనిచేశాడు. కంపెనీలో దొంగ ఇన్‌వాయిస్‌లు సృష్టించడం, ఎలక్ట్రానిక్ భాగాలు దొంగిలించడం, కంపెనీలో లేని సర్వీసులను కూడా డబ్బులు వసూలు చేయడం లాంటివి చేశాడు. ఈ మోసం 2011 నుంచి ప్రారంభమై 2018 వరకు కొనసాగించాడు. అలా కంపెనీలో 17 మిలియన్ డాలర్లకుపైగా దోచుకున్నాడు. ఎట్టకేలకు ఈ విషయం బయటకు రావడంతో ప్రసాద్ కటకటాల పాలయ్యాడు. కోర్టులో దీనిపై విచారణ జరపగా, ఇందులో రాబర్ట్ గ్యారీ హాన్సెన్, డాన్ ఎమ్ బేకర్ అనే మరో ఇద్దరు వ్యక్తులు కూడా ఉన్నట్లు తెలిపాడు. చివరికి కంపెనీకి 17 మిలియన్ డాలర్లకుపైగా మోసం చేసినట్లు కోర్టులో అంగీకరించాడు. అయితే ఈ కేసుకు సంబంధించి తదుపరి వాయిదా 2023 మార్చి 14న ఉండనుంది. అంతకుముందు ప్రసాద్ పోలీసు కస్టడీలో ఉంచనున్నారు. ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రోగ్రామ్ సహాయంతో



ఇంటర్నల్ రెవెన్యూ సర్వీస్, క్రిమినల్ ఇన్వెస్టిగేషన్ ద్వారా ప్రాసిక్యూషన్ జరిగింది.

# వాణిజ్యం

## ట్విట్టర్ బ్లూటిక్‌కు 8 డాలర్లు: ఎలాన్ మస్క్

**వాషింగ్టన్, నవంబరు 2:** ట్విట్టర్ కొనుగోలు ప్రక్రియ పూర్తిచేసిన ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ తన ట్రేడ్ మార్క్ నిర్ణయాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారు. ఇటీవల ట్విట్టర్‌లో పెద్ద తలకాయలను సాగనంపిన మస్క్, ట్విట్టర్ విధివిధానాలను కూడా మార్చివేస్తున్నారు. ట్విట్టర్‌లో సెలబ్రిటీ ఖాతాలకు కేటాయించే బ్లూటిక్ ఫీజును పెంచుతున్నట్లు మస్క్ ప్రకటించారు. ఇకపై బ్లూటిక్ కోసం నెలకు 8 డాలర్లు అంటే రూ.661 చెల్లించాల్సిందేనని స్పష్టం చేశారు. అయితే ఈ ధర ఒక్కో దేశంలో ఒక్కో విధంగా ఉండొచ్చని పేర్కొన్నారు. అంతే కాకుండా, దీనిపై వస్తున్న స్పందనలకు బదులిచ్చిన మస్క్ "ఫిర్యాదులు చేసేవాళ్లందరికి ఒకటే చెబుతున్నా, దయచేసి మీరు



ఫిర్యాదు చేస్తూనే ఉండండి, కానీ దీని ఖరీదు మాత్రం 8 డాలర్లు" అంటూ బ్లూటిక్ ఫీజు పెంపుపై తన నిర్ణయాన్ని సమర్థించుకున్నారు. కాగా ఇప్పటి వరకు బ్లూ టిక్ ఫీజు నెలకు రూ.410గా ఉంది.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 2:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు రోజంతా అప్రమత్తంగా కదలాడాయి. దీంతో వరుస నాలుగు సెషన్ల లాభాలకు బ్రేక్ పడింది. ఆసియా-పసిఫిక్ సూచీలు కూడా అదే బాటలో పయనించాయి. అయితే దేశీయంగా చూస్తే రికార్డుస్థాయి జిఎస్‌టి వసూళ్లు, ఆర్థిక ఫలితాలు ఆశాజనకంగా ఉండడం, విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లు సానుకూలంగా ఉండడం వల్ల సూచీలు క్షీణించాయి. ఉదయం సెన్సెక్స్ 61,156.89 పాయింట్ల వద్ద స్వల్ప నష్టాలతో ప్రారంభమై చివరికి 215.26 పాయింట్లు క్షీణించి 60,906.09 పాయింట్ల



వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 62.55 పాయింట్లు క్షీణించి 18,082.85 పాయింట్ల వద్ద నిలిచింది. సన్‌ఫార్మా, టెక్ మహీంద్రా, ఐటిసి, డాక్టర్ రెడ్డీస్, రిలయన్స్ ఇండస్ట్రీస్, విప్రో, బజాజ్‌ఫిన్‌సర్వ్ వంటి షేర్లు లాభపడ్డాయి. భారతీ ఎయిర్‌టెల్, మారుతి సుజుకి, హిందుస్థాన్ యూనిలీవర్, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఇండస్ ఇండ్ బ్యాంకు, టైటాన్‌కంపెనీ, యాక్సిస్ బ్యాంకు, నెస్లే ఇండియా, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు నష్టపోయాయి. డాలరుతో మారకంలో రూపాయివిలువ రూ.82.74 వద్ద నిలిచింది.

## ఆగ్రో కెమికల్‌లో ఐఎఫ్‌సి రూ.300 కోట్ల పెట్టుబడి

**న్యూఢిల్లీ, నవంబరు 2:** ప్రపంచ బ్యాంకు గ్రూప్‌లో సభ్యుడైన ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఎఫ్‌సి) డెవలపింగ్ మార్కెట్లలో పెట్టుబడులు పెడుతుంటుంది. తాజాగా ఇది భారతీయ అగ్రో కెమికల్ కంపెనీలో ఇన్వెస్ట్ చేసేందుకు ముందుకొచ్చింది. ఐఎఫ్సీ ఒక ప్రైవేట్ రంగంపై దృష్టిసారించిన అతిపెద్ద ప్రపంచ అభివృద్ధి సంస్థ. దేశీయ అగ్రో-కెమికల్ సంస్థ క్రిస్టల్ క్రాప్ ప్రొటెక్షన్ లిమిటెడ్ తన వ్యాపార విస్తరణ, వృద్ధి ప్రణాళికలను సిద్ధం చేసుకుంది. ఇందు కోసం ఐఎఫ్‌సి నుంచి రూ.300 కోట్లను సమీకరించినట్లు వెల్లడించింది. ఐఎఫ్‌సి తన ఎమర్జింగ్ ఏషియా ఫండ్ ద్వారా ఈ పెట్టుబడి పెడుతోంది. దీని ద్వారా క్రిస్టల్ క్రాప్‌కు, వ్యవసాయ ఉత్పాదకత పెంపు, సరఫరా గొలుసు అంతరాయాల తగ్గింపు, బలమైన మౌలిక సదుపాయాల ఏర్పాటుకు తనవంతు సహాయాన్ని అందిస్తోంది. భారత్ కరోనా సంక్షోభం నుంచి బయటపడిన తరుణంలో వ్యవసాయ రంగం గ్రీన్ రికవరీకి చాలా కీలకం. అందువల్ల రైతుల అవసరాలకు అనుగుణంగా టైలర్ మేడ్ అగ్రి సొల్యూషన్స్‌ను మెరుగుపరచడంలో తమ పెట్టుబడి సహాయపడుతుందని ఐఎఫ్‌సిలో ఇండియా కంట్రీ హెడ్ వెండి వెర్నర్ అన్నారు. వాతావరణ స్మార్ట్ అగ్రిబిజినెస్‌ను బలోపేతం చేయడం దేశంలో తమ మిషన్‌కు గుండెకాయ అని వెర్నర్ అన్నారు. కంపెనీ ఇటీవల ఆగ్రోకెమికల్ రిటైల్‌లో కొత్త వ్యాపారాన్ని ప్రారంభించింది. వ్యాపార విస్తరణలో భాగంగా గత ఐదేళ్లలో 6 కొనుగోళ్లు చేసిన కంపెనీ ఇప్పటి వరకు మొత్తం 9 కొనుగోళ్లను చేపట్టింది. ప్రస్తుతం కంపెనీకి దేశవ్యాప్తంగా 7 తయారీ ప్లాంట్లు ఉన్నాయి. కంపెనీ తన ఉత్పత్తులను 35 దేశాలకు ఎగుమతి చేస్తోంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14